VISALAANDHRA, VIJAYAWADA-4. Phone. 376

* * * Regd No. H- 203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 58] విజయవాడ * 12-5-1964 మంగళవారం [6 పేజీలు 7 న.పై.

'విశాలాంధ్ర'
చందా వివలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28.00	30.00
ఆరు మాసాలు	14.00	15.00
మూడు మాసాలు	7.00	7.75
ఒక మాసం	2.40	2.60

విముక్తదేశాలతో సామ్రాజ్యవాదుల జోక్యాన్ని సహించబోమని కైరోసభలో కృశ్చేవ్ హెచ్చరిక

ఎమెన్‌పై బ్రిటిష్ విమానాల దాడులు పాశవికమైనవని ఖండన

సామ్రాజ్యవాదవ్యతిరేక ప్రాతిపదికపై ఆరబ్ ప్రజల ఐక్యత వర్ధిల్లగలదని ఆకాంక్ష

కైరో, మే 10

బాంబులతో ఎమెన్‌పై క్రూరంగా దాడిచేస్తున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చర్య పాశవికమైనదని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నేడు కైరోలో జరిగిన గొప్పసభలో మాట్లాడుతూ ఖండించారు. సూతనంగా విముక్తిచెందిన దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో సామ్రాజ్యవాదులు ఇలా జోక్యం కలిగించుకొంటూవుంటే మౌనం వహించడం ఎవరికీ సాధ్యంకాదని హెచ్చరించారు.

పది లక్షలమంది హాజరయిన బహిరంగసభలో కృశ్చేవ్ ప్రసంగించారు.

ఈబహిరంగసభలోకృశ్చేవ్‌నునాజర్‌పరివయం చేస్తూ "మనదేశ మిత్రుడు" "శాంతియోధుడు" అని వర్ణించారు.

కైరో స్టేడియంలో జరిగిన బ్రహ్మాండమైన యువకుల సభలో సోవియట్ ప్రధాని ప్రసంగిస్తూ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విమోచన పొందిన దేశాలు సంఘటనను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

(సర్వతాలలో జీవిస్తున్న 'రెడ్‌పుల్స్' అనే కొండజాతి ప్రజలపై గతవారం 1000 పౌనుల బాంబులను పడుతున్నిటిని ప్రయోగించగా అనేకమంది చనిపోయారని బ్రిటిష్ వైమానిక దళ ప్రతినిధి ఒకరు ఏడెన్‌లో తెలియచేశారు.)

కృశ్చేవ్ తన ప్రసంగంలో దక్షిణ అరేబియాలో సాగుతున్న బాంబుల దాడిని ప్రస్తావిస్తూ ఇలా అన్నారు:

"స్వతంత్ర ఎమెన్ రిపబ్లిక్ పట్టణ, గ్రామ సీమలపై ఆటవిక రీతిలో బాంబులను ప్రయోగించేందుకు సామ్రాజ్యవాదులు తమ విమానాలను పంపుకొంటే కిమ్మనకుండా ఉండటం ఎవరికైనా ఎలా సాధ్యం?"

"వివోచన చెందిన దేశాల అంతర్గత వ్యవహారాలలో సామ్రాజ్యవాదులు నిగ్గులేకుండా జోక్యం చేసుకొంటూంటే నోరుమూసుకొని కూర్చుండడం సాధ్యమేనా?

"అక్రమ ఒప్పందాలను, సంధులను రద్దుచేయడం సాధ్యమేనా?"

"అందుచేతనే విమోచన ఉద్యమాలు విస్తృతమవ్వాలి, వలసీయ విమోచనానికై పోరాటం సాగిస్తున్న దేశాలు భయంకర సవరాన్ని ఎదుర్కొనున్నాయి.

"శాంతి భావాల ప్రాతిపదికగా నూతన జీవితాన్ని సృష్టించటానికి మానవజాతి ముందుకు పోతున్న సమయంలో, సామ్రాజ్యవాదం ఏ రూపంలో ఉన్నప్పటికీ సాధ్యమయినంత త్వరలోపూర్తిగా విమర్శలించబడాలి. సామ్రాజ్యవాదులు సాగించే భీకర పోరాటాన్ని చూస్తున్నాం. స్వాతంత్ర్యం కొరకై ప్రజలు సాగిస్తున్న పోరాటాన్ని అణచటానికి శక్తివంతులయిన శత్రువులు తమ ప్రయత్నాలు కేంద్రీకరించుతున్నారు.

"స్వేచ్ఛా, స్వాతంత్ర్య భావాల ఎడల ప్రజలకు అపార విశ్వాసం ఉంది. సామ్రాజ్యవాదానికి ఈ భూతంతో ఇక ఏమాత్రం పోటు లేదు" అని కృశ్చేవ్ ఉద్ఘాటించారు.

"అంగోలా, మొజాంబిక్, తదితర దేశాలకు చెందిన లక్షలాది ప్రజలు ఇంకా సామ్రాజ్యవాద బానిసత్వం క్రింద మ్రగ్గటం అసాధ్యం."

"ఈ అన్ని కారణాలవేత విమోచన జ్వాలలు రోజురోజుకీ విజృంభిస్తున్నాయి. మనం నేడు పెట్టుబడిదారీ ప్రపంచంలోని అభివృద్ధికాముక శక్తులలో కూడిన సామ్రాజ్యవాద వ్యతిరేక కూటమిని పటుతర మొనర్చింది ప్రజలే.

"ఈ సందర్భంలోసామ్రాజ్యవాద వ్యతిరేక, వలసవిధాన వ్యతిరేక సూత్రాల ప్రాతిపదికగా అరబ్ ప్రజలలో ఐక్యతకై సాగుతున్న ఉద్యమం విస్తృతమవ్వాలి, దాదీయ విమోచనానికై పోరాటం సాగిస్తున్న దేశాలు భయంకర సవరాన్ని ఎదుర్కొనున్నాయి.

"ఈ బహిరంగసభలోకృశ్చేవ్‌నునాజర్‌పరివయం చేస్తూ "మనదేశ మిత్రుడు" "శాంతియోధుడు" అని వర్ణించారు.

కైరో స్టేడియంలో జరిగిన బ్రహ్మాండమైన యువకుల సభలో సోవియట్ ప్రధాని ప్రసంగిస్తూ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విమోచన పొందిన దేశాలు సంఘటనను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

(సర్వతాలలో జీవిస్తున్న 'రెడ్‌పుల్స్' అనే కొండజాతి ప్రజలపై గతవారం 1000 పౌనుల బాంబులను పడుతున్నిటిని ప్రయోగించగా అనేకమంది చనిపోయారని బ్రిటిష్ వైమానిక దళ ప్రతినిధి ఒకరు ఏడెన్‌లో తెలియచేశారు.)

కృశ్చేవ్ తన ప్రసంగంలో దక్షిణ అరేబియాలో సాగుతున్న బాంబుల దాడిని ప్రస్తావిస్తూ ఇలా అన్నారు:

"స్వతంత్ర ఎమెన్ రిపబ్లిక్ పట్టణ, గ్రామ సీమలపై ఆటవిక రీతిలో బాంబులను ప్రయోగించేందుకు సామ్రాజ్యవాదులు తమ విమానాలను పంపుకొంటే కిమ్మనకుండా ఉండటం ఎవరికైనా ఎలా సాధ్యం?"

"వివోచన చెందిన దేశాల అంతర్గత వ్యవహారాలలో సామ్రాజ్యవాదులు నిగ్గులేకుండా జోక్యం చేసుకొంటూంటే నోరుమూసుకొని కూర్చుండడం సాధ్యమేనా?

"అక్రమ ఒప్పందాలను, సంధులను రద్దుచేయడం సాధ్యమేనా?"

"అందుచేతనే విమోచన ఉద్యమాలు

ఘనా-సోవియట్ సహాయపథకం

అక్రా, మే 9

ఘనా-సోవియట్ సాంకేతిక సహాయ పథకం ప్రకారం ముగ్గురు సోవియట్ ప్రత్యేక నిపుణుల్ని ఘనాకు పంపడం విషయమై నేడు సోవియట్-ఘనా ప్రభుత్వాల మధ్య మూడు పేర్వేడు ఒప్పందాలు జరిగాయి.

లీగాన్ అనేచోటనిన్నఘనాయూనివర్శిటీలో నా లెక్చరర్, మధ్య ఘనాలోని కుమాసీలో వున్నత్వామే న్యుక్రుమా సైన్సు - టెక్నాలజీ పాఠ్య విద్యాలయంలో వ్యాయామ శిక్షణ ప్రొఫెసరు, విమ్మెబాలోని (ఇక్కడికి వడ మరగా 40 మైళ్లలోవున్నది.) క్యామేన్రుమహా సిద్ధాంత కళాశాలలో ఫిలాసఫీ లెక్చరర్- ఈ ముగ్గురిని సోవియట్ యూనియన్ నరవరా పేస్తుంది.

చెరుకు ధర నిర్ణయానికి త్వరలో కమిటీ

తంజావూరు, మే 11

రాష్ట్రప్రభుత్వాలతో సంప్రతించిన తమువరి చెరుకు పండించేవారికి గిట్టుబాటయ్యే ధరలను నిర్ణయించేందుకు ఒక కమిటీని నియమించాలనుకుంటున్నామని కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ రామనుబాస్ సింగ్ నిన్న యిక్కడ చెప్పారు.

చెరుకుఉత్పత్తిదారులకు, ఉత్పత్తిఖర్చులకు వారు పండించే చెరుకుకో చక్కెర పాలు కాలానికి అనుగుణంగా ధర గిట్టుబాటు కావిల్సిందే నని ఆయన అన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో చక్కెర ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రణాళికా బద్ధంగా శ్రమను పొదుపుచేసే పద్ధతులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నదన్నారు.

దిష్టి బొమ్మ

సూతనంగా నెలకొల్పబడిన సంయుక్త సదాచారసమితిద్వారా అవినీతిని రూపుమాపాలని శ్రీనందా ఆశ.
(శంకర్స్ వీక్లీ సౌజన్యంతో)

కాశ్మీర్ సమస్యపై శ్రీ యస్.కె.పాటిల్

బొంబాయి, మే 10

కాశ్మీర్ సమస్యను కేవలం రాజ్యాంగ దృష్టిలోగాని, న్యాయశాస్త్ర దృష్టిలో గాని చూడకుండా, "నిర్మాణాత్మక దృక్పథం" అవలంబించాలని శ్రీ యస్.కె.పాటిల్ నేడు పత్రికల వారితో అన్నారు.

భారత పాకిస్తాన్ దేశాలమధ్య ఇప్పటికన్నా మంచి సంబంధాలు ఏర్పడేందుకు షేక్ అబ్దుల్లా ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. కాశ్మీర్ సమస్యకు సూచించే పరిష్కారమార్గం ఉభయ దేశాల్లో దేనికి "విజయం తమదే"అని భావం కలుగనివ్వకూడదని అన్నారు. నేడు షేక్ అబ్దుల్లా శ్రీ పాటిల్‌తో కలిసి చర్చించిన అనంతరం శ్రీపాటిల్ పైఅభిప్రాయాలువెలిబుచ్చారు.

కాందిశీకులకు పునరావాస కల్పన

అత్యావసర ప్రాతిపదికపై సాగిస్తున్నామని శ్రీ త్యాగి ప్రకటన

రాయపూర్, మే 11

పాక్ శరణార్థులకు పునరావాస కల్పన కార్యక్రమాలు అత్యావసర పద్ధతికి అనులు జరపబడుతున్నాయని కేంద్ర పునరావాస శాఖ మంత్రి శ్రీ మహావీర్ త్యాగి నిన్న యిక్కడ పాత్రికేయుల గోష్ఠిలో చెప్పారు.

వృధా కాలయాపన పద్ధతులలో నిమిత్తం లేకుండా అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవలసి దిగా తాను అధికారులకు ఆదేశాలిచ్చానని ఆయన అన్నారు.

కూచ్చు పాకిస్తాన్‌లో అరక్షిత స్థితి కొనసాగుతూనే వున్నదున. వచ్చే వర్షరుతువులో కూడా కాందిశీకుల వలస కొనసాగుతూనే వుంటుందను కుంటున్నామన్నారు.

శరణార్థులను వారి కోసం నిర్ణయించిన పని స్థలాలకు పంపే ముందు తాత్కాలికంగా ఉంచే క్యాంపులు మరికొన్ని ఏర్పాటుచేయాల్సి వుంటుందని ఆయన అన్నారు.

శరణార్థులకు సంబంధించిన సమస్య జాతీయ ప్రాతిపదికపై పరిష్కరించ వలసిన బృహత్ సమస్య అని చెబుతూ, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి భూములు కేటాయించి సంత హత్రాణే సమస్య పరిష్కారం కాజాలదనీ, కాగా వారిని యితర వృత్తుల్లోనికి మరలించాల్సి వుంటుందనిఆయనఅన్నారు.

రాయపూర్ ప్రాంతంలో ఒక శిబిరం వాతావరణం తమువూర్తిగా గిట్టలేదనే కారణంతో పశ్చిమబెంగాల్ తిరిగి వెళ్ళడానికినిద్దనపిన 400 మంది శరణార్థులు మంత్రి నచ్చజెప్పినతరువాత తమ శిబిరానికి తిరిగి వెళ్ళారు.

భారత పాక్ సమాఖ్య ఏర్పడాలని అబ్దుల్లా వాదన

"న్యూయార్క్ టైమ్స్" కథనం

న్యూయార్క్, మే 10

భారత-పాకిస్తాన్ దేశాలు ఒక రకమైన సమాఖ్యగా ఏర్పడాలనే రక్షణ వ్యవహారాలను ఉభయదేశాలు కలిసి నిర్వహించాలనే కాశ్మీర్ సమస్యకు ఇదే పరిష్కార మార్గమనీ షేక్ అబ్దుల్లా వాదిస్తున్నట్లు అమెరికా ప్రభుత్వానికి సన్నిహితంగా వుండే 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక నేడు ప్రకటించింది.

అయితే చైనాతో పాకిస్తాన్ చేసుకొన్న సరిహద్దు ఒడంబడికను భారతదేశం ఇంకా మూటంగా అమోదించ వలసి వుంటుందని పత్రిక పేర్కొన్నది.

ఈ వార్తలను ఇక్కడి భారతీయ వర్గాలు ఖండించాయి. ఇటువంటి వార్త ప్రచురిందానికి ఆధారమేదీలేదని వీరన్నారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 11

నేడు విజయవాడలో గరిష్ఠ ఉష్ణోగ్రత 117 డిగ్రీలు ఉన్నది.

స్వాతంత్ర్య పోరాటాలకు సోవియట్ అండదండలు

తనగౌరవార్థం నాజర్ చేసినవిందులో ప్రధాని కృశ్చేవ్ ప్రసంగం

కైరో, మే 10

అన్ని అంతర్జాతీయ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించడమే సోవియట్ ప్రజల లక్ష్యమనీ, హిట్లర్ పోటమి వార్షిక దినోత్సవం జరుగుతున్న ఈనాడు సోవియట్ ప్రజలు తమ యీ లక్ష్య సాధనకు మరింతగా కృషి చేయగలరని తెలియ జేయడానికి తనపుడింతో సంతోషంగా ఉన్నదని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ గత రాత్రి యిక్కడ తెలియ జేశారు. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకోసం పోరాడే దేశాలకు సహాయం చేయటమే సోవియట్ ప్రజల అభిమతమని ఆయన తెలిపారు.

శాంతిరక్షణకు తమస్థదేశాలు గాపించిన కృషికి కృశ్చేవ్ ఆనందించుతూ "అంతర్జాతీయ సామరస్యానికి తమస్థదేశాలు ఎంతగానో కృషిచేశాయి, తమస్థదేశాలు శాంతి, సురాయుధీకరణకు, అణుయుద్ధ ప్రమాద నివారణకు ఎంతో చురుకుగా పోరాడుతున్నాయి"అన్నారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ తన గౌరవార్థంచేసిన విందులో ప్రధాని కృశ్చేవ్ మాట్లాడుతూ ఇలా అన్నారు:

"నేడు కొంతకాలంగా సోవియట్ మిత్ర దేశమైన ఐక్య అరబ్ రిపబ్లిక్" రావాలని అనుకుంటున్నాను. అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించాలని మన ఉభయదేశాలు అనేక పర్యాయాలు ఏకాభిప్రాయాన్ని ప్రకటించిన ఉదాహరణ లున్నాయి.

సూయజ్‌పై సామ్రాజ్యవాదులు దండయాత్ర చేసినప్పుడు మేము చురుకు సహాయం చేశాం. ఎందుకంటే స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న దేశాలన్నింటికీ సోవియట్ యూనియన్ సాయపడుతుంటనే విషయం నిరూపించేందుకు ఆ విధంగా సహాయం చేశాం. అది దృష్టిలోపెట్టుకొనే మీరు అయుధాలను, యుద్ధ పరికరాలను సరఫరా చేయడానికి మేము వెనుదీయలేదు.

1956 లో సూయజ్‌లో పొందిన ఓటమి బ్రిటిష్ సామ్రాజ్యవాదం ఆఫ్రికా భూభాగంపై పొందిన తొలిఓటమి. ఇతర ఆఫ్రికా ప్రజలకు ఇది ఒక ఉదాహరణగా కూడా ఉపకరించుతుంది.

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మొదటసారిగా పోరాటం తలపెట్టింది ఈజిప్టు ప్రజలు. సామ్రాజ్యవాదులను తరిమికొట్టి సూయజ్ కాలువను వాడుకోవడం చేసుకున్నారు. తమ పోరాటానికి సోవియట్ తన శాయశక్తులా సహాయం సహకారాలను అందచేసింది. ఈ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని సోవియట్ ప్రజలు ఎంతో విలువైనదిగా ఎంచుకోవచ్చారు. సామ్రాజ్యవాదుల ఏజెంటు అయిన ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని కూడా సోవియట్ ప్రజలు ఎంతో విలువగా చూశారు."

బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా తిరుగుబడిన మొట్ట మొదటి విప్లవకారునిగా నాజర్‌ను కృశ్చేవ్ అభినందించారు.

మధ్య ఆసియాలో శాంతికి భంగకరంగా ఉన్న రెండు సమస్యలపై ప్రధాని కృశ్చేవ్ పూర్తి సహకారాన్ని నాజర్ పొందగలరని ఈ ప్రసంగాన్నిబట్టి ఇక్కడ పరిశీలకులు భావించుచున్నారు.

ఉ. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా పోటీ

గుప్తా- త్రిపాఠీ గ్రూపులమధ్య

లక్నో, మే 11

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేజిక్కించుకోవడానికి మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్తా, ఆర్థికమంత్రి శ్రీ త్రిపాఠీలకు చెందినగ్రూపులు ప్రయత్నాలుప్రారంభించాయి.

నాలుగు ఉపాధ్యక్ష స్థానాలకు గాను యీ రెండు గ్రూపులకు మధ్య పోటీ తీవ్రంగానే వుంటున్నది.

అధ్యక్ష స్థానానికి పోటీపడుతున్నవారిలో శ్రీయుతులు గుప్తా, త్రిపాఠీలతోబాటు మరో యిద్దరు కూడా వున్నారు. రాష్ట్ర మంత్రివర్గంలోని బలుపున శ్రీ గుప్తాను సమర్థిస్తున్నారు.

రష్యా సహాయంతో నూనెశుద్ధికర్మాగారం ప్రమాణం పెంపుదల

హాస్కో, మే 10

గుజరాత్‌లోని కొయాలీ నూనెశుద్ధి కర్మాగారం ఉత్పత్తిని 20 లక్షల టన్నులనుండి 30 లక్షల టన్నులకు పెంచడానికి సోవియట్ నిపుణులు పథకాన్ని తయారుచేశారు.

ఈ కొయాలీ నూనె శుద్ధికర్మాగారం సోవియట్ సహాయంతో ప్రభుత్వ రంగంలో నిర్మించిన రెండవ కర్మాగారం. మొదటిది బీహార్‌కు లోని బరౌనీలో నిర్మించారు.

ఈ కొత్తపథకంప్రకారం కొయాలీప్యాక్టరీ స్థలం 123.7 హెక్టార్లకు విస్తరించబడుతుంది. గుజరాత్‌లోని వారోల్ నూనె గనులనుండి ఈ పరిశ్రమానికి పెరుగనూనె గొట్టాలద్వారా సరఫరా అవుతుంది. ఈ ఫ్యాక్టరీలో 1 లక్ష 50 వేల టన్నుల విమానాల టర్బైన్ ఇంధనం, ఇతర నూనె సరకులు తయారవుతాయి.

భద్రతా సంఘానికి సిహనోక్ ఫిర్యాదు

అమెరికా, దక్షిణ వియత్నాంపై

నోంఫెన్, మే 10

గురువారం, శుక్రవారంనాడు రెండుకాంబోడియా గ్రామాలలో జరిగిన ఘటనల దృష్ట్యా, దక్షిణ వియత్నాం, అమెరికాలపై భద్రతా సంఘానికి ఫిర్యాదు చేస్తామని కాంబోడియా ప్రధాని సిహనోక్ నేడు ప్రకటించారు.

గురువారం,శుక్రవారం రెండుకాంబోడియా, గ్రామాలపై జరిగిన దుర్మార్గమణు దక్షిణ వియత్నాం, అమెరికాలదే బాధ్యత అని ఆయన అన్నారు.

కామన్వెల్తు ప్రధానుల సమావేశం

దక్షిణ రొడీషియా ప్రధానికి ఆహ్వానంలభించే అవకాశం

లండన్, మే 10

రేపు జూలైలో జరిగే కామన్ వెల్తు ప్రధానుల సమావేశానికి దక్షిణ రొడీషియా ప్రధానికి కూడా ఆహ్వానం లభించవచ్చునని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ అధికారపూర్వకంగా తెలిపారు.

దక్షిణరొడీషియా స్వాతంత్ర్యం విషయమై చర్చలు జరిపేటప్పుడు మాత్రం ఆయనను సమావేశానికి హాజరుకమ్మని కోరవచ్చునని అన్నారు.

ఈ విషయమై బ్రిటిష్ ప్రధానికి, మిగతా దేశాల ప్రధానులకు మధ్య సంప్రతింపులు జరుగుతున్నాయని లండన్ పత్రికలు నేడు వ్రాశాయి.

డెమొక్రాటిక్ యూత్‌లీగ్ మహాసభ

హైద్రాబాద్, మే 10

హైద్రాబాద్ ప్రజాస్వామిక యువజన సంఘం 5 వ మహాసభ నేడు హైద్రాబాద్, వై. ఎం. బి. ఎస్. హాలులో జరిగింది. అన్ని కాలల నుండి దాదాపు 60 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరయ్యారు.

సీనియర్ దినపత్రిక సంపాదకులు శ్రీ మీర్ అహిద్ అలీఖాన్ మహాసభను ప్రారంభిస్తూ, తాను అనేక సంవత్సరాలుగా యువజన సంఘకార్యకలాపాలతోనిత్యసంబంధాలనుకలిగి యున్నామని. అటువంటి యువజన సంఘ సభను తాము ప్రారంభించటం అత్యంత గౌరవప్రదంగా భావిస్తున్నానని అన్నారు.

ఈ ప్రజాస్వామిక యువజన సంఘం ఒక్కటే సోషలిస్టు సూత్రాల ప్రాతిపదికగా యువకులను సమీకరించుతుందనీ, సరియైన పద్ధతిలో యువకుల శక్తులను వికసింపచేస్తుందని వివరించారు. ఇదే విధానాన్ని ఇక ముందుకూడ అవలంబించి, యువజనులందరిని ఐక్యపరచి ఒకే వేదికమీదకు తీసుకురాగలదనే విశ్వాసం తనకుందని ఆయన అన్నారు.

భారతదేశంలో కాశ్మీరు అంతర్భాగమనే విషయం అందరికీ తెలుసునని, దాని పరిజనకు ఎట్టిపరిస్థితిలో సూదేశప్రజలు అంగీకరించరని ఆయనఅన్నారు. మత ప్రచారానికియువజనులు లోనుకారాదని, దానిని పరిపుటించి ఉద్యమ ఐక్యతను కాపాడాలని అజీద్ అలీఖాన్ విజ్ఞప్తి చేశారు.

ఆ తరువాత సంఘ అధ్యక్షులు శ్రీ డి. రామస్వామి మాట్లాడారు.

1947 నుండి యువజన సంఘం నిర్వహించిన కార్యక్రమాలపాలను సమీక్షించారు.

ఆ తరువాత నిమేషకాలు దర్శ సాగింది. నివేదికను చర్చించిన నివస ఈ దిగువపరిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు: శ్రీ డి. రామస్వామి, ఉపాధ్యక్షులు శ్రీఖాజుద్దీన్‌అన్సారి, శ్రీఅమరేన్ రాం, ముజఫర్; ప్రధాన కార్యదర్శి : శ్రీ కె. ప్రభావెల్లి; కార్యదర్శులు: శ్రీ మెహదిరాజ్, శ్రీ బసవరాజ్, శ్రీ రవరాజ్, కోశాధికారి: శ్రీ పి. నాగేశ్వరరావు.

25 మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అదనపు భూమిశిస్తు వ్యతిరేక సత్యాగ్రహం తాత్కాలికంగా వాయిదా

అఖిలపక్ష కార్యాచరణ కమిటీ నిర్ణయం

హైదరాబాద్, మే 11

త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలలో పాల్గొనవలసిన అవసరం వున్నందున, అలా పాల్గొనాలనే ఉత్సాహాన్ని రైతులు, యువకులు వ్యవసాయకార్మికులు ప్రదర్శిస్తున్నదృష్ట్యా, అదనపుశిస్తుకు వ్యతిరేకంగానూ, బంజర్ల సక్రమపంపిణీకి సాగుతున్న సత్యాగ్రహాన్ని తాత్కాలికంగా విరమిస్తూ నిన్న యిక్కడ సమావేశమైన ఐక్య కార్యాచరణసమితి నిర్ణయించింది.

సమావేశానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు.

ఇప్పటివరకూ ఈ ఉద్యమంలో పాల్గొని, వివిధతాలూకా, జిల్లా కేంద్రాలలో జరిగిన పికెటింగ్‌లో పాల్గొన్న 1 లక్ష 60 వేలమంది వాలంటీర్లను, వారి వెనుక ప్రదర్శనలలో, సభలలో పాల్గొని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపట్ల నిరసనను వ్యక్తంచేసిన లక్షలాది రైతులు, వ్యవసాయ కార్మికులు, యువకులు, తదితర వర్గాలకు కార్యాచరణ సమితి తన అభినందనలను తెలిపింది.

ఈ ఉద్యమానానికి అన్ని రకాల సహాయ సహకారాలందించిన వివిధ వర్గాల ప్రజలకు ధన్యవాదాలర్పిస్తూ, ఈ ఉద్యమంలో అరెస్టు అయిన 20 వేల మంది వాలంటీర్ల ధైర్య సాహసాలను ప్రత్యేకంగా హర్షించింది.

భారత రక్షణచట్టంక్రింద, ఇతర క్రిమినల్ కేసులక్రింద అరెస్టయి, జైలుశిక్షలకుగురయిన 15 వందలమందిని ప్రత్యేకంగా అభినందించింది, పోలీసులుదాడులను, లాఠీచార్జీలను లెక్కచేయకుండా ముందుకు వచ్చిన వేలాది రైతులను,వ్యవసాయకార్మికులను అభినందించి, అక్రమంగా విధించిన అదనపు భూమిశిస్తు వసూలుకోసమని జప్తులుచేస్తూ, పశువులను వేలంవేస్తూ, ప్రజల్లో భయానకవాతావరణాన్ని సృష్టిస్తున్నందుకు ప్రభుత్వాన్ని నిరసించింది.

ఈ ఉద్యమ సందర్భంలో అరెస్టయినేటికి జైలులోవున్న వాలంటీర్లను వెంటనే విడుదల చేయాలనీ, సత్యాగ్రహులపై పెట్టిన కేసులన్నింటినీ ఉపసంహరించాలనీ మరో తీర్మానంలో కోరింది.

కృశ్చేవ్, నాజర్‌ల సంభాషణలు

కైరో, మే 10

సోవియట్ ప్రధాని కృశ్చేవ్, ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ నేటి రాత్రి సంభాషణలు ప్రారంభించారు.

ఉభయ దేశాలకు సంబంధించిన అనేక విషయాలపై ఈ సంభాషణలు సాగాయనీ ఐక్య అరబ్ రిపబ్లిక్ వర్గాలు తెలియజేశాయి.

సోవియట్ ప్రతినిధివర్గంలో కృశ్చేవ్‌తో పాటు విదేశాంగమంత్రి అర్థిక, విద్యుచ్ఛక్తి సర్వయి, సైనిక వ్యవహారాల అధికారులు ఉన్నారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్కు ప్రతినిధివర్గంలో అధ్యక్షుడు నాజర్‌తోపాటు ప్రధాని అలీసాబ్రీ, ఉపప్రధాని హకీంఅమీర్, విదేశాంగ వ్యవహారాల ఉపప్రధాని మహమ్మద్ ఫౌజీ, విదేశాంగ మంత్రి మహమ్మద్ రియాద్ వున్నారు.

మధ్య ప్రాచ్య రాజకీయాలలో తాను అవలంబించే విధానాలను సమర్థించ వలసిందిగా కృశ్చేవ్‌ను నాజర్‌ను అడుగ వచ్చునని తెలుస్తూంది.

అరబ్ ప్రపంచంలో బ్రిటన్‌కుగల సైనిక స్థావరాలను నిర్మూలించి, బ్రిటన్‌ను తరిమివేయడం తమలక్ష్యమని నాజర్ చేసిన ప్రకటన ఉభయుల సంభాషణలలో ప్రస్తావించబడుతుందనికూడ తెలుస్తూంది.

భద్రతా సంఘంలో కాశ్మీర్ సమస్యపై భారత వైఖరిని సమర్థవంతంగా వివరించినందుకు

సర్వత్రా ప్రశంసలు

శ్రీనగర్, మే 11

కాశ్మీరు సమస్యనుని భద్రతాసంఘం ముందు అత్యంతసమర్థతతో నిర్వర్తించినందుకు భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఎం. సి. చాగ్లాను కాశ్మీరులోని ప్రాంతంలో జరిగిన పలు బహిరంగసభల్లో ప్రసంగించినవ స్తుత్యర్హుడనిపించారు.

అనంతనాగ్ జిల్లాలో వయూర్లం అనేచోట జరిగిన ఒక పెద్దసభలో ప్రసంగించిన శాసన మండలి సభ్యుడు సయ్యద్ హుసేన్, శాసన సభ్యుడు మొహ్మద్‌సయీద్‌లు "కాశ్మీర్‌పై పాకిస్తాన్ దురాక్రమణను చాలా సమర్థవంతంగా స్పష్టం చేశారు. భారత ప్రజలందరకు మనోభావాలూ, సుబ్బంగా కాశ్మీర్ ప్రజల మనోభావాలను ఆయన చాలా గొప్పగా ప్రతిబింబించా"నన్నారు.

శ్రీనగర్‌కు దక్షిణంగా వున్న మట్టన్ అనేచోట యింకొక పెద్ద సభ జరిగింది. కాశ్మీర్ భారత యూనియన్‌లో అంతర్భాగంగా వుంటూ అభివృద్ధి పథాన పయనించాలనే కృతనిశ్చయంతో వున్నారని ఆయా సభలు ఉపాధ్యక్షులు శ్రీఖాజుద్దీన్‌అన్సారి, శ్రీఅమరేన్ రాం, ముజఫర్; ప్రధాన కార్యదర్శి : శ్రీ కె. ప్రభావెల్లి; కార్యదర్శులు: శ్రీ మెహదిరాజ్, శ్రీ బసవరాజ్, శ్రీ రవరాజ్, కోశాధికారి: శ్రీ పి. నాగేశ్వరరావు.

25 మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

శాండిస్ ఎమెన్ పయనం

వైమానిక చర్యల పరిశీలనకు

లండన్, మే 10

బ్రిటిష్ కామన్వెల్తు సంబంధాల కార్యదర్శి రంకన్ శాండిస్ యీరోజే ఎమెన్ బయలు దేరి వెళుతున్నారు.

దక్షిణ అరేబియా సమాఖ్య ఎమెన్ సరిహద్దుల్లో జరుగుతున్న వైమానిక దాడుల పరిస్థితిని, అక్కడి రాజకీయపరిస్థితిని ఆయన అధ్యయనం చేస్తారు.

విశాలాంధ్ర

ప్రణాళికల భవిష్యత్తు

మూడో ప్రణాళికా కాలంలో ముగింపు ముగిశాయి. ఇక రెండేళ్లలో నాలుగో ప్రణాళిక ప్రారంభం కానున్నది. 20 వేల కోట్ల వ్యయంతో నాలుగో పంచవర్ష ప్రణాళిక అమలు జరగాలని ప్రణాళికా సంఘం ప్రాథమిక చర్చలలో నిర్ణయించినట్లు కూడా తెలుస్తున్నది.

కాగా, గత మూడు ప్రణాళికలలో సాధించిన ఫలితాలు, జరిగిన లోపాలను గురించి విమర్శనాత్మకంగా పరిశీలన జరుపుకొని, లోపాలను తొలగించుకుంటేనేతప్ప, నాలుగో ప్రణాళికద్వారా ఆశించిన లక్ష్యాలను సాధించలేదు.

అట్టి గుర్తింపు ప్రభుత్వ బాధ్యులలో కానరాదు. దేశీయంగాను, విదేశీయంగాను లభించే ఆర్థిక వనరులపై ఇంకా పరిశీలన జరుగుతున్నదని విదేశీ మారకం ఎంత లభిస్తుంది అనే అంశంపై అంతా ఆధారపడి ఉంటుందని ప్రణాళికా సంఘసభ్యుడు శ్రీ టి. యన్. సింగ్ పత్రికలవారితో అన్నారు.

గత అనుభవంనుండి ఏ ఒక్క గుణపాఠాన్నీ ప్రభుత్వం గ్రహించటం లేదనటానికి శ్రీ సింగ్ వ్యాఖ్య ఒక తార్కాణం.

దేశీయ వనరుల సేకరణకంటే విదేశీసహాయానికి హెచ్చుప్రాధాన్యమివ్వటం, దేశీయ వనరుల సేకరణకు పేదప్రజల, పన్నులభారం పెంచటమే మార్గంగా చేపట్టటం గత మూడు ప్రణాళికలలోనూ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం.

ఈ విధానాల ఫలితంగా దేశీయ వనరుల సేకరణ సమర్థవంతంగా జరగటంలేదు. ఆర్థిక వ్యత్యాసాలు తగ్గకపోగా హెచ్చుతున్నాయి. గుత్తపెట్టుబడిదారీ వర్గం పట్టు ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్నది. ప్రణాళికల ఫలితంగా లక్ష్యంగా నిర్వహించబడిన సోషలిజం కాక, పెట్టుబడిదారీ వ్యవస్థ దేశంలో ఏర్పడుతున్నది.

భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభ, సోషలిజంపై చేసిన తీర్మానం ఎంత వరకు అమలు జరగిందీ పరిశీలించేందుకు నియమితమైన కమిటీ చేసిన సూచనలు కూడా ఈ సందర్భంలో గమనించటం అవసరం.

ఢేబర్ అధ్యక్షతను ఏర్పడిన ఈ కమిటీ ఈ రెండు సూచనలు చేసింది.

మూడో ప్రణాళిక ఆఖరయ్యేలోగా ఆహారధాన్యాల వ్యాపారంలో ప్రభుత్వం బలీయమైన స్థానం సంపాదించాలి.

ఇతర జీవితావసర వస్తువుల ధరలను క్రమబద్ధం చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

కొత్త పరిశ్రమలకు లైసెన్సులు ఇచ్చేటప్పుడు గుత్తపారిశ్రామిక సంస్థలకు ప్రాధాన్యం ఇచ్చే ప్రస్తుత పైఖరి విడనాడి, ఆర్థిక వికేంద్రీకరణకు తోడ్పడేవిధంగా లైసెన్సులు ఇవ్వాలి. ప్రైవేట్ యజమానులు తమ లైసెన్సులను సకాలంలో వినియోగించుకోనట్లయితే ఆ పరిశ్రమలను ప్రభుత్వరంగానికి దఖలుపరచాలి.

అవాంఛనీయమైన, మోసపూరిత వ్యాపారాన్ని చేసే బ్యాంకులను ప్రభుత్వం స్వాధీనమైనా చేసుకోవాలి, లేదా ఇతర బ్యాంకులతో కలిపివేయాలి.

ద్రవ్యచలామణి వ్యవస్థలో ప్రభుత్వం మరింత సమర్థవంతంగా జోక్యం కల్పించుకోవాలి.

ఇవీ, ఢేబర్ కమిటి చేసిన సూచనలు. ఈ సూచనలను బొంబాయిలో ఈ నెల 15 వ తేదీన సమావేశమౌతున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చర్చించనున్నది.

కాగా ఇలాంటి సాధారణ సూత్రీకరణలను కాంగ్రెస్ మహాసభ, ఎ. ఐ. సి. సి. లు చాలా సార్లు చర్చించాయి. తీర్మానాలు ఆమోదించాయి. కాని వాటిని అమలు చేసేందుకు జరుగుతున్న కృషి మాత్రం పూజ్యం.

బ్యాంకులను జాతీయం చేయాలని ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలనే రెండు కీలకమైన తోడ్పాటులపై దేశంలో ఇటీవల పెద్ద ప్రజాందోళన కొనసాగింది. కాంగ్రెసు వాదులలో సైతం వెల్లడయింది ఈ కోర్కెలను అమలుపరచేందుకు, బొంబాయిలో ఏ. ఐ. సి. సి. సమావేశం జరిగే సందర్భంలో, బ్రహ్మాండమైన ప్రదర్శనను, వీరైతే సాధారణ సమ్మెను జరపాలని, మహారాష్ట్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తీర్మానించింది.

కాంగ్రెస్‌లోని ప్రజాతంత్రవాదులు ఈ విధానాలపై తీర్మానాలు చేయటంలోనూ, అమలు పరచుటలోనూ శక్తివంతంగా జోక్యం కలిగించుకొని, ప్రభుత్వం అనుసరిస్తున్న గుత్తపెట్టుబడిదారీ అనుకూల ధోరణులను అదుపులో పెట్టేందుకు కృషిచేయవలసి ఉంటుంది.

శ్రీ సుందరయ్య ప్రభృతులను పార్టీ నుండి బహిష్కరిస్తూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి చేసిన తీర్మానం: పూర్తిపాఠం

హైదరాబాద్, మే 10

ఆంధ్రలో పోటీ కమ్యూనిస్టుపార్టీని ఏర్పరచిన 55 మందిని సస్పెండ్ చేస్తూ, పోటీ కమిటీలో సభ్యులైన శ్రీ సుందరయ్య మొదలైన 11 మందిని పార్టీనుండి బహిష్కరిస్తూ ఏప్రిల్ ఆఖరులో సమావేశమైన ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తీర్మానించింది.

ఆ తీర్మానం పూర్తి పాఠం ఇలా ఉంది:

శ్రీ సుందరయ్య, ఆయన అనుచరవర్గం 55 మంది కలసి విజయవాడలో ఏప్రిల్ 18 నుంచి 20 వరకు సమావేశమై పోటీపార్టీ నిర్మాణంచేసి, 11 మందితో పోటీకమిటీని ఎన్నుకున్నారు. రాజమండ్రిలో ప్రదేశ్ పార్టీ 9 వ మహాసభలో ప్రజాస్వామికంగా ఎన్నుకోబడిన ప్రదేశ్ సమితిని కాలదన్ని. అందులో 32 మంది సమావేశమై మిగిలిన 68 మందితో కూడిన కమిటీ అసలైన కమిటీకాదని, దాని స్థానంలో "ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ"ని ఏర్పరుస్తున్నామని ప్రకటించడం కమ్యూనిస్టుపార్టీ చరిత్రలోనే అసాధారణమైన విషయం.

దేశవ్యాపితంగా పీడితప్రజల హక్కులను రక్షించేందుకు వివిధ దశలలో పెద్ద ప్రజాఉద్యమము కొనసాగుతుండగా, ఆంధ్రదేశంలో అదనపు భూమిస్తుపై వ్యతిరేకంగాను, బంజరు భూముల పంపకం కొరకు ముందెన్నడూ కనివిని ఎరుగని విధంగా వివిధ రాజకీయపార్టీల సహకారంతో సత్యాగ్రహ ఉద్యమం కొనసాగుతున్న పరిస్థితులలో, పోటీ కమ్యూనిస్టు పార్టీని స్థాపించి విప్లవోద్యమాన్ని చీల్చివేయడము క్షమించరాని నేరం.

ఆంధ్ర ప్రభుత్వం ఇంతవరకు బంజరు భూముల పంపకం విషయంలో గాని, అదనపు భూమిస్తు విషయంలో గాని ఐక్య కార్యాచరణ కమిటీ కోర్కెలలో ఏ ఒక్కదానినీ అంగీకరించని పరిస్థితులలో, పైచర్య పీడిత ప్రజల, ప్రజాతంత్రవాదుల ఆశలకు వెన్నుపోటు పొడవడమే.

ఇది ఆకస్మాత్తుగా జరిగిన ఘటన కాదు. గత 1½ సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీని చిల్చివేసేందుకు పార్టీ వ్యతిరేకులు ఒక ప్లాను ప్రకారం సాగిస్తున్న చర్యలపరాకాష్ఠయే ఈ పోటీ పార్టీ స్థాపన.

విచ్ఛిన్న చర్యలు

1962 నవంబరులో అత్యవసర పరిస్థితుల పేరుతో ప్రభుత్వం పార్టీ నాయకులను అరెస్టు చేసింది. అలాంటి పరిస్థితులలో పార్టీని, పార్టీ పత్రికను రక్షించడం అందరియొక్క కర్తవ్యమై యుండగా, ఈ పార్టీ వ్యతిరేక ముఠా విశాలాంధ్ర ఆఫీసునుంచి 5 గురు సంపాదక వర్గ సభ్యులచేత, ఇంకా ఇతర కీలక స్థానాల్లో వున్న వారిచేత మూకుమ్మడిగా రాజీనామాలు పెట్టించి విశాలాంధ్ర సంస్థను స్తంభింప చేయడానికి పూనుకున్నారు.

వీరు గత సంవత్సరన్నరకాల నుంచి తీర్మానాలను అమలు జరపడానికి నిరాకరించుతూ వచ్చారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంయొక్క, మన పార్టీ యొక్క విధానాలకు వ్యతిరేకంగాను, పార్టీ నాయకత్వాన్ని దూషించుతూ సుమారు 20 డాక్యుమెంట్లకు పైగా తమ అనుచర వర్గానికి తమ పోటీ కేంద్రం ద్వారా పంపకం చేశారు.

1963 జూన్ నెలలోనే జనశక్తి అనే వారపత్రికను ప్రారంభించి పార్టీకి వ్యతిరేకంగా తమ రాజకీయ విధానాలను ప్రచారంలోపెడుతూ వచ్చారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోని అత్యధిక కమ్యూనిస్టు పార్టీలను "రివిజనిస్టులనీ" "సామ్రాజ్యవాద ఏజంట్లనీ" ప్రచారం చేస్తున్న చైనా కమ్యూనిస్టుపార్టీ విధానాలను ప్రచారంలోపెట్టే బాకాగా జనశక్తి తయారయింది. వాస్తవత్రిక సాంప్రదాయాలనుకూడ వదులుకుని పార్టీ నాయకత్వంపై నీచమైన ప్రచారానికి దిగజారింది.

ఈ పార్టీ వ్యతిరేక ముఠా ఇంతకుముందే కొన్నిచోట్ల బహిరంగంగా పోటీ కమిటీలను ఏర్పాటు చేశారు. అన్ని స్థాయిలలోనూ ఇంతకు ముందే రహస్యంగా పోటీ కమిటీలను ఏర్పాటుచేసి వుంచారు.

రాజ్యసభ ఎన్నికలలో ప్రదేశ్ సమితి నిర్ణయించిన అభ్యర్థి కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డికి వ్యతిరేకంగా, శ్రీ మోటూరు హనుమంతరావును పోటీపెట్టి పార్టీ నిర్ణయాన్ని బహిరంగంగా ధిక్కరించి పార్టీని సవాలుచేశారు.

ఈ రకంగా వీరు గత సంవత్సరన్నర కాలంనుంచి పోటీకేంద్రంపెట్టి, ప్రత్యామ్నాయ పాలసీతో, పోటీ వార పత్రికను నడుపుతూ పార్టీలో మరొక పార్టీగా వ్యవహరించుతూ వచ్చారు.

ఈ పార్టీ వ్యతిరేకముఠా పార్టీయొక్క రాజకీయ విధానాన్ని వక్రంగా చిత్రిస్తున్నారు.

కాంగ్రెసుతో సాధారణ ఐక్యతా విధానాన్ని పార్టీ నాయకత్వం అనుసరించుతున్నదనీ, వర్గ సామరస్య ధోరణి అవలంబించుతోందనీ, బూర్జువా వర్గానికి తోకపుచ్చుకుపోతున్నదనీ అందుచేత తాము మరొక పార్టీని నిర్మించవలసివచ్చిందంటూ యీ విచ్ఛిన్నకులు చెబుతున్నారు. ఉమ్మడి సమస్యలపై కాంగ్రెసు చెలువలా, లోవలా గల ప్రజాతంత్రవాదులతో భూముల పంపిణీపై సత్యాగ్రహ సమస్య నవంబరు కౌన్సిల్‌లో చర్చలో వున్న పుడు 'సత్యాగ్రహానికి సమయంగాదనీ, దానికి తగిన సన్నాహాలు లేవనీ, పరిస్థితి కాలం వాయిదా వేయాలనీ జనవవున్యయాగారు, వాదించారు. సత్యాగ్రహ పోరాట నిర్ణయం జరిగిన అనంతరం, ఫిబ్రవరి 3 వ తేదీ సత్యాగ్రహతేదీగా నిర్ణయంజరుగుతూంటే, తేదీ నిర్ణయించ వద్దనీ సుందరయ్యగారు ఢిల్లీ సుంగీ తంతులు పంపటం జరిగింది. నవంబరు నుండి ఫిబ్రవరి వరకు సత్యాగ్రహానికి కృషి చేయడం కంటే పార్టీవిచ్ఛిన్నపేవారివనిగా పెట్టుకున్నారు.

తీరా సత్యాగ్రహం ప్రారంభమయింది మొదలు ఇంకా రాష్ట్రవ్యాపితంగా ఉద్యమం అందుకోకముందే అఖిలపక్ష కమిటీలో నిమిత్తం లేకుండా సుందరయ్యగారు ప్రభుత్వంతో మంతనాలు ప్రారంభించారు. అడుగడుగునా సత్యాగ్రహ పోరాటాన్ని విస్తృతపరచేందుకు, ఉధృతపరచేందుకు అడ్డుపడుతూ వచ్చారు.

హర్తాళ్‌కు నిర్ణయం తీసుకుంటే అది జయప్రదం కాదనే వాదన పెడుతూ వచ్చారు. నిరాహార దీక్షకు నిర్ణయం జరిగితే దాన్ని చులకన చేశారు. అసెంబ్లీ ముందు నిరాహార దీక్ష ప్రారంభించాలని ప్రతిపాదన వస్తే దానిని వ్యతిరేకించారు. అసెంబ్లీలో వాకౌట్ చేయడానికి ప్రతిపాదన వస్తే సంప్రదింపులు జరుగుతున్నాయి కనుక వద్దని వాదన పెట్టారు. ఆరంభించింది మొదలు ఎప్పుడు ఆపుచేద్దామా అనే అందోళనే వ్యక్తం చేస్తూ వచ్చారు. పార్టీని విచ్ఛిన్నం చేయటానికేమాత్రమే ఆదుర్దా సత్యాగ్రహ పోరాటాన్ని జయప్రదం చేయటంలో చూపలేదు.

అదనపు భూమిస్తుపట్టం ఉపసంహరించాలని మన పార్టీయొక్క అఖిలపక్ష కార్యాచరణ సమితియొక్క నిర్ణయం. ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా 4 కోట్ల 80 లక్షలకు పెచ్చుంటే ఆ పెచ్చున్నది తగ్గిస్తారా అని అసెంబ్లీ వేదికనుండి సుందరయ్యగారు వాదన చేశారు. లక్ష 60 వేలమంది పాల్గొన్న యింత పెద్ద పోరాటంలో సుందరయ్యగారి పాత్ర అఖిలపక్ష కార్యాచరణ సమితిలోని యితర పార్టీవారిముందు గూడా అపహాస్యానికి గురయింది.

దేశవ్యాపితంగా కార్మికవర్గ కోర్కెలపై నిరాహారదీక్షలూ, బహిష్కరణమైన ప్రదర్శనలూ జరుగుతూంటే ఆ వుద్యమం విషయంలో వీరి ఉదాసీనపాత్ర తెలియని విషయంకాదు.

ఉద్యమాన్ని నీరసపరచే ధోరణి

ఈ రకంగా వీరు ఉద్యమాన్ని నీళ్ళుగార్చే వ్యాఖ్యానాలు, వాదనలు పెడుతున్నా పార్టీ విధానానికి విరుద్ధమైన అభిప్రాయాలుగల కామ్రేడ్స్‌గూడా కొన్ని ప్రాంతాల్లో పట్టు

(మిగతా 6 వ పేజీలో)

వ్యూహా సంక్షోభంలో చైనా నాయకుల పాత్ర

సోవియట్ సిద్ధాంత పత్రిక 'కమ్యూనిస్టు' విమర్శ

మాస్కో, మే 10

కరేబియా సంక్షోభ సమయంలో సామ్రాజ్యవాద శక్తులను ఖండించటానికి మారుగా సోవియట్ యూనియన్‌పై చైనా తన విమర్శ సంతరించి కేంద్రీకరించినదని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంత పత్రిక 'కమ్యూనిస్టు' నేడు స్పష్టం చేసింది.

"శ్రామికవర్గ అంతర్జాతీయత అన్ని దేశాల, అన్ని జాతుల శ్రామిక ప్రజల పతాకం"అన్న శీర్షికక్రింద కమ్యూనిస్టు పత్రికలో ప్రచురింపబడిన వ్యాసంలో ఇంకా ఇలా ఉంది:

"కరేబియా సంక్షోభం తీవ్ర స్థాయిలో ఉన్నప్పుడే భారత - చైనా సరిహద్దు సంఘర్షణను చైనాప్రభుత్వం మరింత తీవ్రపర్యవసాన విశేషం. ఆ విధంగా సోషలిస్టు దేశాలను, నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలను సన్నిహిత మైనర్యుద్ధం లక్ష్యంగాగల సోషలిస్టు వ్యవస్థ విధానాన్ని చైనా నాయకులు విస్మరించారు. ఈ భారత, చైనా సరిహద్దువివాదం సామ్రాజ్యవాదానికి గొప్ప సేవచేసింది. జాతీయ విమోచనోద్యమానికి, భారతదేశ అభివృద్ధికామక శక్తులకు, సామ్రాజ్యవాద వ్యతిరేక సంఘటనకు మాత్రం తీవ్రహాని కలుగచేసింది.

భారత-చైనా సరిహద్దు వివాదాన్ని చైనా నాయకులు తీవ్రపరచడాన్ని సోవియట్ సమర్థించి నిరాకరించడంతో ఈ సోవియట్ చైనాల మధ్య ఈ విభేదాలు తలెత్తాయి.

"విభేదాలకు కారణ మేమిటి?" అనే వ్యాసంలో చైనా నాయకులు విభేదాలను గురించి వ్రాస్తూ హార్డ్-లైన్‌వాదులు-లెనినిస్టు పార్టీలపై వారి విమర్శను, భారత-చైనా సరిహద్దు వివాద విషయంలో చైనా వైఖరిని సోవియట్, తదితర సోషలిస్టుదేశాలు నిర్ద్వందంగా సమర్థించని విషయంతో ప్రత్యక్షంగా తోడించారు.

"సోషలిజం జాతీయ విమోచనోద్యమం, విశ్వశాంతి ప్రయోజనాలకు అనుగుణంకాని చర్యను ఒక సోషలిస్టుదేశం చేపట్టినపుడు దీనిని సోషలిస్టు దేశాలు సమర్థించి తీరాలనేది శ్రామికవర్గ అంతర్జాతీయ సూత్రాలలోలేదు" అని ఆ పత్రిక వ్రాసింది.

పోటీపార్టీ స్థాపనతో పన్నిన ఎత్తుగడ

కేరళలో జరిగిన పోటీ సదస్సుపై ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గం ఖండన

తిరువనంతపురం, మే 10

ఎర్నాకుళం పోటీపార్టీ సదస్సు చేసిన ఐక్యతా ప్రతిపాదనలు పార్టీ సభ్యులలోను, సామాన్య ప్రజానీకంలోను ఐక్యతకై ఉన్న తహతహను ఉపయోగించుకొని పార్టీని రెండుగా చీల్చటానికి మాత్రమే పన్నిన ఎత్తుగడ అని కేరళకమ్యూనిస్టు కార్యవర్గం ఖండించింది.

మే 6, 7 తేదీలలో ఎర్నాకుళంలో పార్టీ నుండి సస్పెండ్ చేయబడినవారు జరిపిన సదస్సు పార్టీని చీల్చేందుకు పన్నిన కుతంత్రమని కేరళ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నేడు ఖండించింది.

రెండు రోజుల సమావేశానంతరం కార్యవర్గం విడుదల చేసిన ప్రకటనలో ఇలావుంది:

ఆ సదస్సులో పాల్గొన్నవారు పార్టీలో ఐక్యతను పునరుద్ధరించాలని నిజంగా కోరుతున్నట్లయితే ఏప్రిల్ 14 న జాతీయ సమితిని త్రోసిపుచ్చుకూడా 32 మంది విడుదల చేసిన ప్రకటనను వారు ఉపసంహరించుకోవాలి.

వారి పిలుపు ననుసరించి పాగుతున్న విచ్ఛిన్న కార్యకలాపాలను విరమించాలి. జాతీయసమితి సమావేశానికి వచ్చి తమ వైఖరిని వివరించి, పార్టీ మహాసభ జరపటానికి జాతీయ సమితితో సమీకరించాలి.

అవిధంగావారు తమవైఖరి వివరించి, పార్టీ నుండి బయటకు పోవటం తమ ఉద్దేశంకాదని, సిద్ధాంత, రాజకీయ విభేదాలపేరుతో పార్టీని చీల్చరాదు తమ లక్ష్యంకాదని నిరూపించుకున్నట్లయినే వారిపై తీసుకొన్న క్రమశిక్షణ చర్యలను రద్దు చేసుకునేందుకు జాతీయ సమితి, రాష్ట్రసమితి సిద్ధంగానే ఉన్నాయి."

అని ఆ తీర్మానంలో ఉంది.

విచ్ఛిన్న కార్య కలాపాలను ఓడించి పార్టీ ఐక్యతకు కాపాడ వలసిందిగా కార్యవర్గం పార్టీ సభ్యులందరికీ విజ్ఞప్తి చేసింది.

పోటీ పార్టీ నిర్మాణం తగదు

గుజరాత్ కమ్యూనిస్టు కార్యదర్శివర్గం విజ్ఞప్తి

అహ్మదాబాద్, మే 10

పార్టీ చీలికను నివారించి ఐక్యతను కాపాడేందుకు తీవ్రప్రయత్నాలు సలుపవలసిందిగా గుజరాత్ రాష్ట్ర కమ్యూనిస్టు కార్యదర్శి వర్గం నేడు దేశంలోని కమ్యూనిస్టు పార్టీ సభ్యులందరికి విజ్ఞప్తి చేసింది.

గుజరాత్ రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ దినకర్ మెహతా జాతీయ సమితి నిర్ణయాలపై వివేచికను సమర్పించిన తరువాత కార్యదర్శివర్గం ఈ దిగువ తీర్మానాన్ని ఆమోదించింది.

శ్రీ డాంగే, శ్రీ నంబూద్రిపాద్, శ్రీ జ్యోతిబాను ముగ్గురూ సమావేశమై పార్టీ పరిస్థితి మరింత దిగజారకుండ నిరోధించేందుకు ఒక పథకాన్ని రూపొందించాలి.

32 మంది సభ్యులను సస్పెండు చేస్తూ తీసుకొన్న క్రమశిక్షణా చర్యలు ఉపసంహరించుకోవాలని, ఆవిధంగా పార్టీ ఐక్యతకై ఐక్యతను పునరుద్ధరించాలని నిజంగా కోరుతున్నట్లయితే ఏప్రిల్ 14 న జాతీయ సమితిని త్రోసిపుచ్చుకూడా 32 మంది విడుదల చేసిన ప్రకటనను వారు ఉపసంహరించుకోవాలి.

వారి పిలుపు ననుసరించి పాగుతున్న విచ్ఛిన్న కార్యకలాపాలను విరమించాలి. జాతీయసమితి సమావేశానికి వచ్చి తమ వైఖరిని వివరించి, పార్టీ మహాసభ జరపటానికి జాతీయ సమితితో సమీకరించాలి.

అవిధంగావారు తమవైఖరి వివరించి, పార్టీ నుండి బయటకు పోవటం తమ ఉద్దేశంకాదని, సిద్ధాంత, రాజకీయ విభేదాలపేరుతో పార్టీని చీల్చరాదు తమ లక్ష్యంకాదని నిరూపించుకున్నట్లయినే వారిపై తీసుకొన్న క్రమశిక్షణ చర్యలను రద్దు చేసుకునేందుకు జాతీయ సమితి, రాష్ట్రసమితి సిద్ధంగానే ఉన్నాయి."

అని ఆ తీర్మానంలో ఉంది.

విచ్ఛిన్న కార్య కలాపాలను ఓడించి పార్టీ ఐక్యతకు కాపాడ వలసిందిగా కార్యవర్గం పార్టీ సభ్యులందరికీ విజ్ఞప్తి చేసింది.

పోటీ పార్టీ నిర్మాణం తగదు

గుజరాత్ కమ్యూనిస్టు కార్యదర్శివర్గం విజ్ఞప్తి

అహ్మదాబాద్, మే 10

పార్టీ చీలికను నివారించి ఐక్యతను కాపాడేందుకు తీవ్రప్రయత్నాలు సలుపవలసిందిగా గుజరాత్ రాష్ట్ర కమ్యూనిస్టు కార్యదర్శి వర్గం నేడు దేశంలోని కమ్యూనిస్టు పార్టీ సభ్యులందరికి విజ్ఞప్తి చేసింది.

గుజరాత్ రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ దినకర్ మెహతా జాతీయ సమితి నిర్ణయాలపై వివేచికను సమర్పించిన తరువాత కార్యదర్శివర్గం ఈ దిగువ తీర్మానాన్ని ఆమోదించింది.

శ్రీ డాంగే, శ్రీ నంబూద్రిపాద్, శ్రీ జ్యోతిబాను ముగ్గురూ సమావేశమై పార్టీ పరిస్థితి మరింత దిగజారకుండ నిరోధించేందుకు ఒక పథకాన్ని రూపొందించాలి.

32 మంది సభ్యులను సస్పెండు చేస్తూ తీసుకొన్న క్రమశిక్షణా చర్యలు ఉపసంహరించుకోవాలని, ఆవిధంగా పార్టీ ఐక్యతకై ఐక్యతను పునరుద్ధరించాలని నిజంగా కోరుతున్నట్లయితే ఏప్రిల్ 14 న జాతీయ సమితిని త్రోసిపుచ్చుకూడా 32 మంది విడుదల చేసిన ప్రకటనను వారు ఉపసంహరించుకోవాలి.

వారి పిలుపు ననుసరించి పాగుతున్న విచ్ఛిన్న కార్యకలాపాలను విరమించాలి. జాతీయసమితి సమావేశానికి వచ్చి తమ వైఖరిని వివరించి, పార్టీ మహాసభ జరపటానికి జాతీయ సమితితో సమీకరించాలి.

అవిధంగావారు తమవైఖరి వివరించి, పార్టీ నుండి బయటకు పోవటం తమ ఉద్దేశంకాదని, సిద్ధాంత, రాజకీయ విభేదాలపేరుతో పార్టీని చీల్చరాదు తమ లక్ష్యంకాదని నిరూపించుకున్నట్లయినే వారిపై తీసుకొన్న క్రమశిక్షణ చర్యలను రద్దు చేసుకునేందుకు జాతీయ సమితి, రాష్ట్రసమితి సిద్ధంగానే ఉన్నాయి."

అని ఆ తీర్మానంలో ఉంది.

విచ్ఛిన్న కార్య కలాపాలను ఓడించి పార్టీ ఐక్యతకు కాపాడ వలసిందిగా కార్యవర్గం పార్టీ సభ్యులందరికీ విజ్ఞప్తి చేసింది.

పోటీపార్టీకి మితవాద పార్టీల కితాబులు

బ్రిటిషుసమీపంలుండి తరలిపోయినవారి చర్యలను సమర్థిస్తుంటే, వారిని "అతివాదుల" నకు దూరతోస్వస్పదమో బోధపడ్తుంది. వారి చర్యలపట్ల పరిస్థితి "మితవాదవర్గాల హర్షామోదాలు వెల్లడౌతున్నాయి.

స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ రాజాగోపాలాచార్యులవి రేపుతున్నారో విమర్శించి:

"భారత కమ్యూనిస్టు పార్టీలో చీలిక పెరుగుతుంది, ఈ చీలిక వెనుక అనేక సమస్యలున్నాయి. ప్రధానంగా ఈ తగాదా అంతా కాంగ్రెసుగురించేనని నా అభిప్రాయం. కాంగ్రెస్ పట్ల మెలాంటి వైఖరి తీసుకోవాలనే సమస్యపైనే వాళ్ళు దెబ్బలాడు కుంటున్నారు. బహిరంగంగా బోర్లాడుకుంటున్నారు. ఈ పరిణామాన్ని నేను హర్షిస్తున్నాను"

"మాపార్టీలో చేరండి!"

"విజాయీ పరులు, సర్దీపరులు" జనకమ్యూనిస్టులంతా తనరోపచ్చి చేరాలనీ. అనీ నీతికి అలవాలమైన కాంగ్రెస్ దుష్పరిపాలనపై తాను సాగిస్తున్న పోరాటంతో సహకరించి తనతో బాటు "విజయమో, వీరస్వర్గమో" అలంకరించవలసినదిగా ఆయన పిలుపిస్తున్నారు.

రాజాజీకి అత్యంత విశ్వాసపాత్రుడైన ఆయన శిష్యపరమాణువును, ద్రవిడమున్నేత్ర కజగం నాయకుడు శ్రీ కరుణానిధి యిలా అంటున్నారు.

"కమ్యూనిస్టుపార్టీలో గండి పడింది. రాజాజీ చెప్పినట్లు అతగాడా అంతా కాంగ్రెస్‌గురించే. ఈ విషయంలో వాళ్ళలోవాళ్ళకు భేదాభిప్రాయాలు చోర్పడటం సహజం.

"రామమూర్తి ప్రభృతులు నుప్రసిద్ధులైన కమ్యూనిస్టులు. వారు కాంగ్రెస్ ప్రైశ్యల్లో అనేక బాధలు అనుభవించారు. అందుకని కాంగ్రెస్‌ను ఉన్నవళంగా గద్దె దించాలని వారు కోరుకుంటున్నారు. అయితే పార్టీలో కాంగ్రెస్ గులాము లున్నారు. కామరాజ్, నెహ్రూ వాళ్లను భారత కమ్యూనిస్టు పార్టీలో ప్రతిష్ఠించారు.

"కాంగ్రెస్‌ను అనుసరించట మంటే కమ్యూనిస్టు పార్టీ పతనం ఖాయం. అందుకే అనేక మంది మంచి కమ్యూనిస్టు లంతా దాంగే ముఠాను వ్యతిరేకిస్తున్నారు."

మరి, యీ అతివాద శిఖామణులు గూడా వారి యీ ఆహ్వానానికి ఎగిరిగంతువేస్తున్నారు. అతివాద పదజాలాన్ని జపిస్తూంటే శ్రీ ఎ. కె. గోపాలన్ వాల రోజులకు ముందే కేరళ ఎన్నికలలో ముస్లిలీగ్‌తో పొత్తు పెట్టుకోవాలని చెప్పేశారు. ఏప్రిల్ 23 తేదీన తిరుపూరులో ఒక బహిరంగసభలో మాట్లాడుతూ డి. యం. కెతో కలవాలని కూడా ఆయన చెప్పారు. అతివాదం తర్కానికి, వాక్చాతుర్యానికీ యిది ఆచరణ పార్శ్వం.

విప్లవ ఆదర్శం

వీరి విప్లవశీలానికి మరో తిరుగులేని నిదర్శనం యిటీవల బొంబాయి రాష్ట్రంలో లభించింది. పి. కె. కర్నే అనే ఆయన కార్పొరేషన్ సభ్యుడు. ఆయన కమ్యూనిస్టు పార్టీ టికెట్‌పైనే ఎన్నికైనాడు. ప్రస్తుతం ఆయన డిటెన్యూగా వున్నారు. బొంబాయిలోని ప్రాంతంలో పార్టీ కార్యాలయం వున్న "జనశక్తి" భవనం తన స్వంతమనీ, దానిని ఖాళీచేసి తనకు వెంటనే అప్పగించాలనీ పార్టీకి లాయర్ నోటీసు యిచ్చారు.

నిజానికి ఆ భవనం బొంబాయి కమ్యూనిస్టు సమితి ఆస్తి. వేలాది పార్టీ సభ్యులూ, నామభూతివరులూ యిచ్చిన విరాళాలతో ఆ భవనాన్ని కట్టారు.

ఆ భవనానికి సంబంధించిన పత్రాల్నీ, లెక్కల్నీ భద్రంగావుంచమని ఆయన కప్పగించారు, ఆ కాగితాలు తనవద్ద వుండటంతో ఆ భవనం తన స్వంతమేనని నిర్ణయానికి వచ్చేశారాయన.

(న్యూ ఏజ్, మే 10)

చైనా - కీన్యాల మధ్య ఆర్థిక ఒప్పందం

పెకింగ్, మే 10

కీన్యా - చైనాల మధ్య ఆర్థిక, సాంకేతిక సహకార ఒప్పందంపై కీన్యా హోంమంత్రి ఓగిండా ఓడింగా, చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్‌యీ నేడు సంతకాలు చేసినట్టు నవచైనా వార్తాసంస్థ తెలిపింది.

చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకుడు మావో సేటుంగ్‌తో ఓడింగా సంభాషణలు జరిపినట్టు కూడ ఆ వార్తాసంస్థ తెలిపింది.

ఓడింగా, ఆయన ప్రతినిధివర్గం చైనా ప్రధాని చౌ ఎన్ లైను కలుసుకున్నాయి.

సోషలిస్టుపార్టీ ప్రత్యేక సదస్సు

పాట్నా, మే 8

మే 24 వ తేదీన పాట్నాలో జరగవలసిన భారత సోషలిస్టుపార్టీ ప్రత్యేకసదస్సు గయలో జరుగుతుందని ఆ పార్టీ వర్గాలవారి ద్వారా తెలుస్తున్నది.

ఈ సదస్సుకు ముందు మే 23 వ తేదీన పార్టీ జాతీయకమిటీ సమావేశం జరుగుతుంది.

పి. యస్. పి. సోషలిస్టుపార్టీల సంప్రదింపుల కమిటీల మధ్య జరిగిన అంగీకారానికి సంబంధించిన వివరాలను జాతీయ కమిటీ, సదస్సుల ముందు వాటి అంగీకారంకోసం పెడతారు. ఈ సదస్సుకు 500 మందివరకు రాకపోవచ్చునని అంచనా.

కాశ్మీర్

మతోన్మాదవాదులు మన అంతశ్శత్రువులు

కాశ్మీర్‌పై భారత ప్రభుత్వం ఎట్టి ఊగిసలాటను ప్రదర్శించరాదని విజ్ఞప్తి

ప్రత్యేకంగా కొందరికి మాత్రమే వుద్దేశించి సర్వసేవాసంఘం, "మాట్లాడేందుకిదే సమయం" అనే కరపత్రం ప్రకటించింది. 'మతకల్లోలాలగురించి పునరాలోచించాల'ని దానిలో విజ్ఞప్తిచేశారు. సర్వోదయ నాయకులు చేసిన విజ్ఞప్తులు, ప్రకటనలు, నివేదికలు దానిలో సమకూర్చ బడ్డాయి.

వీనిలో కొన్ని - శ్రీ జయప్రకాశనారాయణ లోక్‌సభకు వ్రాసిన లేఖ వంటివి - దిన పత్రికలలో వేశారు. మిగిలినవి - మన్మోహన చౌదరి రూర్కెలా, సుందరపుర్‌జిల్లాల గురించి వ్రాసిన నివేదిక వంటివి - కేవలం కొద్ది మంది అంతరంగికులకోసమే వుద్దేశించబడినాయి.

భారతదేశం మత ప్రసక్తి గమనించదనే ప్రతిష్ఠకు కళంకం ఆపాదించిన, ఈ దుష్ట, మత దౌర్జన్యాలకు సర్వోదయ నాయకులు ఎంతో వ్యథ పడ్డారన్నది నిజం. మతోన్మాదాన్నీ, దాని దుష్ప

శ్రామిక మహిళల ప్రపంచమహాసభ

మే 11 వ తేదీన బుఖారెస్టులో ప్రారంభం: మహాసభ చర్చనీయాంశాలు

మే 11వ తేదీన బుఖారెస్టులో ప్రపంచ మహిళా కార్మికుల మహాసభ ప్రారంభమైనది. దాదాపు వందదేశాలనుండి 500 మంది ప్రతినిధులు ఈ సభకు హాజరయ్యారు. సోవియట్‌లోని మూడుకోట్ల యాభైలక్షలమంది మహిళా కార్మికులు, ఉద్యోగుల తరపున ఈ మహాసభకు హాజరయిన ప్రతినిధివర్గ నాయకురాలా, సోవియట్ ట్రేడ్‌యూనియన్ కేంద్ర కౌన్సిల్ కార్యదర్శిణి శ్రీమతి తాన్యానా నికోలయేవా ఈ మహాసభ చర్చనీయాంశములను గురించి దిగువ వివరాలను తెలియజేశారు:

ఈ మహాసభలో మూడు ప్రధాన చర్చాంశాలేగా ఉన్నాయి.

పెట్టుబడిదారీ దేశాలలో శ్రీ పురుషులమధ్య వివక్షకు వ్యతిరేకంగా ట్రేడ్ యూనియన్ల ఆందోళన. అందులో స్త్రీలపాత్ర ఈ విషయం యొక్క ప్రాధాన్యత ఏమిటి?

ఇటలీలో మొత్తము పనిగలిగిన జనాభాలో 32.6% మాత్రమే స్త్రీలు వారి సంపాదన పురుషుల సంపాదనకంటె 7% తక్కువ.

స్విట్జర్లండ్‌లో మొత్తము పనివారిలో 100 కి - 40 మంది స్త్రీలు. కాని పురుషుల సంపాదనకంటె స్త్రీల సంపాదన ఒకేరకమయిన పనికి 20 నుండి 30% వరకు తక్కువ.

ఆస్ట్రేలియాలో దుస్తుల తయారీ పరిశ్రమలో 100 కి 95 మంది స్త్రీలు. వీరికి ఇచ్చే జీతాలు పురుషుల జీతాలకంటే 10%నుండి 25%వరకు తక్కువ.

బెల్జియములో ఈ తేడా 20% నుండి 25% వరకుండి, పశ్చిమ జర్మనీలో 37% వరకు ఈ తేడా ఉంది.

పెట్టుబడిదారీ దేశాలలో ప్రజాస్వామ్యం - సమానత్వాలలో తమకు నమ్మకముందని గొప్పలు చెప్తారు. కాని స్త్రీ పురుషుల వేతనాలలో ఈ సమానత్వం ఏమీ కనపడదు.

నేడు ప్రపంచంలో మూడింట ఒకవంతు స్త్రీలు పనివారుగా, ఉద్యోగులుగా ఉన్నారు. అంటే ప్రపంచ సంపద సృష్టి చేయడంలో వారు పెద్దపాత్రను నిర్వర్తిస్తున్నారన్నమాట. ప్రపంచ అభివృద్ధి వారి శక్తిసామర్థ్యాలపైనే పుణ్యము, ప్రతిభ, ఉత్పాదకశక్తి - వీటన్నింటిపై కూడా ఆధారపడియుంది, వ్యాయామ మానవత్వముదృష్ట్యానేకాక వారి శ్రమలలోను, వ్యవసాయంలోను, పైన్నులోను అన్ని జీవితరంగాలలోను అభివృద్ధి, ఇటువంటి స్త్రీ పురుష వివక్షవల్ల ఎంతో అటంకపరచబడుతుందని, మామూలు ప్రపంచ జ్ఞానం ఉన్న ఎవరికైనా బోధపడుతుందని స్పష్టమవుతుంది. అంతేకాక స్త్రీల భౌతిక ప్రయోజనాలు చాల దెబ్బతింటాయి. ఆమెకు న్యాయముగా రావలసిన అనేక సౌకర్యాలు రాకుండా పోతాయి. చివరకు అతి నికృష్టమైన జీవనస్థాయికి ఆమె నెట్టివేయబడుతుంది. ఈవిధంగా స్త్రీలను తక్కువ వేతనాలలో దోచుకోవటం అంటే, సమాజం తనను తాను దోచుకోవడమే అవుతుంది.

వేతనాల విషయంలో స్త్రీలపట్ల చూపించబడే ఈ వివక్ష గత కాలపు అవశేషము. కాని ఇది ప్రధానంగా దోపిడీ విధానంమీద, వ్యక్తి లాభమే ప్రధానంగా కలిగిన వక్రతిపైన ఆధారపడిన సమాజములో ఒక భాగం. కాని సోషలిస్టు దేశాలలో, గత కాలపు భావాలు ఇంకా కొన్ని మిగిలి వున్నప్పటికి పరిశ్రమలలోను, ప్రజా జీవితాలలోను కుటుంబములోను స్త్రీ పురుషులలో పూర్తి సమానత్వం అమలు జరుగుతోంది. పశ్చిమజర్మనీలో స్త్రీ పురుషుల వేతనాలలో సమానత్వం లేదు. దీని ఫలితంగా 1961 లో గుత్త వ్యాపార సంస్థలలో 780 కోట్ల మార్కులను లాభం పొందాయి. అయితే పెట్టుబడిదారీ దేశాలలో స్త్రీ పురుషుల మధ్య వివక్ష గతకాలపు అవశేషంగానే కాక పెట్టుబడిదారీసంస్థలు స్త్రీల శ్రమశక్తి తమలాభాలకు దోపిడీకి ఆధారంగా చేసికొంటున్నాయి. ఆసియాఆఫ్రికాలలో నూతనంగా స్వాతంత్ర్యం పొందిన అనేక దేశాలలో స్త్రీలకు రాజకీయ హక్కులు లభించాయి. ఈ దేశాలలో వలస పరిపాలనను అంతం జేయడంలో స్త్రీలు కూడా చాల చూపుకుగా పాల్గొన్నారు. ఈ దేశాలలో స్త్రీలు తమ ట్రేడ్‌యూనియన్ల ద్వారా రాజకీయ పార్టీల ద్వారా తదితర సంస్థల ద్వారా తమ కోర్కెలకొరకు ఆందోళన చేయగలరు. వారికి వోటింగు హక్కుంది. ఎన్నుకొనుడానే హక్కుంది. కాని స్విట్జర్లాండ్‌లోని అనేక ప్రాంతాలలో స్త్రీలకు వోటింగుహక్కు లేదు. అయితే ఇది పాతసమాజ అవశేషమా అంటే స్విట్జర్లండు ఒక ఆధునిక ప్రజాస్వామికరాజ్యం!

ఈ మహాసభకు అనేక ఆసియా-ఆఫ్రికా దేశాలనుండి లాటిన్ అమెరికా దేశాలనుండి ప్రతినిధులు హాజరవుతున్నారు. నూతనంగా స్వాతంత్ర్యం పొందుతున్న ఈ దేశాలలో స్త్రీల విముక్తి, పురోభివృద్ధులగురించి ఈ మహాసభ ప్రధానంగా చర్చించుతుంది. ప్రపంచ కార్మికోద్యమంలో ఈ దేశాల మహిళా కార్మికులు, ఉద్యోగులు చేతులు కలిపి పనిచేయటం చూడవలసి ఉంది. ప్రపంచ కార్మికవర్గం సోవియట్ యూనియన్, ఇతర సోషలిస్టుదేశాలు ఈ దేశాలు స్వతంత్రంగా అభివృద్ధి చెందడానికి సహాయం చేస్తున్నాయి. ఇంకా విముక్తి కొరకు పోరాడుతున్న దేశాలుసహా ఈ దేశాల సహాయ సహకారం ఎంతో అవసరం.

మహాసభ చర్చనీయాంశాలలో ఇది రెండవది. అది నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలోను, వలస దేశాలలో మహిళా కార్మికులు ట్రేడ్‌యూనియన్ ఆందోళనకు యిచ్చే చేయూతగురించి వలస పరిపాలనను పూర్తిగా నిర్మూలించడం గురించి స్త్రీలకు పూర్తిహక్కుల సాధనగురించి కూడా చర్చిస్తారు.

ప్రపంచమహిళా కార్మికుల ప్రథమ మహాసభ 1956లో బుడాపెస్టులో జరిగింది. ఆ తరువాత ప్రపంచ మహిళా ఉద్యమంలో అనేక ముఖ్య పరిణామాలు జరిగాయి.

శ్రామిక మహిళల స్థితిగతులను తెలుసుకొనడానికి ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య ఒక ప్రశ్నావళిని పంపింది.

మీ దేశంలో సమాన పనికి సమానవేతనం అమలు జరిపే చట్టం ఉందా?

ఈ సూత్రం అమలు జరుగుతోందా?

ప్రసూతి సెలవులు ఉన్నాయా?

ప్రసూతి సెలవులు ఉన్నాయా? స్త్రీల ఉద్యోగ విరమణ వయస్సు ఎంత?

శ్రామిక మహిళల పరిస్థితులను బాగుచేయడానికి ట్రేడ్ యూనియన్లు చేస్తున్న ఆందోళన ఏమిటి?

ప్రతీ శ్రామికమహిళకు ఇవన్నీ ముఖ్యమైన విషయాలు, ఇవన్నీ బుఖారెస్టు మహాసభలో ఇప్పుడు చర్చిస్తున్నారు.

నూతన వైవాహిక చట్టం

నూతన ఆర్థిక సంబంధాలు, ఆస్తిపట్ల నూతన దృక్పథం - యిది వ్యక్తి జీవితంలోనూ, కుటుంబంలోనూ పెద్ద మార్పులు తీసుకురాక తప్పదు. అంటే కుటుంబ ప్రాముఖ్యత తగ్గిపోతుందనికాదు. దాని సాంఘిక ప్రాధాన్యత ఎక్కువై జీవితానికి ఆసందాయక మవుతుంది.

సామ్యవాద సమాజంలో వివాహంవల్ల రెండు కుటుంబాల ఆస్తి ఏకంకావడంగాని, పేదవాడైన వరునకు ఆస్తి లభ్యంకావడంగానీ జరగదు. అది తల్లిదండ్రులు ఏదోవిధంగా తమ ఆడపిల్లలను వదిలించుకునేందుకు ఒక సాధనంకాదు. వివాహం యువతీ, యువకుల మధ్య స్వచ్ఛందమైన బంధం. అది యిద్దరికీ సమానమైన హక్కులతో కూడి వుంటుంది, వారికి సమాజం పట్ల, ముఖ్యంగా పిల్లలను పెంచడం విషయంలో కొన్ని బాధ్యత లున్నాయి.

చెకోస్లొవేకియాలో 1949 లో మొట్టమొదటి సామ్యవాదకుటుంబచట్టం చేయబడింది. ఈచట్టం భార్యా భర్తలకు సమానహోదానిచ్చి, కుటుంబ వ్యవహారాలన్నీ పరస్పరంగీకారంతో పరిష్కరింపబడాలనీ, తమ సమస్తి ఆస్తిమీద ఉభయులకూ, సమానంగా హక్కున్నదనీ, తమ బిడ్డలపట్ల సమానమైన అధికారమూ, బాధ్యతా వున్నాయనీ తెలిపి స్త్రీలకు రక్షణ కల్పించింది. భార్యాభర్తల మధ్య కార్యక్షేత్రంగా వైరుధ్యం ఏర్పడితే, బిడ్డల శ్రేయస్సుకు హాని కలగని పక్షంలో విడాకులకు అవకాశమిచ్చిందా చట్టం.

ఈ చట్టం చేయబడి 14 ఏళ్ళు గడిచాయి. స్త్రీలకు పురుషులతో సమానమైన హోదా బాగా స్థిరపడింది. పిల్లల విషయంలో అనేక బాధ్యతలను తల్లిదండ్రుల మీద నుండి తొలగించి సమాజమే వాటిని స్వీకరించింది. ఈ నాడు దేశంలో ఉద్యోగులలో స్త్రీలు 44 శాతమున్నారు. శిశుపోషణాలయాలు, స్కూలు క్లబ్బులు, మొదలయినవాటివల్ల స్త్రీలకు మామూలు పనులు చాలవరకు తగ్గాయి. కుటుంబానికి అంటెన్నులు, ఉచిత పాఠ్య గ్రంథాలు వీటివల్ల ఆర్థికభారం చాల వరకు తొలగిపోయింది.

బాలలకు విద్యాబుద్ధులు గరిపి పెద్దవాళ్ళను చెయ్యాలనే లక్ష్యంతో సమాజం యీ సౌకర్యాలన్నింటిని సమకూర్చింది. ఈ ఆశయం అనేక సామాజిక సమిష్టిసంస్థలద్వారా వ్యక్తమయింది.

ఈ మార్పులన్నీ చెకోస్లొవాక్ జాతీయసభ గత సంవత్సరాంతంలో చేసిన కొత్తకుటుంబ చట్టంలో ప్రతిబింబితమయ్యాయి. ఈ చట్టం ఈనాడు ఏప్రిల్ 1 వ తేదీ నుండి అమలులోకి వస్తుంది.

బాలలను పెంచడంలో కుటుంబానికే నిర్ణయాత్మకమైన పాత్ర అని యీ చట్టం ఉద్ఘాటిస్తూంది. బాలలపట్ల తమకుగల బాధ్యతలో ఒకభాగంగా తల్లిదండ్రులు పాఠశాలలోనూ, యితర సంస్థలలోనూ సహకరించాలి. ఈ విషయంలో సాంఘిక సంస్థలపాత్ర, జాతీయ కమిటీల అధికారాలా స్పష్టంగా నిర్వచించబడ్డాయి.

బాలలరక్షణ విషయంలో యిద్దరకు న్యాయస్థానాలకుగల కొన్ని అధికారాలు యీ జాతీయ కమిటీలకు యివ్వబడ్డాయి. తన్నుని సరి అయినదేనా విడాకులు, కుటుంబవ్యవస్థ అత్యంత ముఖ్యం గాబట్టి ప్రభుత్వ సంస్థలు, సాంఘిక సంస్థలు వివాహబంధాన్ని పటుతరం చేయడానికి దోహదం చేయాలి.

కొత్తచట్టం ప్రకారం, విడాకులవిషయంలో అంచుగల కారణాలను క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలి. పిల్లలను పెంచే బాధ్యత తల్లితండ్రులలో ఎవరికి అప్పగించాలో కోర్టువారే నిర్ణయిస్తారు, కాని మొత్తంమీద ఉభయులూ వారి పిల్లల సహవాసాన్ని మరింత స్థిరపరుస్తూంది.

సెలవకానికయ్యే ఖర్చు భరించవలసి వుంటుంది.

భార్యాభర్తలలో ఏదార్కారైనా విడాకులకు దరఖాస్తు పెట్టకోవచ్చును, అందులో ఏ దర్కారైనా తన్ను తాను దోషియనుకోలేనప్పుడు మనోవర్తి కోరవచ్చును.

ఈ కొత్త చట్టం అనేక విధాల భార్యాభర్తల సహవాసత్వాన్ని మరింత స్థిరపరుస్తూంది.

రవీంద్రనాథ టాగోర్

అలెగ్జాండర్ గ్నాట్యుక్ - డానిల్‌చెక్ అనేక సంవత్సరాలుగా టాగోర్ విడిచిపోయిన అమూల్య సారస్వత సంపదను గురించి అధ్యయనం చేస్తున్నారు. ఆయన తన 16 వ ఏటనే రవీంద్రుని నవల "గోరా"కు రష్యన్ అనువాదాన్ని చదివారు, మాస్కోలోని ప్రాచ్య విజ్ఞాన సంస్థలోని భారతీయ శాఖలో విద్యార్థిగా వుంటూ ఆయన బెంగాలీ భాషను, సారస్వతాన్ని గూర్చి ప్రత్యేక పరిశోధన చేశారు. పట్టభద్రుడైన తరువాత విదేశ సంబంధాల సంస్థలో బెంగాలీ భాషను నేర్పడానికి ఆయన నియోగింపబడ్డారు.

అక్కడ ఉద్యోగం చేస్తూనే ఆయన మహాకవి టాగోర్ జీవితాన్ని గురించి ఉత్సాహంతో పరిశోధన చేశారు. 1955 లో ప్రచురింపబడిన టాగోర్ రచనల రష్యన్ అనువాద సంపుటికి ఈయన ఉపోద్ఘాతం రాశారు. "గోరా" నవల కొత్త ముద్రణకు కూడా పరిచయ వాక్యాలు రాశారు. టాగోర్ రచించిన అనేక కథలు వ్యాసాలు, రష్యన్ భాషలోకి అనువదించారు.

గ్నాట్యుక్ - డానిల్‌చెక్ 1956 లో భారత దేశాన్ని సందర్శించారు. అప్పుడు ఆగ్రాలో జరిగిన భారత రచయితల మహాసభలో పాల్గొన్నారు. సోవియట్ యూనియన్‌లో బెంగాలీ సారస్వతంపైన, టాగోర్ రచనలపైన జరుగుతూన్న అధ్యయనాన్నిగురించి బెంగాలీ భాషలో ఆయనఒక వ్యాసాన్ని ఆ మహాసభలో చదివారు.

భారత దేశానికి తన రాకను గురించి ఆయన ఇలా అన్నారు.

"నేను భారత దేశంలోవున్నప్పుడు,

శ్రీ ఎ. బెల్‌స్కీ

హుమాయూన్ ఎబీ, కృష్ణకృప పాలిని, దేవేష్‌దాస్ మొదలైన ప్రముఖ వ్యక్తులను, రచయితలను కలుసుకున్నాను. వారితో నేను జరిపిన సంభాషణలు, మహాకవి టాగోర్ రచనలపై నేను చేస్తున్న పరిశోధనకు ఎంతో ఉపకరించే సహకారాన్ని నాకుఅందజేశాయి."

ఆయన భారత దేశానికి రావడంవల్ల టాగోర్ రచించిన అనేక గ్రంథాలను, టాగోర్ గురించిన అనేక బెంగాలీ, ఇంగ్లీషు రచనలను నేకరించడానికి అవకాశం కలిగింది. ప్రభాత్ కుమార్ ముఖోపాధ్యాయ రచనలు, సుకుమారసేన్ రచించిన "బెంగాలీ సారస్వత చరిత్ర"లో మూడవ భాగము, ప్రమథ్‌నాథ్ బిసి రచనలు, ఇళాచన్స్ రచించిన గ్రంథమూ ఆయనకు ఎక్కువ తోడ్పడ్డాయి.

స్వదేశానికి తిరిగి వెళ్ళిన తరువాత డానిల్ చెక్, తాను భారత దేశంలో సేకరించిన గ్రంథాల అధ్యయనానికి పూనుకున్నాడు. టాగోర్ యొక్కరాజకీయ, తత్వశాస్త్రీయ భావాలకు సంబంధించిన సమస్యలను అర్థంచేసుకోడంలో, ప్రముఖ భారతీయ ఆర్థికశాస్త్రవేత్త, టాగోర్‌కు సన్నిహిత స్నేహితుడయిన ప్రొఫెసర్ ప్రశాంత మహాలనోబిస్ నుండి డానిల్‌చెక్ చాల సహాయాన్ని పొందారు.

ఆ సందర్భంలో డానిల్‌చెక్ ఇలా అన్నారు: "ప్రొఫెసర్ మహాలనోబిస్, సోవియట్ యూనియన్‌లో నున్నప్పుడు- ఎన్నో పనులలోమునిగి వున్నా కూడ నాతో చర్చించడానికి అవకాశాన్ని కలుగజేసుకునేవారు. మా సహవాసాలు నాకెన్నో కొత్త విషయాలను, కొత్త భావాలను అందజేశాయి. దానికి నేను వారికి సర్వదా కృతజ్ఞుడనై వుంటాను."

టాగోర్ జీవిత చరిత్రను గురించి, ఆయన రచనలను గురించి, ఎంతో ఓపికతోను, దీర్ఘకాలము డానిల్ చెక్‌చేసిన పరిశోధనల ఫలితంగా అనేక గ్రంథాలు, వ్యాసాలు వెలువడ్డాయి. వాటిలో ముఖ్యమైనవి, "రవీంద్రనాథ టాగోర్" అనే శీర్షికతో వెలువడిన విమర్శనాత్మకమైన వ్యాసం. అది టాగోర్ జీవిత చరిత్రను గురించిన వ్యాసం. టాగోర్ రచనల నన్నిటిని సేకరించి 12 సంపుటాలుగా ప్రచురించిన కొత్త సోవియట్ సంపుటికి పై వ్యాసం ఉపోద్ఘాతంగా ప్రాయబడింది. టాగోర్ రచనలలో నున్న వాస్తవిక వర్ణనపై అది ఒక ప్రత్యేక పరిశీలన. భారతీయ మహాకవి టాగోర్ జీవితంపైన, రచనలపైన డానిల్‌చెక్ గావించిన పరిశోధనలకు గాను ఇటీవలనే ఆయనకు భాషా తత్వశాస్త్రంలో పట్టా ప్రసాదింపబడింది.

డానిల్‌చెక్ రచనలపై జరిగిన చర్చలలో భారతీయ భాషల నభ్యసించే సోవియట్ విద్యార్థులు, విమర్శకులు చాలామంది పాల్గొన్నారు. వారిలో ప్రొఫెసర్ ఎ. డయకోవ్ ఇలాఅన్నారు:

"పర్యింపబడిన రచనలలో చాల విలువైనవి. సరియైనవి అయినవి ఏమిటంటే, టాగోర్ తన జీవితకాలమంతా కూడా మానవుని గురించి, మానవునిగా జీవించడంలో పూడే ఆనందాన్ని గురించి, మానవుల మధ్యనుండవలసిన మైత్రిని గురించి, సమానత్వాన్ని గురించి, సోదరభావాన్ని గురించి రచించుకొనే పున్నదనే విషయానికి ఇచ్చినటువంటి ప్రాముఖ్యత."

సమిష్టి కుటుంబాలలో స్త్రీలుపడే అవస్థలు

"ప్రతిపంది కల కుటుంబం - పిల్లలు ఏ లోటూ వుండదు" అని ఒకనాడు ఆడపిల్లల తలిదండ్రులు పెళ్ళి చేసేముందు కుటుంబసంఖ్య ఎక్కువ విలువగాచూసేవారు. కాని ఆ రోజులు మారిపోయాయి. "పిల్లవాడు హాయిగా పట్నంలో ఉద్యోగం చేసుకుంటున్నాడు. ఒకరి జోలీ - సొంటీ ఉండదు. పిల్లది - పిల్లవాడూ హాయిగా ఎవరి బాదరబందీలేకుండా ఉంటారు" అని ఈనాడు పిల్లనిచ్చే తల్లిదండ్రులు చూస్తున్నారు.

కాలక్రమేణా సమిష్టి కుటుంబాలు-అంటే అత్తా, మామా, బావలు, మరదులు, తోటికోడళ్ళు అందరూ కలిసి ఉండే కుటుంబ పద్ధతి మారిపోతూంది. చాలావరకు మారిపోయింది.

నాల్గయిదు తరాలుగా గ్రామీణ ఆర్థిక జీవితం అతివేగంగా మార్పు చెందుతూ వచ్చింది. ఆస్థి పంపకాలు త్వరత్వరగా జరుగుతున్నాయి. పూర్వం తాతలనుండి మనుమలవరకు కుటుంబాలు సమిష్టిగా ఆస్థిని విభజించుకోకుండా ఉండేవి. ఇప్పుడు తండ్రి జీవించి ఉండగానే కొడుకులు పెద్దవాళ్ళయి వారి కుటుంబాలుగానే వేరుపడి పోతున్నారు. వ్యక్తికుటుంబ విధానమే ఎక్కువగా అభిలషించబడుతున్నారు.

ఇది కాలంతో బాటు జరిగే పరిణామం. ఇందులో అసహజ మేమీ లేదు. ఆనకట్టలు, కాలువలు రావడం భూమి విలువ, పంటలవిలువ పెరుగడమేగాక ఆధునిక వ్యవసాయ పద్ధతులు వాణిజ్య పంటలు వ్యవసాయాలలో యంత్రాలు రావడంతో వ్యవసాయంలో మానవ శ్రమ అవసరం క్రమంగా తగ్గిపోతూంది.

పూర్వం వ్యవసాయం జరగాలంటే పది మంది బలగం కావాల్సి ఉండేది. పదిమంది పదివనులు నిర్వహించేవారు. అదునూ పదునూబట్టి సమిష్టి శ్రమచేసేవారు అందుచే పదిమంది గల కుటుంబం అయితే ఆ కుటుంబం, ఆ కమతం చాలా ఫలవంతంగా పంటలు పండించడానికి వీలయ్యేది.

ఆనకట్టలు, కాలువలు రావడంతోనే దెల్లా ప్రాంతాలలో వ్యవసాయానికి, పంటలకు గ్యారంటీ ఏర్పడింది. సారవంతమైన భూములు గలప్రాంతాలలో సాంఘిక జీవితంలో, కుటుంబ జీవితంలో ఇది పెద్ద మార్పు తీసుకువచ్చింది. మెట్టప్రాంతాల్లో పంటలు వర్షాలమీద ఆధారపడి పండితే పండేవి, లేకపోతే లేవు. కరువులు కాటకాలు సామాన్య విషయాలు. అందుచేత ఆడపిల్లను యివ్వాలంటే పదిమందిగల కుటుంబాన్ని వెదికేవారు, పదిమంది ఉంటే ఒక మనిషి అదనం అయినా తింటికి ఏదోవిధంగా జరిగిపోయేది. లోటు ఉండేదికాదు.

పదిమందీ నివసించడానికి పెద్దపెద్ద యిళ్ళు నిర్మించుకునేవారు ఇప్పటికీ గ్రామ సీమలలో పూర్వకాలం నిర్మించిన మందిరాలు లోగిళ్ళు చూస్తే కనీసం అరడజను కుటుంబాలు ఒకే కప్పు క్రింద జీవనం చేసినదానికి చిహ్నంగా కనుపిస్తాయి.

అంటే వ్యవసాయ విధానాలలో మార్పులు వస్తున్నకొలదీ వ్యవసాయ జీవితం అనుసరించుకున్న కుటుంబ విధానం మారిపోతూ వచ్చింది. 'జాయంటు' కుటుంబాలు త్వరత్వరగా వ్యష్టి కుటుంబాలుగా మారిపోతూ వచ్చాయి.

అయితే ఇందుకు మరికొన్ని కారణాలు కూడా లేక పోలేదు. గ్రామసీమలనుండి పట్టణాలకు తరలిపోవడం అనేకవిధాలుగా అనేకరూపాలుగా సాగిపోయింది. చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాలు పనిపాటలు నిమిత్తంకుటుంబాలకు కుటుంబాలు పల్లెటూళ్ళ నుండి వెళ్ళిపోతూ వచ్చాయి. అందునేతనే గత రెండు మూడు దశాబ్దాలుగా ఆంధ్రదేశంలో పట్టణాల సంఖ్య, పట్టణాలలో జనభాసంఖ్య విపరీతంగా పెరిగిపోయింది.

ఇది ఒక రకంగా 1928-30 సంవత్సరాలలో వచ్చిన ఆర్థికమాంద్యం రోజులనుండి అనగా ధాన్యం ధరలు విపరీతంగా పడిపోయి, రైతాంగం దివాలాతీసి, భూములు అమ్మివేసుకొన్న రోజులతో ప్రారంభమైంది. భూములు కోల్పోయిన వ్యవసాయదారులు అటు వ్యవసాయ కార్మికులుగానో, లేదా పట్టణాలకుపోయి ఫ్యాక్టరీ కార్మికులుగానో, చిన్న చిన్న వృత్తులు చేసుకొనేవారుగానో మారిపోయారు.

భూములుగలిగి వ్యవసాయం, కౌలుకక్రమ చేయకుండా ఉన్న కులాలు ఆ భూములు హరించిపోవడంతో పట్టణవాసాలలో మధ్యతరగతి ప్రజలుగా, మేధావివర్గంగా పరివర్తన చెందారు.

పదిమంది శ్రమశక్తి కేంద్రీకరించవలసిన వ్యవసాయ జీవిత విధానం ఎప్పుడైతే మారిపోయిందో అప్పటినుండి ఈ జాయింటు కుటుంబ విధానయొక్క అవసరం తీరిపోయింది. పై పెచ్చు అ విధంగా ఉండటం నష్టదాయకంగా కూడా తయారైంది.

తండ్రి పెట్టేది భూమి కాకుండాపోయినపుడు, ఎవరికి వారు వేర్వేరు వృత్తుల ద్వారా, పనుల ద్వారా, ఉద్యోగాల ద్వారా కుటుంబాలు పోషించుకుంటున్నప్పుడు సమిష్టిగా ఉండవలసిన భౌతిక అవసరం ఏమిటి? పై పెచ్చు అది ఆ కుటుంబానికి ఒక గుదిబండగా కూడా అవుతుంది.

కుటుంబ యజమానిగా తండ్రి, అందరి కొడుకులు, వారి వారి కుటుంబాల సంరక్షణ బాధ్యత, వారి వారి అవసరాలను చూసే బాధ్యత వహించేవారు. లేదా తండ్రి లేకపోతే, గతిస్తే, జ్యేష్ఠుడైనవుడు ఆ బాధ్యత వహించేవాడు. అన్నకు ఏ లోటూ ఇంతలోటు లేకుండా తిండి, బట్ట, నివాస సౌకర్యం, వివాహాలు, శుభకార్యాలు - జరిగేవి.

కాని యీనాడు చదువులు, ఆధునిక జీవితావసరాలైన రకరకాల దుస్తులు, అలంకరణ సామగ్రులు, సినిమాలు, విహారాలు, ప్రయాణాలు మొదలయిన అవసరాలు అనేకం పెరిగాయి. అయా కుటుంబాల ప్రత్యేక అవసరాలంటూ ఏర్పడ్డాయి.

ఒక కుటుంబానికి పిల్లలు ఎక్కువ, మరొకరికి తక్కువ. ఒకరి సంతానానికి చదువులు, మరొకరి సంతానానికి అనారోగ్యము; ఇలా రకరకాలుగా వారివారి ప్రత్యేక అవసరాలు ఉండటం సహజం.

ఇటువంటి స్థితిలో సమిష్టి కుటుంబాలుగా కొనసాగడం అభివృద్ధికి ఆటంకంగా పరిణమించడంలో ఆశ్చర్యం లేదు. ఆ కారణం వలననే ఈ సమిష్టి కుటుంబ జీవనాన్ని ఎవరూ అభిలషించడంలేదు.

అయితే ఇటువంటి కుటుంబాలు ఈనాటికీ ఇంకా లేకపోలేదు. పాత సహజ విధానానికి చిహ్నాలుగా, శిథిలావస్థలు మారు రూపాలుగా ఇవి నడుస్తున్నాయి.

కుటుంబ నిర్వహణ బాధ్యత, సంపాదన బాధ్యతకల పురుషుల సంగతి ఎలావున్నా గృహిణులుగావున్న స్త్రీలజీవితాలు ఈజాయంటు కుటుంబాలలో అనేక అవస్థలకు, యిబ్బందులకు లోనవుతున్నాయి.

ఇష్టం, వాకిష్టం కేటాయింపుగా ఉండకపోవడం వలన పరిశుభ్రంగా ఉంచుకొనడంలో ఎవరికీ శ్రద్ధ వుండదు. పిల్లలు ఆటూ, ఇటూమసలడంతో చికాకులు, తగవులుప్రారంభమవుతాయి. కేటాయింపుగా లేకపోవడంవలన తమ భాగం రాదు భద్రపరచుకోడానికిగాని, మరమ్మతులు చేయించుకోడానికి గాని, స్వేచ్ఛగా యిల్లు వదలి ఎక్కడికైనా వెళ్ళటానికిగాని వీలవదు.

దొడ్లు, వీధిపైపు స్థలాలు ఎవరిని వారికి లేకపోవడంతో మొక్కలు, పాదులు, వగైరా లన్నిటి దగ్గర వివాదాలే. భూమి, పుత్రా, గొడ్లు, గోదా, పనిమనుషులు ఉమ్మడిగాఉంటే అక్కడకూడా నిత్యం తగవులకు ఆస్కారం ఉంది.

పరస్పర సహకారం, సద్భావం పోయి నిత్యం కీచులాటలతో రణగొణ ధ్వనులతో అశాంతి నిలయంగా అట్టి కుటుంబాలు తయారవుతున్నాయి.

స్త్రీలు ఈ కోపతాపాలను తమ పిల్లలమీద చూపడం వారికి సరియైన అలవాట్లు, క్రమశిక్షణ నేర్పడానికి బదులు ఈ కలహాలతోనే మగ్గిపోవడంజరుగుతుంది. ఇంతటితోనేఆగదు, ఈ తగవులు మగవారికి కూడా వ్యాపిస్తాయి. అన్నదమ్ములు అన్నదమ్ములవలె కాక వారిలో వైరుధ్యం, కాపేషాలు పెరుగుతాయి.

తమ భర్తలు అసమర్థులవడం వలననే తమ కుటుంబ వ్యవహారాలు ఇంత అధ్వాన్నంగా ఉన్నాయనిఎ వరికివారు అనుకోవడం తమ యింటి విషయాలు యిరుగు పొరుగు వారికి వెల్లడించుకొని చులకన అయిపోవడం సర్వసామాన్యం. "నా మగడు వెర్రిబాగులవాడంటే నా మగడు" అని ఒకరికొకరు పోటీపడి భర్తలను వెర్రిబాగులవాడుగా "తయారు చేసుకొని" ఆత్మసంతృప్తిచెందే స్థితికి ఇట్టి కుటుంబాలలో స్త్రీలు వస్తారు.

చదువు - సంధ్యలు, ప్రసూతి జ్ఞానం ఉన్నప్పటికీ సంకుచిత స్వార్థదృష్టి. అనహనం, ఈర్ష్యా, ద్వేషాలు వీరిలో పెచ్చు పెరిగి అంతవరకు వీరిలో ఉన్న సద్గుణాలు కూడా మచుగున పడిపోతాయి. ఒకరి నొకరు నొప్పించడానికి ప్రయత్నించుతారుగాని ఒప్పించడానికి చూడరు. కాలక్రమేణా ఇందులో గడసరులు, పొంపెత్తు రాయుళ్ళు, సోపవాయి లేనివారు రూపొందుతారు.

సమిష్టి కుటుంబాలలో భర్తే ఆ స్వతంత్రులవడం వలన భార్య మరింత అస్వతంత్రవడం, తెల్లవారి లేచింది మొదలు రాత్రి వరకు నిత్యాకృత్యాల్లో తమ్ము తాము నిందించుకుంటూ, ఎవటివారిని నిందించుకూ కాలం గడపడంవలన వారిలో మృదు భాషణ, సరళ స్వభావం, ఆహ్లాదకర వాతావరణం మృగ్యమవుతున్నాయి. తమ కుటుంబ జీవితాలను నరక ప్రాయంగా జేసుకోడమే గాక తమ బిడ్డల భవిష్యత్తును కూడా పాడుచేసుకునే స్థితి ఏర్పడుతూంది.

చివరకు వృద్ధులైన అత్తమామలను ఆదరించి, వారి సంరక్షణచేసే విషయంలో కూడా ఎవరూ బాధ్యతవహించక, కేవలం ఆస్తిపాస్తుల మీద, మమతలే ప్రధానమై, అసలు మనుషుల మీద మమ కారాలు తగ్గిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

అందుచే సమిష్టి కుటుంబాలు ఎప్పుడైతే తమ స్వేచ్ఛకు, అభివృద్ధికి ఆటంకంగా ఉంటున్నాయని అందులో ఏ ఒక్కరు భావించినప్పటికీ అట్టికుటుంబాలు తయారవుతున్నాయి.

ఈ కోపతాపాలను తమ పిల్లలమీద చూపడం వారికి సరియైన అలవాట్లు, క్రమశిక్షణ నేర్పడానికి బదులు ఈ కలహాలతోనే మగ్గిపోవడంజరుగుతుంది. ఇంతటితోనేఆగదు, ఈ తగవులు మగవారికి కూడా వ్యాపిస్తాయి. అన్నదమ్ములు అన్నదమ్ములవలె కాక వారిలో స్పర్ధలు, కాపేషాలు పెరుగుతాయి.

తమ భర్తలు అసమర్థులవడం వలననే తమ కుటుంబ వ్యవహారాలు ఇంత అధ్వాన్నంగా ఉన్నాయనిఎ వరికివారు అనుకోవడం తమ యింటి విషయాలు యిరుగు పొరుగు వారికి వెల్లడించుకొని చులకన అయిపోవడం సర్వసామాన్యం. "నా మగడు వెర్రిబాగులవాడంటే నా మగడు" అని ఒకరికొకరు పోటీపడి భర్తలను వెర్రిబాగులవాడుగా "తయారు చేసుకొని" ఆత్మసంతృప్తిచెందే స్థితికి ఇట్టి కుటుంబాలలో స్త్రీలు వస్తారు.

చదువు - సంధ్యలు, ప్రసూతి జ్ఞానం ఉన్నప్పటికీ సంకుచిత స్వార్థదృష్టి. అసహనం, ఈర్ష్యా, ద్వేషాలు వీరిలో పెచ్చు పెరిగి అంతవరకు వీరిలో ఉన్న సద్గుణాలు కూడా మచుగున పడిపోతాయి. ఒకరి నొకరు నొప్పించడానికి ప్రయత్నించుతారుగాని ఒప్పించడానికి చూడరు. కాలక్రమేణా ఇందులో గడసరులు, పొంపెత్తు రాయుళ్ళు, సోపవాయి లేనివారు రూపొందుతారు.

సమిష్టి కుటుంబాలలో భర్తే ఆ స్వతంత్రులవడం వలన భార్య మరింత అస్వతంత్రవడం, తెల్లవారి లేచింది మొదలు రాత్రి వరకు నిత్యాకృత్యాల్లో తమ్ము తాము నిందించుకుంటూ, ఎవటివారిని నిందించుకూ కాలం గడపడంవలన వారిలో మృదు భాషణ, సరళ స్వభావం, ఆహ్లాదకర వాతావరణం మృగ్యమవుతున్నాయి. తమ కుటుంబ

రేడియో

బుధవారం, మే 13
శక 1886 వైశాఖ 23

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-40 అం. వ; 6-45 హై. రిలే; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వ; 7-15 ప్రసార విశేషాలు; 7-20 వటారంగం; 7-30 వయొలిన్; 8-00 అం. వ; 8-15 హై. రిలే; 8-30 హై. వలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 హై. వలె; 1-30 గానమువ; 1-40 హిం. వ; 1-50 తె. వ; 2-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వ; 6-15 నేటి విశేషం; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వ; 7-15 గ్రామస్థులకు; 7-30 పుస్తక సమీక్ష; 7-40 విరామ సంగీతం; 7-45 ఫిల్మ్ సంగీతం; 8-00 నాటిక మరిలే; 8-30 ధ. రిలే; 8-45 వాద్యసంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వ; 9-15 ఆంగ్లమున; 9-25 మణిమాల; 9-30 ధ. రిలే; 9-40 లలితసంగీతం; 10-00 వయొలిన్; 10-30 ఆం. వ; 10-35 సమాప్తి - జనగణమన.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వ; 6-45 భక్తిరంజని: సంస్కృత భాగవతంనుండి గోపికా గీతాలు; 6-55 కర్మయోగం; 7-00 తె. వ; 7-15 సంకీర్తన; 7-30 వీణ; 7-45 సితార్ 8-00 అం. వ; 8-15 బృందగానం; 8-30 వి. అర్. ధనం; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 వి. రిలే; 1-00 మహిళా మజలిస్; 1-30 సితార్; 1-40 హిం. వ; 1-50 తె. వ; 2-00 హై. బి. వలె; 2-10 ఉ. వ; 2-20 హై. బి. వలె; 2-30 సమాప్తి.

6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వ; 6-15 ప్రస్తుతాంశం; 6-20 కన్నడ శ్రోతలకు; 7-00 తె. వ; 7-15 అదాన్-ప్రదాన్ (హిందీ ప్రసంగం); 7-30 హై. బి. వలె; 8-00 మ. రిలే; 8-30 ధ. రిలే; 8-45 సితార్ 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వ; 9-15 ఉ. వ; 9-30 ధ. రిలే; 9-45 సంగీత రూపకం (ఉర్దూ); 10-15 సితార్ 10-30 అం. వ; 10-35 సమాప్తి - జనగణమన.

హైదరాబాద్ - బి

కడప
252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం
322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై. ఎ. వలె; 7-45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై.)
8-00 హై. ఎ. వలె; 9-30 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె; 2.00 యస్. వెంకట్రావు వీణ; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వ; 7-15 గ్రామస్థులకు; 7-30 వాద్యగోష్ఠి; 8-00 హై. ఎ. వలె; 8-45 వయొలిన్ యుగళం; 8-55 హై. ఎ. వలె; 9-15 ఆంగ్లమున; 9-25 విరామ సంగీతం; 9-30 హై. ఎ. వలె; 9-45 వి. అర్. ధనం; 10-30 హై. బి. వలె; 10-35 సమాప్తి-జనగణమన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వ; 6-45 మంగళ గానం; 7-00 తె. వ; 7-15 వాద్యగోష్ఠి; 7-30 మ. ఎ. వలె; 8-00 అం. వ; 8-15 సమాప్తి.

41.90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 12-30 సమాప్తి.

1-00 కదంబం; 1-15 వాద్యగోష్ఠి; 1-30 అం. వ; 1.40 గీతమంజరి; 1-50 తె. వ; 2-00 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వ; 6-05 మ. ఎ. వలె; 6-20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు; (ఆంగ్లం). 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 తమిళ నాటిక; 6-50 కదంబం; 7-00 తె. వ; 7-15 చిత్రగానం; 7-30 కె. ఎస్. వెంకటరామన్; 7-45 రచయిత స్వేచ్ఛ: పి. ఆంజనేయ శాస్త్రి ప్రసంగం; 7-55 శ్రోతల పరిచయం; 8-00 మృత్యుముఖం (నాటిక) రచన: పి. సత్యనారాయణమూర్తి; 8-30 కె. ఎస్. వెంకటరామన్; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వ; 9-15 ఆంగ్లప్రసంగం; 9-30 ధ. రిలే; 9-45 పాశ్చాత్యసంగీత.; 10-35 సమాప్తి - జనగణమన.

రేడియోటెక్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 14 వ వార్షికోత్సవం శ్రీ వెంకటేశ్వర పశ్వైద్యశాల ఆవరణలో జరిగింది. డా॥ పి. శ్రీనివాసరావు ముఖ్యఅతిథి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్.పి. చంపతి వారికి నివేదిక చదివారు. పాఠశాల బాలికల సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

కృషితో నాస్తి దుర్భిక్షం

ఆంధ్రకర్షకలోకమునకు వ్యవసాయవిజ్ఞానం

రైతులకు మేనెల సూచనలు

మే నెలలో వ్యవసాయదారులు రాబోయే తొలకరికి కావలసిన ఏర్పాట్లుచేసుకోవాలి. అందుచేత వ్యవసాయదారులు కిందిపనులతో నిండిన నెల. తియ్యని మామిడి పండ్లతో, మందే ఎండలతో, తాటి ముంజలతో, కొబ్బరి బొండాలతో, పల్లెపూలతో, ఉయ్యాలలతో, మెరుపులతో మనోహరమైన నెల మే.

రాబోయే వర్షాకాలంలో పురోగే వర్షాలకు సారవంతమైన మట్టి, చేనునలువైపూ కొట్టుకొని పోకుండా జాగ్రతపడాలి. అందుచేత వర్షాలు పడటానికి ముందుగానే గట్లు సరిచేసుకోవాలి. ఆ విధంగా ముందుగానే జాగ్రతపడితే భూమిలో వుండే సారము కొట్టుకొని పోకుండా మంచి పంటలు పండుతాయి. చేనుకి గట్లు అంత ముఖ్యమన్నమాట, అందుచేతనే "ఇంటికి గట్టు, చేనుకి గట్టు" అనే నానుడి వచ్చింది.

ఆకుమళ్లు

ఇది ఆకుమళ్ళకాలం, ఆకుమళ్ళు చక్కగా వుంటే పంటకూడా బాగావుంటుంది. పుడిని తయారు చేసేటప్పుడు మడి వెడల్పు తక్కువగాను, పొడవు ఎక్కువగాను వుంటే రెండు వైపులనుండీ చేతులకి నారు అందువాటులో వుండి మడిలో నుంచి సులభముగా కలుపు తీయడానికి వీలుగా వుంటుంది. మడి ఏవుగా పెరగడానికి ఎరువుల పెంటనుగాని, కంపోస్టు ఎరువునుగాని ఉపయోగించవచ్చును. కర్రల బూడిదను కాల్చిన ఊక బూడిదను కూడా వేయ వచ్చును. అయితే, దీనిని ఉపయోగించే దప్పుడు మట్టితో పూర్తిగా కలిపి పోయేటట్లు చూడాలి.

అమోనియం సల్ఫేటు, యూరియావంటి నత్రజని ఎరువులనుండి పూర్తిలాభాన్ని పొందాలంటే వాటిని ఎప్పుడు ఉపయోగించాలి? ఊడుపుకి నాలుగు రోజులముందు తడిమీద ఈ ఎరువులను వేసి దమ్ముచేసినట్లయితే ఎంతో లాభం వుంటుందని కటక్‌లోని కేంద్ర పరిశోధనా సంస్థవారు చేసిన పరిశోధనల ద్వారా తెలిసింది. టి - 1242 అనే దీర్ఘకాలిక వరి వంగడాలతో చేసిన పరిశోధనవలన ఈ ఎరువులను ఊడుపుల సమయంలో కాక అంతకు నాలుగు రోజుల ముందు మొదటిసారి దమ్ముచేసినప్పుడు వేసినట్లయితే, నూటికి పదిహేనువంతులు ఎక్కువ పంట పండినట్లు తేలింది.

ఆకుమడికి ఉపయోగించే విత్తనాలు మేలిరకానికి చెందినవై, ఆరోగ్యవంతమై, బలిష్ఠమైనవిగా ఉండాలి. ఇలాంటి మంచి విత్తనాలను ఎంపిక చేసుకోడానికి ఉప్పునీటిలో విత్తనాలను పోయాలి. బరువయిన విత్తనాలు నీటి అడుగునకు చేరుతాయి. అలా కానివి తేలిపోతాయి. ఆ విధముగా నీటి అడుగునకు చేరిన విత్తనాలను నీడలో ఆరనిచ్చి, మడిలో పలుచగా చల్లాలి. మరీ పలుచనయితే కలుపు, గడ్డి పెరిగే ప్రమాదం వుంటుంది.

వరి విత్తనాలను చల్లడానికి ముందుగా ఒక విధమైన బొషధముతో గుచ్చిత్తి చల్లినట్లయితే అతరువాత వరినారుకు వచ్చే కొన్ని తెగుళ్ళు రాకుండా అరికట్టవచ్చును.

వరియాకు మచ్చతెగులు, చీకుతెగులు విత్తనాలద్వారానే వ్యాపిస్తాయి. అందుచేత ముందుగానే ఈ తెగుళ్ళు రాకుండా జాగ్రత్తపడవచ్చును. విగ్రోసాన్ జి. ఎస్. లేక పెరిసాన్ అనే బొషధాలతో పరిచిత్తనాలను ముందుగా శుద్ధిచేసి చల్లినట్లయితే పై తెగుళ్లు రాకుండా హెచ్చుపంటకు అవకాశం కలుగుతుంది.

ఆకుమళ్ళ తెగుళ్ళు

ఆకుమళ్ళకుద్దపుగుడు పట్టినట్లయితే అపుడుగలు ఆకులను తిని వేసి మోళ్ళనుమాత్రం మిగుల్చుతాయి. వగటివేళలల్లగాపుండేసమయంలోను, రాత్రివేళలా లద్దెపురుగులు లేత వరి మొక్కలను తినడం ప్రారంభిస్తాయి. సూర్యరశ్మి తగిలే సమయంలో ఈ పురుగులు భూమి పగుళ్ళలో దాగివుంటాయి. వీటికి ఎండ్రిన్ కాని, గమేక్సీన్ పొడరునుకాని చల్లాలి. ఆకుమళ్లకు పచ్చపురుగు పట్టినట్లయితేవరినారు ముసిగేటట్లు ఆకుమడినిండా నీరుపెట్టాలి. అప్పుడు ఈపచ్చపురుగులు నీటిపైన తేలిపోతాయి. అవిధముగా తేలిన పచ్చ పురుగులను ఆకుమడిలో ఒక మూలకు చేర్చి, వాటిని తీసి గోతిలోవేసి మట్టితో పూడ్చివేయాలి. అతరువాత ఆకుమడిలో గమేక్సీన్ చల్లాలి.

రాయలసీమ జిల్లాలలోని ఆకుమళ్ళలో 'ఆకుపాడే తెగులు' కనపడుతుంది. దీనికికారణమైన పురుగులు నల్లల్లా వుంటాయి. అవి ఆకులలోని ఆకుపచ్చ పదార్థాన్ని తినివేస్తాయి. మొక్క ఎర్రపడిపోయి, ఆకులు మాయమై పోతాయి. దీనికి బి. హెచ్. సి. 5% ఉపయోగించాలి, ఆకుమడి త్వరగా, ఏవుగా పెరిగి రావడానికి విత్తనాలను చల్లిన 15 రోజులకి అమోనియం సల్ఫేటును ఆకుమడిలో చల్లాలి. ఇది ఎకరానికి 50 పౌనులు చాలును.

వరి మొలకలు ఎర్రపాకగా వుండి, ఎదుగకుండా వుంటే ఎకరానికి మూడు లేక నాలుగు బస్తాల వంటన వేడుకనగ పిండిని కాని, ఆముదపు పిండినికాని వేయవచ్చును. ఆకుమడికి ఈ పిండిని చల్లం దరిసే దుండుగాని, నీరు పెట్టేముందుగాని వేయాలి. అయితే, వేరుశెనగపిండి, ఆముదపు పిండి వంటి వాటిని ఎక్కువగా కాకుండా తగుమాత్రంగానే వాడాలి. ఎక్కువగా వాడినట్లయితే దెత్తగా మొలకలు పీలగా, బాపలా తయారవుతాయి. అలాంటి వరినారు కొంచెం వ్యవధిలో ఊడ్చడానికి గాని, దూరం తీసుకు వెళ్ళడానికి గాని, పనికిరాదు.

ఆకు మళ్ళకు మంచి బలం చేయాలి, సారవంతమైన ఆకుమడిలో పెరిగిననారు పుష్కలమైన పంట నిస్తుంది.

ఆకు మళ్ళలోని నారు కనుపు కట్టకుండా తీసి ఊడ్చాలి. నారు తీసేముందు ఆకుమడికి పూటుగా నీరుపెట్టి, జాగ్రతగా ఆకుసులాగాలి. ఆ విధంగా లాగినతరువాత వరినారు వేళ్ళకు మట్టి లేకుండా నీటిలో ఊడించి కట్టలు కట్టాలి. ఇది ఊడుపుకి సిద్ధమైన వరి నారన్న మాట.

కొబ్బరి తోటలు

మే మొదటి రెండు వారాలలోనూ తెగుళ్ళు పట్టకుండా జాగ్రతకోసం బోర్డో మిశ్రమాన్ని కొబ్బరి చెట్లపైన చల్లడం మంచిది.

మే చివరి వారంలో ఋతుపవనాలవల్ల వర్షాలు పడతాయి. కనుక కొబ్బరితోటకు గట్లను సరిచేయడం, మధ్య కాలువలు చేయడం అవసరం, ఈ పని మే నెల మూడవ వారంలో కాని, నాల్గవవారం ప్రారంభంలో కాని పూర్తి కావాలి.

కొబ్బరితోటలలోనికి మట్టితోలడం, మందు కట్టడం, సేంద్రియపు పెరుపులను తోటలో వెడజల్లడం చేయాలి. ఈ నెలలో పచ్చిరొట్ట నిచ్చే విల్లిపెసర, జనుము, బొబ్బర్లు కొబ్బరి తోటలో వేయవచ్చును.

అల్లపు పంట

ఇది అల్లపు విత్తనాన్ని నాటే తరుణం. నత్రజని ఎరువులతోపాటు నున్నము, పొటాష్, భాస్వరపు పెరుపులను ఉపయోగించి తీరాలని ఇటీవలి పరిశోధనలవలన తేలింది. నున్నము వలన అల్లపుచేళ్ళకు పట్టే నల్లకుళ్లు తెగులును నిరోధించవచ్చునని తేలింది. ఈ ఎరువులను విడిగాకాకుండా పశువుల పెంటతోకాని, పచ్చి ఎరువులతోకాని కలిపి వాడాలి. నేల తేమగా వుంటేప్పుడు పుప్పొడి కట్టకుండా చీడపురుగులవలన అల్లం కుళ్ళిపోతుంది. అల్లపు విత్తనమునుంచే ఈ చీడ పుట్టుతుంది. అందుచేత విత్తనాన్ని నాటేముందే దానిని మెర్క్యురిక్ క్లోరైడ్‌తో సంస్కరించినట్లయితే ఈ చీడ పుట్టకుండా నిరోధించవచ్చును. ఈ పనికి తారుపూసిన కర్రతొట్టెలను ఉపయోగించాలి. 1200 వంతులకు ఒక వంతు చొప్పున ఈ మెర్క్యురిక్ క్లోరైడ్‌ను కలిపిన నీటిలో ఈ విత్తనపు దుంపలను ఒక టిన్నర గంటలసేపు ఉంచి, తీయాలి. ఇది విషపూరిత మయిన నీరు అవడంచేత దీనిని పశువులు కాని, మనుష్యులుకాని త్రాగకుండా జాగ్రతపడాలి. అల్లపు విత్తనాన్ని ఈవిధంగా సంస్కరించడం వలన అల్లపుపంట నూటికి 50 వంతులు ఎక్కువగా పండినట్లు పరిశోధన వలన తేలింది. — (ఐ. సి. ఎ. ఆర్.)

ఈశాన్య సరిహద్దుప్రాంతంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు

ఈశాన్య సరిహద్దుప్రాంతం తూర్పు హిమాలయ పర్వతాల నానుకునివున్న 30,000 చదరపు మైళ్ళ ప్రాంతం. ఆ ప్రాంతపు జనాభా 336, 5 5 8. వట్టిమాన భూటాన్, ఉత్తరాన టిబెట్, తూర్పున చైనా, దక్షిణాన అస్సాం వున్నాయి. ప్రకృతి సౌందర్యంతో విలసిల్లే ఆప్రాంతంలో వివిధ తెగలకు చెందిన కొండజాతి వారున్నారు. అక్కడ సుమారు 50 భాషలవారున్నారు.

1946 వరకూ ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఎరుగరు. 1946-47 లో తొలిసారిగా వ్యవసాయ సర్వేజరిగింది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వ్యవసాయ శాఖకు చెందిన కొంతమంది ఇన్ స్పెక్టర్లు లోతట్టు ప్రాంతానికివెళ్లి వ్యవసాయ సర్వే ప్రారంభించారు. ప్రాథమిక సర్వే 1951 లో పూర్తయింది. ఆ సర్వేమేరకు అధికాహార ఉత్పత్తి పథకాలు రూపొందించబడ్డాయి.

పదిహేనేళ్ల క్రిందట అక్కడ పంటల మార్పిడి పద్ధతి ఒక్కటే అక్కడివారికి తెలిసిన వ్యవసాయ ప్రక్రియ. ఈ రోజున పాతపద్ధతులన్నీ మారిపోయాయి. చదునుగావున్న భూములన్నీ వ్యవసాయ భూములుగా మార్చివేశారు. భూమిని దున్నడం, ఆధునిక వ్యవసాయ పనిముట్లు వుపయోగించడం అలవాటు చేసుకున్నారు. అక్కడి వాతావరణ పరిస్థితులకు కనుగుణమైన మేలురకం విత్తనాలు అక్కడికి సరఫరా అవుతున్నాయి. బంగాళదుంపలు, కాయకూరలు యిప్పుడక్కడ పండిస్తున్నారు. చిన్నతరహా నీటి వనరుల కల్పనతో సాలుకు రెండుపంటలు పండిస్తున్నారు.

ఆహారోత్పత్తిని పెంపొందించి, పశు సంపదను, పక్షి సంపదనూ అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం ఇప్పటికి 36,000 ఎకరాల భూమి సాగులాయకి చేయడం జరిగింది. వరి పంట యిప్పుడక్కడ ప్రధానమైన పంట, అదనంగా 13,000 టన్నుల ఆహారధాన్యాలు పండిస్తున్నారు.

సాగునీటి సరఫరా అక్కడి రైతులకు పెద్ద సమస్య, అయినా అక్కడి రైతులు సులభ పద్ధతులలో ఆ సమస్యను పరిష్కరించుకున్నారు. సుందరవాగులనుంచి రైతులు తమ చేను నీరు పెట్టుకుంటారు. పచ్చి ఎరువులు వాడకం చేసి నేలను మార్చిడి పద్ధతిల్లో రాయబడి చెరగలేదు.

పశువుల నిలపచేసే పరిశ్రమ

నారింజ, నిమ్మ, అనాస, అరటి, ఆపిల్ పళ్లు ఎక్కువగా పండించడానికి అక్కడ అవకాశాలు హెచ్చుగా వున్నాయి. వివిధ రకాలకి తోడ్పడే స్థితులకు చెందిన ప్రాంతాలుండటంవల్ల రకరకాల పళ్లు అక్కడ పండుతాయి. గత మూడు సంవత్సరాలలో 13 లక్షల పళ్ల విత్తనాలు, అంట్లు సప్లయి చేశారు. వాటి పంపిణీలో సరిహద్దు ప్రాంతాలైన టువాంగ్, మెబూకీ, టూరింగ్ అనినీ ప్రాంతాలకు ప్రాధాన్యం యివ్వబడింది.

పళ్లతోటల అభివృద్ధితో పళ్లను నిలవచేసే పరిశ్రమను కూడా అవసరమైనది. పాసిఘట్‌లో పళ్లను నిలవచేసే కేంద్రం నెలకొల్పబడింది. ఇటానగర్ అనాసపళ్లను నిలవచేస్తున్నారు. క్రిందటి సంవత్సరం 5,000 పీపాల నారింజ రసం దిమ్రూగర్ మార్కెటులో విక్రయింపబడింది.

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అలవరచారు. నాగలితో దున్నడం, పారల వాడకం, యంత్రాలలో కుప్పలు నూర్చడం మొదలైనవి అక్కడి ప్రజలు నేర్చుకున్నారు. వరిమంట ప్రాంతంలో ఆ పనిముట్లు ఎక్కువ వాడుకలో వున్నాయి. పుహూపు 5 లక్షల రూపాయల విలువగల పనిముట్లు వారికి తక్కువవడ్డీకు పంపిణీ చేశారు. ఆ ప్రాంతంలో తొమ్మిది వ్యవసాయక్షేత్రాలు, పశువుల పెంపకం కేంద్రాలు నెలకొల్పబడ్డాయి.

నేపా రైతులకు మేలిరకం పశుపోషణ పద్ధతులను కూడా నేర్పారు. శాస్త్రీయ పద్ధతులలో పశుపోషణ సాగుతోంది. నేపాలో యిప్పుడు 21 పశు చికిత్సా కేంద్రాలున్నాయి. 13 పశుపోషణ కేంద్రాలున్నాయి.

వ్యవసాయరంగాన్ని అభివృద్ధిచేసేందుకు గాను యిప్పుడు క్షేత్ర కార్యకర్తలకు శిక్షణ నిస్తున్నారు. 1959 లో పాసిఘాట్‌లో గ్రామసేవక శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలలోనూ, ప్రధానంగా వ్యవసాయాభివృద్ధి పద్ధతులతోనూ వారికి తర్ఫీదు యిస్తున్నారు. శిక్షణ కాలం ఒకటిన్నర సంవత్సరాలు.

ఇంతవరకూ ఈ కేంద్రంలో 400 మందికి పైగా కార్యకర్తలకు శిక్షణ గరిపారు. వీరికి తోడు 800 మంది యువకులను గ్రామసేవకులుగా తర్ఫీదు చేశారు. మేలిరకం వ్యవసాయ పద్ధతులను అనుసరించడంలో రైతులకు శిక్షణ నిచ్చే కార్యక్రమాన్ని యీ కేంద్రం నిరువు నిర్వహించింది, దాదాపు 100 మంది రైతులు యీ శిక్షణ పొందారు.

పంటల మార్పిడి పద్ధతిని శాస్త్రీయ ప్రాతిపదికపై మెరుగు పరుస్తూనే, సంవత్సరంపొడుగునా నిత్యం చేసేందుకు వీలుగా భూములను అభివృద్ధి పరచేందుకు కృషి సాగుతోంది.

నేపాలో భూముల నెట్టెల్మెంటు క్రమబద్ధంగా జరగలేదు. నేపాలో భూస్వామ్యాన్ని స్థూలంగా మూడుపద్ధాలుగా వర్గీకరించవచ్చును.

1. వ్యక్తుల అధీనంలో వున్న భూములు.
2. ఒకసారి సామదాయిక స్వాస్వ్యంక్రింద వున్న భూములు.
3. ప్రభుత్వ స్వాస్వం క్రింద వున్న భూములు భూములకు సంబంధించిన నియమావళిని రూపొందించేటప్పుడు శాస్త్రీయ సంప్రదాయాన్ని దృష్టిలో పుంచుకుంటూ శాసనాని పాటించడ మవుతోంది.

నేపా తృతీయ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమివ్వబడింది. ఇంతవరకూ పశుపోషణ కార్యక్రమాలకు రు 20 లక్షలూ, పశ్చాత్ పరిశ్రమాభివృద్ధికి రు 5 లక్షలతో సహా వ్యవసాయ రంగంపై మొత్తం రు 63.47 లక్షలు కేటాయింపబడింది. నేపాలో నివసించే ఆదివాసులు సాంఘిక జీవనం ఏ విధంగానూ తారుమారు కాకుండా శ్రద్ధవహిస్తూ, వారి జీవన ప్రమాణాలను పెంపొందించడమే నేపా అభివృద్ధి ప్రణాళిక ధ్యేయం.

కూరగాయల - పండ్ల నిల్వపద్ధతి

ప్రతిరెండు తోటలో సాలీనా ఒక మిలియన్ కిలోగ్రాములు కూరగాయలు, మిలియన్ కిలోగ్రాముల పండ్లు ఉత్పత్తి అవుతాయి. వీని కిచ్చుట సుమారు 750 లక్షల పౌనులు, దీనినిబట్టి వ్యవసాయోత్పత్తిలో ఈవిభాగానికి ఎంతప్రాధాన్యమివ్వాలో తెలిసిపోతున్నది. దీనిని గుర్తించినందునే ఈ రకం పారిశ్రామికోత్పత్తుల నిల్వకు, ప్రోసెసింగ్‌కు సంబంధించిన సమస్యను ఇందుకోసం ప్రత్యేకంగా నెలకొల్పిన సంస్థలో పరిశోధనలు జరుగుతున్నవి. ఈ సంస్థ స్థానము వేస్టలిన్ జెన్ వ్యవసాయ విశ్వవిద్యాలయాచార్యులు. కీర్తిశేషుడు డాక్టర్ ఎ. ఎం. స్ప్రింజెర్ హెచ్చు కృషిచేశారు. 1930 లో దీని స్థాపన జరిగింది. ఇప్పుడీ సంస్థకు తగిన భవనం, 15 మంది పరిశోధకులు, 80 మంది అసిస్టెంట్లు సమకూరారు.

ఈ సంస్థ పరిశోధించే సమస్యలలో మార్కెటింగ్, నిల్వ పద్ధతులు, ప్రోసెసింగ్ ప్రధానమైనవిగా వున్నాయి. ఆదిలో మూలసమస్యలు పరిశోధన లక్షించినా, చివరకు దీనికి సంబంధించిన వివిధన్యాయాలు ఏర్పడ్డాయి. చేలంపాటలకు హెచ్చు సప్లయిలు, రవాణా పద్ధతులలో మార్పులు, సంస్థకు కొత్త ఏర్పాట్లు వగైరాలు దీనిలో పనిచేసే నిపుణులను, ఈ సంస్థను సన్నిహితం చేసినవి. ఈ వ్యవసాయ విభాగంలో ఈ సంస్థ కృషి పరిగణనకు వచ్చింది. దేశంలో ఇప్పుడు కూరలు, పండ్లు నిల్వచేసే పద్ధతులు, ఉత్పత్తిదారులు- వ్యాపారులు నిర్మించిన స్టోరేజీలు వగయిరాలన్నీ ఈ సంస్థ సూచించిన ప్రకారం జరిగినవే.

తోటలు ఉత్పత్తులలో ప్రోసెసింగు ముఖ్యమైనది. కూరలు, పండ్లలో స్వల్పభాగం (10-15%) మాత్రమే ప్రోసెస్ అవుతున్నవి. అందులో కూరగాయల ప్రోసెసింగు పెరుగుతున్నది. ఆహారాన్ని త్వరితంగా తయారు చేయవలసిన అవసరం అనేది దీనికి గిరాకీ తెచ్చింది. చివరకు కొన్ని రకాల కూరగాయల కోర, ప్రోసెసింగులోకూడా యంత్ర సహాయం పెరిగింది. అన్ని రకాల కూరగాయలకు ఇది త్వరలో సంభవం కావచ్చు.

అయితే ఈ అభివృద్ధి ఇంకా కొనసాగుతుంది. లేదా అనేది ప్రోసెస్‌చేసే కూరగాయలలో నిలిచే నాణ్యంమీద ఆధారపడివుంటుంది. ఇందుకు ప్రోసెస్ పద్ధతి, కూరగాయల నాణ్యం ముఖ్యం. ఈ రెండు సమస్యలను ఈ సంస్థ పరిశోధిస్తున్నది. కూరగాయలలో నాణ్యం పెంచడం అనేది వాని రకాలమీద వానిని పెంచేపద్ధతులమీద ఆధారపడివుంటుంది. ఏ దశలో వానిని కోస్తారనేదికూడా ముఖ్యం ప్రాసెసింగ్ పద్ధతులలో ఈ నాణ్యం పోకుండా కాపాడడం అవసరం. ఇందుకు వివిధ స్థాయిలలో ప్రమాణాలు నిర్ణయించి, వానిని ఈ పారిశ్రామిక విభాగం గుర్తించి, అనుసరించేటట్లు చేయడం అవసరం. ఇదుకు అవసరమైన లాబొరేటరీని నెలకొల్పి, ఈ ప్రమాణాల అమలుకాను దీని నిర్దరించేస్తున్నారు.

నీటిలోతోటల పెంపకం

నేలతో పనిలేకుండా, పోషకపదార్థాలను కలిపిన నీటిలోనే మొక్కలను పెంచే విధానాన్ని లెనిన్‌గ్రాడ్ వ్యవసాయ భౌతిక సంస్థవారు అవలంబిస్తున్నారు. పోషక పదార్థాలు కలిపిన నీటిని బొమాటో విత్తనాన్ని నీటిని తొట్లలోకి ఒక క్రమపద్ధతిలో సంపుతూ వుంటారు. ప్లోరిసెంటు దీపాల ద్వారా వాటికి వెల్తురు, వేడిమి అందజేస్తూ వుంటారు. ఆ మొక్కలు పెద్దవై బొమాటోలు కాస్తున్నాయి.

ఈ విధంగా నేలతో నిమిత్తంలేకుండా నీటిలోనే మొక్కలను పెంచడాన్ని హైడ్రోపోనిక్స్ అంటారు. దీనికున్న అవకాశాలు అనంతం. వాతావరణపరిస్థితులు బాగాలేనిదేశాల్లో నిస్సారమైన భూములలోను, ఇండ్లలోను భూమి అడుగున యీ మాదిరి తోటలను పెంచవచ్చును.

పైన చెప్పిన లెనిన్‌గ్రాడ్ వ్యవసాయ సంస్థలోని పరిశోధక బృందం ఒకటి యీ మాదిరి హైడ్రోపోనిక్స్ పద్ధతిని పశువుల మేతను విరివిగా పండించి ఆ సమస్యను పరిష్కరించడానికి కృషిచేస్తోంది.

పశు గ్రాసపు ఫ్యాక్టరీ

ఆ పరిశోధనలు తేలికగాను, తక్కువ ఖర్చుతోను పశువులకు మేతను తయారుచేసే "పశుగ్రాసపు ఫ్యాక్టరీ" ఒక దానిని అభివృద్ధి చేశారు. దానిలో పశువులకు గుగ్గిళ్ళుగా ఉపయోగించే ధాన్యాలు, చిక్కుళ్ళు సంవత్సరం పొడుగునా పండుతాయి, అలాంటి 'ఫ్యాక్టరీ' ఏ వ్యవసాయ క్షేత్రంలోనైనా నెలకొల్పుకోవచ్చు. దానికి కావలసిందల్లా కొన్నిగెడమంచిలు పట్టే ఒక యిల్లు. దానిలో 120 సెంటీమీటర్ల వెడల్పు, తగుమాత్రం పొడవుగల గెడమంచిలను ఏర్పాటుచేసి, వాటిమీద గాల్వనైజ్డు ఇనుముతో చేసిన పళ్ళాలను పెడతారు. ఆ పళ్ళాలను ఖనిజ లవణాలు కలిపిననీటిలో నింపుతూ వుంటారు. ఒక్కొక్క పళ్లెంలో మూడేసి జల్లెడలాంటి చిన్నచిన్న గిన్నెల్లాంటివాటిని పెడతారు, జొన్నలు, బటానీలు పండించే గిన్నెలకు 7 మిల్లీమీటర్ల చిల్లులు, ఇతరధాన్యాలు పండించే గిన్నెలకు 2½ నుండి 3½ మిల్లీమీటర్ల చిల్లులు వుంటాయి. యీ జల్లెడద్వారానే మొలకలు పైకి వస్తాయి, ఆ ఇంటిలో ఉష్ణోగ్రత 20 లేక 30 సెంటీగ్రేడు డిగ్రీలు వుండేలాగ చూడాలి. రోజులో 16 నుండి 18 గంటలసేపు లైట్లు వెలిగించి వుండాలి.

ఈ హైడ్రోపోనిక్ వ్యవసాయంలో మొదటి విషయం విత్తనాలను తయారుచేయడం. బ్యాక్టిరియా దల్ దీపకాంతిలో వాటిని 20 లేక 30 నిమిషాలసేపు పుంచుతారు. లేదా పల్చని ఫార్మాల్డిహైడ్ ద్రావణంలో తడుపుతారు. అవకాశం వున్నచోట్ల గానూ కీటకాలకు గురిచేస్తారు. అలాచేస్తే మొక్కలో ఆరుపచ్చని పదార్థం ఎక్కువగా వుంటుంది. ఆ తరువాత ఆ విత్తనాలను 12 నుంచి 14 గంటల సేపు నానబెడతారు. మరల వాటిని తీసి పళ్ళాలలో పోసి మూడు, నాలుగు రోజులు చీకటిగదిలో వుంచుతారు. అలాచేస్తే మొలక వస్తుంది.

60 పంటలు

ఆ మొలకలు వచ్చిన విత్తులను పళ్ళాలలో పోసి వాటిలోకి పోషక పదార్థాలు కలిసిన నీటిని నింపుతారు, అలా రోజుకు రెండు నుంచే 5 సార్లు చేస్తారు. గింజ మొలకెత్తి పశువులకు ఆహారంగా తయారవ డానికి 6 నుండి 10 రోజులు పడుతుంది. అలా పండించే ఒక్కొక్క పంటకు పళ్ళానికి 25-30 లీటర్ల ద్రావణంకంటె ఎక్కువ అవసరముండదు. ఇవిచేస్తే ఒక్కొక్క హైడ్రోపోనిక్ తోట హెక్టారుకు 30 వేల టన్నుల వంటన సంవత్సరానికి 60 వంటలు పండుతుంది. ఇలా పండించిన పశు గ్రాసంలో ప్రోటీనులు కాల్షియం, భాస్వరం ఇతర మిటమినులు ఎక్కువగా ఉంటాయి.

క్రిందటి సంవత్సరం హైడ్రోపోనిక్ పద్ధతిని వంటలు పండించడ మనేది యుక్రెయిన్, క్యూబాప్రాంతము, మాల్టా వియా, మాస్కో, లెనిన్‌గ్రాడ్ మొదలైన ప్రాంతాలలో చాలా వ్యవసాయ క్షేత్రాలలో జరిగింది, 1962 లో మాల్టా వియాలో 467 హైడ్రోపోనిక్ తోటలున్నాయి. అదంతా వాతావరణపరిస్థితులు బాగాలేనిదేశాల్లో నిస్సారమైన భూములలోను, ఇండ్లలోను భూమి అడుగున యీ మాదిరి తోటలను పెంచవచ్చును.

పైన చెప్పిన లెనిన్‌గ్రాడ్ వ్యవసాయ సంస్థలోని పరిశోధక బృందం ఒకటి యీ మాదిరి హైడ్రోపోనిక్స్ పద్ధతిని పశువుల మేతను విరివిగా పండించి ఆ సమస్యను పరిష్కరించడానికి కృషిచేస్తోంది.

పశు గ్రాసపు ఫ్యాక్టరీ

ఆ పరిశోధనలు తేలికగాను, తక్కువ ఖర్చుతోను పశువులకు మేతను తయారుచేసే "పశుగ్రాసపు ఫ్యాక

శ్రీ నందా కేరళ ఆగమనం

తిరువనంతపురం, మే 10

రేపటినుండి యిచ్చట జరగబోయే దక్షిణ మండల సమితి సమావేశానికి అధ్యక్షత వహించటానికి కేంద్ర హోంశాఖా మంత్రి శ్రీ జి. ఎల్. నందా నేటి సాయంత్రం ప్రత్యేక విమానంలో ఇచ్చటకు వచ్చారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి, యితర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు శ్రీ నందాకు విమానాశ్రయంలో స్వాగతం యిచ్చారు.

శ్రీ శంకర్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ఏమైనా వచ్చిందా అని పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నకు శ్రీ నందా ఏమీ సమాధానం చెప్పలేదు.

శంకర్ మంత్రివర్గం పక్షపాతంతోనూ, అవినీతితోనూ వ్యవహరిస్తున్నదని మా జీహోం మంత్రి శ్రీ చాకో నాయకత్వాన కొంత మంది కాంగ్రెస్‌వాదులు అభిప్రాయపడ్డారని ఇప్పుడు కొన్ని మళయాళ పత్రికలలో వార్తలు వచ్చాయి.

కాంగ్రెస్ సంఘ నిర్మాణవిషయాలు చర్చిస్తారా అని అడిగిన ప్రశ్నకు, సహజంగా చర్చిస్తాను, అని శ్రీ నందా సమాధానం చెప్పారు.

లావోస్‌లోని మితవాద ముఠాకు థాయ్ మద్దతు

హాంకాంగ్, మే 10

వియంతియానేలో యిటీవల తిరుగుబాటు జరిపిన లావోస్‌ని మితవాద ముఠాకు మద్దతుగా థాయ్‌లాండ్‌లోని నాంఖాయ్‌వద్ద అనేక దళాల థాయ్ పైనికులు మే 5 వ తేదీన మెకాంగ్‌నదిని దాటివచ్చినట్లు నవజైనా వార్తా సంస్థ ప్రకటించింది.

లావోస్ పార్శ్వభౌమాధికారాన్ని స్వాతంత్ర్యాన్ని హేరంగా అతిక్రమించి లావోస్‌లో గాంతి, తటస్థతను నాశనం చేస్తున్నారని పాథెట్ లావో పోరాట దళాల రేడియో ప్రసారం చేసినవార్తలను యీవార్తాసంస్థ ఉటంకించింది.

థాయ్ అధికారులు గనుక తమదుందుడుకు చర్యలను కొనసాగించి నట్లయితే, వారికి వ్యతిరేకంగా లావోస్ ప్రజలు తీవ్రచర్యలు తీసుకుంటారనీ, ఇందువలన ఏర్పడిన అన్ని పరిణామాలకు అమెరికా సామ్రాజ్యవాదం, వారి జట్టు బాధ్యత వహించవలసి ఉంటుందని ఆ రేడియో హెచ్చరించింది.

తెనాలితాలూకా కమ్యూనిస్టు పార్టీ జనరల్ బాడీ

తెనాలి, మే 10

ఈ నెల 12 వ తేదీన ఏర్పాటు చేయబడిన తెనాలి తాలూకా కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీ సమావేశం ప్రస్తుతం వాయిదా వేయబడింది. మరల ఎప్పుడు జరిగేదీ తర్వాత ప్రకటించ బడుతుంది.

బర్మాలో గాలివాన వల్ల అపార నష్టం

రంగూన్, మే 10

రంగూన్ నదిమీదుగా దల్లా, నాంగ్టీ పట్టణాలమీదుగా నిన్న విపరీతంగావీచిన గాలివాన మూలకంగా ఒకతను దనిపోయాడు. కనీసం తొమ్మిది మంది గాయపడ్డారు.

ఇండ్లకు, వరిపొలాలకు కూడా విపరీతమైన నష్టం కల్గినట్లు పత్రికా వార్తలనుబట్టి తెలుస్తోంది.

సుమారు మూడువందల ఇండ్లు కొట్టుకు పోవటం మూలకంగా 260 మంది పెద్దలు, రెండువందల మంది పిల్లలు నిరాశ్రయులయ్యారు.

పదహేనువందల టన్నుల బియ్యం, బియ్యంతోచేసిన సరుకులు నష్టపడ్డట్లు వార్తలు తెలియజేస్తున్నాయి.

సుమారు తొమ్మిదిలక్షల యాభై వేల రూపాయలు నష్టం ఉంటుందని అందనా వేస్తున్నారు.

గాలివానవలన నిరాశ్రయులై నవారికి బర్మా ప్రభుత్వం సహాయక క్యాంపును తెరవినట్లు వార్తలద్వారా తెలుస్తోంది.

ఉత్తర బోర్నియోలో పోరాటం

72 మంది బ్రిటిష్, ఆస్ట్రేలియా సైనికుల పథ

జకార్తా, మే 10

ఉత్తరబోర్నియోలోని సుంగాయిలిమేపట్ట ప్రాంతంలో 19 వ తేదీన జరిగిన మర్దనలో ఉత్తర బోర్నియో విముక్తి దళాలు 72 మంది బ్రిటిష్, ఆస్ట్రేలియా గూర్ఖా దళాలకు చెందిన పైనికులను చంపివేసినట్లు అంటారా వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

చనిపోయిన వారి శవాలను బ్రిటిష్ హెలికాప్టర్ విమానంలో తీసికెళ్ళినట్లు కూడా ఆ వార్తా సంస్థ తెలియ జేసింది.

బ్రిటిష్ దళాలు పెద్ద ఎత్తున దాడి ప్రారంభించిన తరువాతనే విముక్తి దళాలు అడవుల్లోకి తప్పుకున్నాయి.

రు 20 వేల కోట్ల వ్యయంతో నాల్గవ పంచవర్ష ప్రణాళిక

ప్రణాళికా సంఘం ప్రాథమిక చర్చలు

న్యూఢిల్లీ, మే 10

నాల్గవ పంచవర్ష ప్రణాళిక గణనీయంగా పెద్దదై ఉండాలనీ, వ్యవసాయానికి, గ్రామీణరంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఉండాలనీ నేడిక్కడ ప్రధాని నెహ్రూ అధ్యక్షతను జరిగిన ప్రణాళికా సంఘ సమావేశం స్థూలంగా అభిప్రాయపడింది. ఏడాదికి 7 శాతం ఆర్థికాభివృద్ధికి వీలుగా ఈ ప్రణాళిక వ్యయం రు 20 వేలకోట్లవరకు ఉండాలని భవిష్యత్ ప్రణాళికల విభాగంచేసిన నిర్ణయం కూడా ఇందులో చర్చించారు.

నాల్గవ ప్రణాళిక విధానాలను గురించి నేడు ప్రణాళికాసంఘం రెండు గంటలసేపు చర్చించింది.

భవిష్యత్ ప్రణాళికలను రూపొందించే సంఘం తయారుచేసిన అంచనాలు సాంకేతికంగా, ఆర్థికరీత్యా సరిగా ఉన్నవో లేవో పరిశీలించాలని సమావేశంవారు ఆదేశించారు.

భవిష్యత్ ప్రణాళిక విభాగం, నాల్గవ ప్రణాళికవ్యయం, ఏడాదికి 7 శాతం ఆర్థికాభివృద్ధి పుండటానికి వీలుగా రు. 20,000 కోట్లు ఉండాలని నిర్ణయించింది.

తృతీయ ప్రణాళిక కాలంలో వెనుకబడిన విషయాలను త్వరితగతిని పూర్తుచేయటానికి తీసుకోవలసిన సత్వర చర్యల గురించి కూడా సమావేశంవారు చర్చించారు.

తృతీయప్రణాళికసమర్పంతర పరిశీలనవలన వ్యవసాయరంగం చాలా వెనుక బడిపోయిందనీ, పరిశ్రమలో స్వల్ప మాత్రంగా లోట్లు జరిగాయనీ తేలింది.

ఏయే రంగాలలో ముందుగానే ఈ లోట్లు భర్తీచేయడానికి చర్యలు తీసుకోవలసిందీ ప్రణాళికా సంఘం రాష్ట్రాలకు త్వరలో వ్రాస్తుంది. ఇవి ముఖ్యంగా, పారిశ్రామిక, విద్యుచ్ఛక్తి, రవాణా రంగాలకు సంబంధించి ఉన్నాయి.

సమావేశానంతరం ప్రణాళికా సంఘ అదనపు కార్యదర్శి శ్రీ టి. సి. సింగ్ పత్రికల వారితో మాట్లాడుతూ నాల్గవ ప్రణాళిక గురించి ఇంకా ఏదీ నిర్దిష్టంగా నిర్ణయించ లేదని అన్నారు. ప్రణాళికా వ్యయం గురించి వివిధ అభిప్రాయాలు వ్యక్తం చేయబడినాయనీ, దేశీయంగాను, విదేశీయంగాను లభ్యమయ్యే ఆర్థిక వనరుల గురించి ఇంకా పరిశీలన జరుగుతూందనీ అన్నారు. ఈ విషయంలో రాష్ట్రాల అభిప్రాయాలను ఇంకా తెలుసుకోవాలని అన్నారు.

నాల్గవ ప్రణాళిక విధానాల గురించి నేడు చర్చ జరిగిందనీ, ఇందులో కనీస జీవన వ్యయం, పారిశ్రామిక విధానం, కీలక పరిశ్రమల మీద ఎక్కువ కేంద్రీకరించడమా? దేశ వినిమయ వరకుల ఉత్పత్తి పరిశ్రమలమీద ఎక్కువ కేంద్రీకరించడమా? అదాయాలలో వ్యత్యాసం, ఆర్థికాభివృద్ధిరేటు, మనుష్య సంపద గురించి చర్చించారనీ అన్నారు. నాల్గవ ప్రణాళిక విధానాలగురించి ఈ సమావేశంలో లోతుగా ఆలోచిం లేదనీ ఆయన అన్నారు.

కథారావద్ద బొగ్గుశుద్ధి ఫ్యాక్టరీ

బీహార్ ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

హజారీబాగ్, మే 10

సోవియట్ సహకారంలో 8 కోట్ల 5 లక్షల రూపాయల ఖర్చుతో బీహార్ రాష్ట్రంలోని హజారీబాగ్ జిల్లాలోని కథారావద్ద నిర్మిస్తున్న బొగ్గు శుద్ధికర్మాగారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. పి. సహాయ్ నేడు శంకుస్థాపన చేశారు. ఈ కర్మాగారం భారత దేశంలోకల్లా పెద్దది.

కేంద్రఉక్కు, గనులశాఖా డిప్యూటీమంత్రి శ్రీ ఎ. సి. నేపి శంఖుస్థాపనోత్సవానికి అధ్యక్షత వహించారు, భారత దేశంలోని సోవియట్ రాయబార కార్యాలయ, ఆర్థిక సలహాదారు సిల్ గుయనేవ్ కూడా ఈ ఉత్సవానికి హాజరయ్యారు.

సంవత్సరానికి ఈ కర్మాగారంలో 15లక్షల టన్నుల బొగ్గు శుద్ధిచేయబడుతుంది. ఈ శుద్ధి చేసిన బొగ్గును బొకారో, భిలాయి, రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీలలో ఉపయోగిస్తారు. సంవత్సరానికి మరో పదిహేను లక్షల టన్నుల మధ్యరకం బొగ్గుకూడా తయారౌతుంది. దీని నిన్నాట్లు, చంద్రపురా విద్యుత్ కేంద్రాలలో ఉపయోగిస్తారు.

ప్రస్తుత ప్రణాళికలో కథారావద్ద నిర్మిస్తున్న యీ కర్మాగారం రెండోది. పోలెండ్ సహకారంతో గిరిడీవద్ద మొదటిదినిర్మిస్తున్నారు. మూడోది కూడా హజారీబాగ్ జిల్లాలోని సవాంగ్ వద్ద నిర్మిస్తారు.

ఈ ప్రాంతంలో కిర్‌గాలి వద్దనున్న శుద్ధి కర్మాగారం మాత్రం పనిచేస్తోంది. దానిని కూడా విస్తృతపరుస్తున్నారు.

శాసనమండలి సభ్యులు శ్రీ ఆదితేశవులు ఆకస్మిక మృతి

తిరుపతి, మే 10

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు శ్రీ కె. ఆదితేశవులు స్థానిక రుయా ఆస్పత్రిలో నేడు ఆకస్మికంగా మరణించారు. అయన వయస్సు 45 సం॥లు. గుండె దెబ్బగా పుందని అనుమను ఆస్పత్రిలో చేర్చారు.

వృద్ధమాత, ఇద్దరు కుమారులు, కుమార్తె, భార్యావిరోధిఉన్నారు. శ్రీ శేశవులు ప్రజాసేవలో ముందుండి పని చేశారు. బాలాజీ కాలనీ నిర్మాణంలో దొరవతీసుకున్నారు.

అటువంటి దర్యలను ఆపటానికి తమ అధికారంలోఉన్న అన్ని దర్యలూ తీసుకుంటామని బెదిరించారు.

శ్రీ పాటిల్ తో అబ్దుల్లా చర్చలు

బొంబాయి, మే 10

షేక్ అబ్దుల్లా, మాజీకేంద్ర ఆహారశాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌ను నేడు కలుసుకున్నారు. శ్రీ పాటిల్ స్వగృహంలో జరిగిన యీ సమావేశంలో కాశ్మీర్ సమస్యతోబాటు యితర విషయాలు కూడా చర్చించారు.

వీరిద్దరిమధ్య సుమారు తొంభై నిముషాలు పాటు సంభాషణలు జరిగాయి. అనంతరం అబ్దుల్లా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తాను బొంబాయి వచ్చినప్పటి నుండి పాత స్నేహితులను కలుసుకొని, వారి సలహాలను పొందుతున్నా నన్నారు.

తన అభిప్రాయాలను శ్రీ పాటిల్ ముందు ఉంచానసీ, శ్రీ పాటిల్ అనుభవం కలిగిన వాడనటంలో సందేహంలేదనీ, తమ సంభాషణలను గురించి ఇప్పుడు చెప్పటంభావ్యంకాదనీ, నిర్దిష్టంగాఏదీ చేదని తెలియ జేశారు.

ద్వేషం కలిగించేవాటిని తొలగించటమే తన ధ్యేయ మన్నారు.

నిర్దిష్ట పరిష్కార మార్గమేదీ తనకు లేదనీ, కాశ్మీర్ సమస్యకు పరిష్కార మార్గం చూడటమే తన లక్ష్యమనీ, ఈ సమస్యను తేలికగా తోసివేయటానికి గానీ, లేక శాశ్వతంగా కొనసాగించటానికిగానీ వీలు లేదన్నారు.

కొచ్చిన్ ప్రాంతాన్ని 'ఏ' గ్రేడుకు పెంచాలి

తపాలా ఉద్యోగుల డిమాండ్

ఎర్నాకులం, మే 10

అధిక జీవన వ్యయం, జనసాంద్రత లను దృష్టిలో పెట్టుకొని పరిహారపు అలవెన్సు, ఇండ్లఅద్దె అలవెన్సు, గ్రాంటు యివ్వటానికి కొచ్చిన్ ప్రాంతాన్ని 'ఏ' తరగతి ప్రాంతంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, కొచ్చిన్ ప్రాంతపు తంతి తపాలా ఉద్యోగుల సంఘాల సమ్మేళనలో నేడు తీర్మానించారు.

జీవితావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టటానికి తగిన గట్టి చర్యలు తీసుకోవాలనీ, అంతవరకూ జీవన వ్యయం పెరుగుదలకు అనుగుణంగా కరువుభత్యం యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానాన్ని కూడా ఆమోదించారు.

గుడివాడ తాలూకా కమ్యూనిస్టుపార్టీసభ్యుల సానుభూతిపరుల సమావేశం

14-5-64 రాత్రి 8 గం॥కు గుడివాడలో

భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ చంద్ర రాజేశ్వరరావు, విశాలాంధ్ర ప్రధాన సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు గార్లు జాతీయసమితి నిర్ణయాలను, రాష్ట్ర సమితి నిర్ణయాలను వివరిస్తారు.

నాల్గవ ప్రణాళికలో ఎగుమతుల పెంపుదల

ప్రణాళికా సంఘం ఆలోచన

న్యూఢిల్లీ, మే 10

నాల్గవ ప్రణాళికాంతానికి ఎగుమతులను వీలైనంత గరిష్టస్థాయికి పెంచేవిషయం ప్రణాళికా సంఘం తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ ప్రయత్నాలు కేవలం ఎగుమతులకు మాత్రమే పరిమితం కాకుండా, ఉత్పత్తి దేశీయ వినియోగం, మిగులు ఎంతఉంటుంది అనే వివిధ హంగాలను గురించి కూడాచేస్తారు. ఎగుమతి సరుకుల నాణ్యాన్ని పెంచటానికి, దేశంలో వాడేవస్తువుల ధరలు తగ్గించటానికి చర్యలు తీసుకొంటారు.

తృతీయ ప్రణాళికాంతానికి వస్తుందనుకుంటున్న 850 కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం, 1970-71 నాటికి 12 వందల కోట్ల రూపాయలవిదేశీ మారకద్రవ్యం సంపాదించటం సాధ్యమని వస్తుత ప్రణాళికాసంఘం ఆలోచనలనుబట్టి తెలుస్తోంది.

తెన్నడీ అనుసరిస్తున్న విధానాల ఫలితంగా తమ ప్రయోజనాలకు నష్టం కలుగుతున్నదనే దుర్గుతో కొంతమంది అమెరికన్ బడా పెట్టుబడిదార్లు ఆయన్ను హత్యచేయించారని. ప్రఖ్యాత అమెరికా రచయిత జి. బుచినన్ నేడు లండన్‌లో అన్నాడు.

విద్యుచ్ఛక్తి గ్రిడ్‌ల ప్రయోజనాలు

నాల్గవ ప్రణాళిక మొదట్లో వినియోగానికి వస్తాయని డాక్టర్ రావు వెల్లడి

మద్రాసు, మే 10

దేశంలోని సమగ్ర జోనల్ విద్యుచ్ఛక్తి గ్రిడ్‌ల వలన ప్రయోజనాలు నాల్గవ ప్రణాళిక మొదటిసంవత్సరంనుండి అనుభవంలోనికివస్తాయని కేంద్రఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడిచ్చట పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

తిరువనంతపురంలో జరగబోయే దక్షిణ జోనల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనటానికి శ్రీ రావు ఢిల్లీనుండి నేటి ఉదయం యిచ్చటకు వచ్చారు. ప్రభుత్వ అతిథి గృహంలో పత్రికా విలేకరులతో యిష్టాగోష్ఠిగా మాట్లాడుతూ, సమగ్ర విద్యుచ్ఛక్తి గ్రిడ్‌ల ఏర్పాటు వలన గరిష్ఠ శక్తిని ఉపయోగించుకోవటానికి వీలుకలుగుతుందనీ, అందువలన మొత్తం దేశాన్ని అయిదు జోనులుగా విభజించి, అయిదు గ్రిడ్‌లు ఏర్పాటు చేయటానికి ప్రాథమిక చర్యలు తీసుకుంటున్నామని తెలియ జేశారు.

దక్షిణ జోనల్ గ్రిడ్‌కు కార్యదర్శిగా ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు శ్రీ అబ్దుల్ ఖాదీర్‌ను నియమించామనీ, దీని కార్యాలయం బెంగుళూరులో ఉంటుందనీ తెలియ జేశారు.

ఈ పథకం దేశానికే కొత్తదవటం మూలకంగా కొంతమందిని శిక్షణ కొరకు విదేశాలకు పంపించవలసి ఉందన్నారు. అదనపు ట్రాన్స్ మిషన్‌లైనులు వేయటం త్వరలో ప్రారంభిస్తామన్నారు.

విద్యుచ్ఛక్తి పరికరాల ఉత్పత్తి విషయంలో పూర్తిగా పబ్లిక్ రంగంపై ఆధారపడి లాభం లేదనీ, రామచంద్రపురం, హరిద్వార్, భోపాల్ తదుచ్చిమెదలైన పబ్లిక్ రంగంలోనిఫ్యాక్టరీలపే బాటు, నాల్గవ ప్రణాళికలో కావాల్సిన వాటిని దేశంలో తయారైయ్యే వాటితో భర్తీ చేయవలసి ఉందన్నారు. విద్యుచ్ఛక్తి పరికరాలు ప్రైవేటు రంగంలో ఉత్పత్తిచేసే విషయంలో, పారిశ్రామిక విధాన తీర్మానానికి అనుగుణంగా నిర్ణయించవలసి ఉందన్నారు.

అంతర్రాష్ట్ర నదీజలాల పంపకం విషయం జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చకు వస్తుందని కూడా శ్రీ రావు తెలియ జేశారు.

దక్షిణ రాష్ట్రాల మధ్య నదీజలాల పంపకంపై జరిగే ఒడంబడికలో మద్రాసు నగరానికి మంచినీటిని సరఫరా చేసే విషయం అధిక ప్రాధాన్యత వహిస్తుందన్నారు.

మద్రాసు నగరానికి కృష్ణానుండి నీటిని సరఫరా చేసే విషయంలో, ఆంధ్రపాలకు తమ వాత, పథకం ఎప్పుడు పూర్తి అయ్యేది చెప్పగల స్థితిలో ఉంటా నన్నారు.

ఏర్పాటు చేసిన ఇరిగేషన్ పొకర్యాలను రెండవ ప్రణాళిక చివరకు 48 శాతం ఉపయోగించుకోగా, మూడు ప్రణాళికలలోనూ కలిసి యిప్పుడు 80 శాతం ఉపయోగించుకుంటున్నాదని శ్రీ రావు తెలియజేశారు.

తృతీయ ప్రణాళిక చివరకు నాలుగుకోట్ల నలభై లక్షల ఎకరాలు పెద్ద, మధ్యరకం ఇరిగేషన్ ప్రాజక్టులక్రింద సాగవుతుందన్నారు.

భారతదేశం వంటి దేశాలలో పెద్ద ఇరిగేషన్ ప్రాజక్టు క్రింద సాగుకావాలనీ, యిప్పుడు సాగవుతున్న నాలుగుకోట్ల నలభై లక్షల ఎకరాలలోనూ, యెనభై లక్షల ఎకరాలు మాత్రం మధ్యరకం ప్రాజక్టుల క్రింద సాగవుతోందని వివరించారు.

కొన్ని పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిగా రాష్ట్రాలకే వదిలిపెట్టి, తద్వారా వాటి వలన పొందవలసిన లాభాలు ఆలస్యంగాకుండా ఉండటానికిగాను, ఆ ప్రాజక్టుల నిర్మాణం చురుకుగా కొనసాగటానికి తీసుకోవాల్సిన వివిధ చర్యలను గురించి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.

మొరాకో ప్రధానితో భారత ప్రతినిధుల సంభాషణ

రాబాట్, మే 9

మొరాకో ప్రధాని అహ్మద్ బాహ్నాని అయిదుగురు సభ్యులతో కూడిన భారత సౌహార్ద ప్రతినిధివర్గం నేడు కలుసుకొని, ఒక గంటసేపు సంభాషణ జరిపింది. ఈ భారత ప్రతినిధివర్గం ప్రస్తుతం ఆఫ్రికా దేశాల్లో పర్యటిస్తూంది.

బొంబాయిరేవులో మోటార్ లాంచి ప్రమాదం

ముగ్గురి మరణం: ఐదుగురికి గాయాలు

బొంబాయి, మే 10

మోటార్‌లాంచ్ ఒకటి బొంబాయి ఓడరేవులో భారత నౌకకు గుద్దుకొనటం మూలకంగా మునిగిపోయింది. ఈ ప్రమాదంవలన ముగ్గురు మరణించారు. మరో అయిదుగురు గాయపడ్డారు.

ఎల్రెంటా దీవికి పోతున్న యీ లాంచిలో 26 గురు ప్రయాణీకులతోబాటు ముగ్గురు లాంచి కార్మికులు కూడా ఉన్నారు.

ఇంతవరకూ పన్నెండుమందిరక్షింపబడ్డారు. లాంచిలోని వారితోసహా ఏముగురిజాడ తెలియటం లేదు.

ఈ లాంచిలో ప్రయాణీకులు ఎల్రెంటా గుహలకు విహార యాత్రకై వెళ్ళినవారు. వీరంతా మూడు కుటుంబాలకు చెందినవారు.

ప్రమాద కారణాలను గురించి నావికా అధికారులు విచారణ జరుపుతున్నారు.

నిర్బంధ విద్య అమలు జరపడానికి తగిన సమయమింకా రాలేదని ఒరిస్సామంత్రి ఒకరు చెప్పారు.

వ్యవసాయోత్పత్తి పథకాల పరిశీలన సంఘాలు

మే-జూన్ నెలలలో రాష్ట్రాలలో పర్యటన

న్యూఢిల్లీ, మే 10

1964-65 సంవత్సరం వ్యవసాయఉత్పత్తి పథకాలను తయారుచేయటానికి, పలవంతంగా అమలు జరపటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సన్నిహిత సహకారం సాధించటానికి ఎనిమిది కేంద్ర బృందాలు యీ సంవత్సరం మే, జూన్ మాసాల్లో వివిధ రాష్ట్రాలలో పర్యటిస్తాయి.

గత సంవత్సరం ఏప్రిల్, జూన్ మాసాల్లో యిటువంటి బృందాలే రాష్ట్రాలలో పర్యటించాయి. కానివాటిపరిశీలన కేవలంవ్యవసాయ పంటలవరకే పరిమితమై ఉంది. అయితే, పశుపోషణ, పాడి పరిశ్రమ, మత్స్యపరిశ్రమ, అటవీసంపదలకు సంబంధించిన పథకాల అమలు విషయం కూడా వీరు యీ సంవత్సరం చర్చిస్తారు.

1964 సంవత్సరంలో తొలకరిపంట సమయంలో పాంద్ర వ్యవసాయ ప్రాంతంలో అమలుజరిపే వ్యవసాయ పథకాలు తయారు చేయటం, అమలు జరపటం వంటి కొద్ది నిర్దిష్ట అంశాలపై ఈసారి కేంద్రీకరిస్తారు. సరుకుల పంపిణీ ఏర్పాట్లు, ఇరిగేషన్ పొకర్యాలను ఉపయోగించుకోవటం, వ్యవసాయానికి ఉపయోగించే విద్యుచ్ఛక్తి రేట్లు మొదలైనవాటి విషయంపై కూడా వీరు ప్రధానంగా కేంద్రీకరిస్తారు.

ఒక్కొక్క బృందంలో ప్రణాళికా సంఘంలోని ఉన్నతోద్యోగులు, సాంకేతిక నిపుణులు పరిపాలనా బాధ్యులు, ఆహార, వ్యవసాయం, సమాజాభివృద్ధి, సహకారం, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రులు ఉంటారు, ఒక్కొక్క బృందం రెండు రాష్ట్రాలలో పర్యటిస్తారు.

సైప్రస్‌లో ప్రశాంతత

నికోషియా, మే 10

సైప్రస్‌లో పరిస్థితులన్నీ ప్రశాంతంగా ఉన్నట్లు బ్రిటిష్ ప్రతినిధి నేటిఉదయం యిచ్చట తెలియజేశారు. అటువంటి సంఘటనలు జరగ లేదని కూడా తెలియజేశారు.

మేడే ఉత్సవాలు నేడు నికోషియాలోనూ, దీవిలోని యితర ముఖ్య పట్టణాలలోనూ జరిగాయి. మే 1వ తేదీన గ్రీసులోని చర్చి వారి గుడ్ ఫ్రైడే ఉత్సవాలు నేటికీ వాయిదా పడ్డాయి.

ఢిల్లీలో డా. కరణ్ సింగ్

ప్రధానితో సంభాషణ

న్యూఢిల్లీ, మే 11

కాశ్మీర్ సదర్‌రియాసత్ డా. కరణ్ సింగ్ నిన్న యిక్కడ ప్రధానితో ఒక అర్థగంటసేపు సంభాషించారు. అ తదుపరి శ్రీలాల్‌బహదూర్ శాస్త్రి, ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని కూడా కలుసుకున్నారు.

ఆయన యీ రోజే తిరిగి శ్రీనగర్ వెళ్ళిపోతున్నారు.

శ్రీనగర్‌కు టెలిఫోను సంబంధాల విస్తరణ

శ్రీనగర్, మే 10

వచ్చే రెండేళ్ల కాలంలో జమ్మూ-శ్రీనగర్‌లకు భారతదేశంలోని 30 పెద్ద నగరాలతో డయల్ పద్ధతిపై ట్రంకు టెలిఫోను సంబంధాలు యేర్పాటు చేయాలని నిర్ణయించబడింది.

జలంధర్ గుండా శ్రీనగర్‌కు ఢిల్లీలో సరాసరి ట్రంక్‌కాల్ మార్గం యేర్పాటు యించుమించు పూర్తికావచ్చింది.

శ్రీనగర్‌లోనూ, కాశ్మీర్‌లోని యితర పట్టణాలలోనూ టెలిఫోన్ కార్యాలయాల విస్తరణ చురుకుగా సాగుతూంది.

భారతదేశం బొగ్గు తమకు అక్కరలేదని పాక్ మంత్రి

ఢాకా, మే 10

భారతదేశంనుండి తమకు వచ్చే బొగ్గు చైనానుంచి వచ్చే బొగ్గుకన్న నాసిరకంది అనీ, అందువల్ల భారతదేశం తమకు బొగ్గు ఎగుమతులను ఆపితే సంతోషిస్తామనీ పాకిస్తాన్ వ్యాపార మంత్రి నేడిక్కడ పత్రికలవారితో ప్రసంగిస్తూ అన్నారు.

అయితే భారతదేశం నుండి ఎగుమతిఅయ్యే బొగ్గు చైనావారి బొగ్గుకన్న చౌకకాబట్టి, భారత దేశం బొగ్గును తెప్పించుకోవలసి వస్తుందన్నారు.

పాకిస్తాన్‌కు బొగ్గు ఎగుమతులను ఆపాలని భారతదేశంలోని పార్లమెంటు సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయంపై పాకిస్తాన్ మంత్రి వ్యాఖ్యానిస్తూ పై విధంగా అన్నారు.

భారతదేశానికి చేసిన మొదలను సరకులను ఎగుమతి చేయడం ఆపివేయాలని ఒక విలేకరి సూచించగా అందువల్ల తమ విదేశ హారక ద్రవ్య నిధులకు నష్టం వస్తుందనీ కాబట్టి అలా చేయడం తగదనీ అన్నాడు.

ట్యాంగనీకా, జాంజిబార్‌ల విలీనీకరణ

నైరేరీ వ్యాఖ్య

సల్లామ్, మే 10

ట్యాంగనీకా, జాంజిబార్ విలీనీకరణ ద్వారానే ప్రజల సమగ్ర సమస్యలు పరిష్కారం కావని అధ్యక్షుడు నైరేరీ నేడిక్కడ అన్నారు.

కీన్యా, ఉగాండాలలో ఏర్పడే సహాయాలో చేరటానికి తమ జనం సిద్ధంగాఉందని ఆయన అన్నారు.

పంజాబ్‌లో సదాచార్ సమితి స్థాపన

చండీఘర్, మే 11

అవినీతి చర్యల నివారణకు ఉద్దేశించిన సదాచార్ సమితి రాష్ట్రశాఖ ఒకటి నిన్న పంజాబ్‌లో యేర్పాటయింది.

సమితికార్యదర్శి శ్రీ భీమ్‌సేన్‌సచార్ రాష్ట్ర మంతటా జిల్లా, తాలూకాల స్థాయిలోగూడా యిలాంటి కమిటీలు యేర్పాటుచేయ తలపెట్టామని చెప్పారు.

కేంద్రప్రభుత్వం అధ్యర్యాన అవినీతి నివారణ యంత్రాంగం దానిలో సహకరించేందుకు కేంద్ర స్థాయిలో యీ సదాచార్ సమితిని హోంమంత్రి శ్రీ నందా యిటీవలనే ప్రారంభించారు.

గూండాలను పదలిపెట్టి అమాయకుల అరెస్టు

ఖమ్మంతాలూకా సంఘటన

ఖమ్మం, మే 10

ఖమ్మం తాలూకా మేడేపల్లిలోకొంత మంది వాలా రోజులనుండి దౌర్జన్యాలు జరుపుతున్నారు. కాని పోలీసులు ఈ విషయం పట్టించుకోలేదు. వీరిలో నల్గురిని ఎవరో కొట్టారు. ఈ సంఘటనను అవకాశంగా తీసుకొని ఎడెనెల్లికి చెందిన ఏడుగురు అమాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

దీన్ని పురస్కరించుకొనివచ్చే పంచాయతీ ఎన్నికల దృష్ట్యా స్థానిక కాంగ్రెసునాయకులు చట్టుపట్టలపున్న కమ్యూనిస్టు కార్యకర్తలను అరెస్టుచేయించాలని చూస్తున్నారు.

జామాబాద్ - పూర్ణా సరాసరి రైళ్లు పునరుద్ధరణ

హైద్రాబాద్, మే 11

నిజామాబాద్-పూర్ణా మీటర్‌గేజిమార్గంలో నిన్న మధ్యాహ్నం నుండి సరాసరి రైళ్ళ రాకపోకలు ప్రారంభ మైనాయి. ముగాన్-నాందేడ్ స్టేషన్లమధ్య 9 వ తేదీన ఒకగూడ్సు బండి బోల్తాపడిన ఫలితంగా నిన్నటి వరకూ యీ మార్గానికి అవరోధం యేర్పడింది.

కరాచినుండి యూరప్‌కు మరో విమాన సర్వీసు

కరాచి, మే 5

కరాచినుండి మాస్కో, ఫ్రాంక్‌ఫర్ట్ మీదుగా లండన్‌కు మరో విమాన సర్వీసు నేటి నుండి ప్రారంభం అయ్యింది.

మాస్కోమీదుగా యూరప్‌కువున్న సర్వీసులో ఇదే మొదటి విదేశ విమాన సర్వీసు.

సైప్రస్‌లో బ్రిటిష్ స్థావరాల సమస్య

మకారియోస్ హెచ్చరిక

మాస్కో, మే 10

సైప్రస్‌లో బ్రిటిష్ స్థావరాలకు కేటాయించిన స్థలాన్ని వారు వినియోగిస్తే అందుకు తగిన చర్యలు తీసుకొంటామని సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ టాస్ విలేకరితో ప్రసంగిస్తూ తెలియజేశారు.

సైప్రస్‌పై కృశ్చేవ్ ఇటీవల చేసిన ప్రకటనలకు సైప్రస్ ప్రజలు ఎంతో హర్షించారని అన్నారు.

సైప్రస్‌లో రక్తపాతం ఆగాలనీ, ఆ దీవిని తమ యుద్ధ విమానాలకు శాశ్వత స్థావరంగా చేసుకోవాలని సామ్రాజ్యవాదులు కోరుతున్నారని కృశ్చేవ్ అన్న విషయం పాఠకులకు విదితమే.

ఫనా - సోవియట్ యూనియన్‌ల మధ్య సాంస్కృతిక విషయాలకు సంబంధించిన మూడు ఒప్పందాలు జరిగాయి.

కాశ్మీర్‌పై జనసంఘ్ రెండునాల్కల ధోరణి

ఏప్రిల్ 29 వ తేదీన కాశ్మీర్ విషయమై పార్లమెంటు ముందు ప్రదర్శన జరిపినపుడు ఎదుర్కొన్నంతటి ఇబ్బందిని జనసంఘ్ నాయకులు ఇటీవల ఎన్నడూ ఎదుర్కొనలేదు.

తమ అనుచరులు షేక్ అబ్దుల్లాకు వ్యతిరేకంగామాఅయన్ను ఢిల్లీరావలందని ఆహ్వానించినందుకు ప్రధాని నెహ్రూను నిందిస్తూను, నినాదాలిస్తూ ఢిల్లీవీధులవెంట ఒకవైపు ప్రదర్శనలు జరుపుతుంటే, పండిట్ ప్రేమ్‌నాథ్‌డోగ్రా అ షేక్ అబ్దుల్లానే ఆలింగనం చేసుకుని స్వాగతమిస్తున్న ఫొటో పత్రికల ఇంగ్లీషు దినపత్రికలోపడింది. ఈ ఫోటో చూచిన

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, మే 11

విజయవాడ సీడ్స్ అసోసియేషన్ తైవారీ మార్కెటులో నేడు అందజేసిన ఉత్పత్తి దాయుందికొనుగోలువేయు ధరలు ధరలు. 2బస్తాకిస్తాలు 100 కిలోగ్రాములు. లేక (203½ పౌనులు)

ధాన్యం

నంబర్లు:	విజయవాడ	రు. 44 67	33 51
,,	కాకినాడ	45 33	34 00
,,	చిత్తూరు	50 66	33 00
అప్పుడ్లు:	విజయవాడ	39 00	29 25
,,	తాడేపల్లిగూడెం	39 00	29 25
,,	కాకినాడ	39 66	29 75
,,	అమలాపురం	40 66	30 50
సన్నపుష్టకాటులు:	తాడేపల్లిగూడెం	42 00	31 50
సన్నాలు:	అమలాపురం	42 00	31 50
మొలకలుపుడు:	నెల్లూరు	45 33	34 00

మిర్లు బియ్యం

నంబర్లు:	విజయవాడ	రు. 77 50
,,	కాకినాడ	71 67
అప్పుడ్లు:	విజయవాడ	62 50
,,	తాడేపల్లిగూడెం	58 86
,,	కాకినాడ	63 29
,,	అమలాపురం	—
సన్నపుష్ట కాటులు:	తాడేపల్లిగూడెం	66 89
నంబర్లు:	చిత్తూరు	80 64
సన్నాలు:	అమలాపురం	55 39
మొలకలుపుడు:	నెల్లూరు	69 53

పేరుశనగ

కాయలు	విజయవాడ	67 58
,,	నంద్యాల	80 00
,,	ఆదోని	—
,,	విజయనగరం	73 32
పప్పు	విజయవాడ	100 00
,,	నంద్యాల	105 00
,,	ఆదోని	105 50
,,	విజయనగరం	112 33
నూనె	విజయవాడ	202 50
,,	నంద్యాల	197 50
,,	ఆదోని	197 00
,,	విజయనగరం	217 66

అపరాలు

కందులు:	విజయవాడ	రు. 75 00
,,	గుంటూరు	73 00
,,	అమలాపురం	67 74
మినుములు:	విజయవాడ	66 00
,,	గుంటూరు	72 00
,,	అమలాపురం	59 06
పెసలు:	విజయవాడ	75 00
,,	గుంటూరు	73 00
,,	అమలాపురం	73 71
శనగలు:	విజయవాడ	63 22

జొన్నలు

అనంతపురం:	తెల్లవి	46 54
నంద్యాల:	పచ్చవి	39 20

బెల్లం

అనకాపల్లి:	మొదటిరకం	69 0 0
,,	మూడవరకం	53 10
చిత్తూరు	మొదటిరకం	70 00
,,	మూడవరకం	51 33

జీడిపప్పు

మోరి:	అమెరికన్‌రకం	రు. 568 00
,,	దేశవాళి	514 00
,,	బద్దలు	477 00
,,	పిక్కలు	418 00

మిర్చి

జి2 ఒకటవ రకం	గుంటూరు	185 00
జి2 రెండవ రకం	,,	175 00
జి2 దర్ల రకం	,,	215 00

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	555 00	565 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు) కొత్తవి: పాతవి

విజయవాడ:	165 00	230 00
రాజమండ్రి:	120 00	170 00
పాలకొల్లు:	170 00	210 00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు. 135 00
,,	కాన్పురు	151 00
,,	దుంపలు	109 00
కడపలో	కొమ్ములు	123 00
,,	దుంపలు	101 00

జనపనార

విజయనగరం:	మొదటిరకం	66 98
	రెండవరకం	60 23

మీ సేవయందు .....
ఖాతాదారు : మీరు
ఆంధ్రబ్యాంక్ లిమిటెడ్
యొక్క
పూర్తిగా శ్రీలచే నడుపు బ్రాంచీని
హిమయత్ నగర్‌లో
(హైదరాబాద్ సిటీ)
తెరుస్తున్నారని తెలిసికొన సంతసిస్తున్నాను.
మీరు ఏయే రకాల సర్వీసులు చేస్తారో తెలిసికొన గోరుతున్నాను.
మేనేజర్ : ధన్యవాదాలు, మా బ్యాంకు సమకూర్చే వివిధమైన సర్వీసులలో కొన్ని : సేవింగ్స్ బ్యాంక్ - కరెంట్ అకౌంట్స్ - ఫిక్సెడ్ డిపాజిట్లు- క్యాష్ సర్టిఫికేట్లు, వ్యక్తిబుణాలు వగైరా.
ఆపైన, ఈ బ్రాంచి ఖాతాదార్లకు అనుకూలంగా ఉండేట్లు ప్రొద్దున, సాయంత్రం పనిచేస్తుంది.
దయచేసి మా వద్ద ఒక అకౌంటు ఆరంభించండి - మీడబ్బు వ్యవహారాలను వివేకంగా నిర్వహించడంలో ఇది ప్రథమచర్య.
ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్
(రిజిస్టర్డుఆఫీసు: 11/526 కంటోన్‌మెంట్‌రోడ్. మచిలీపట్నం)
సెంట్రల్ ఆఫీసు: హైదరాబాద్ (ఏ. పి.)
కె. ఎస్. దత్ చేర్మన్ టి. ఆర్. భరవత్ జనరల్ మేనేజర్
THE ANDHRA BANK LTD. MASULIPATAM
SWASTIK



ఇంక యథావిధిగా వర్షాలు కురియును!
ఔను! సహజంగా వర్షాకాలం సక్రమంగా ఆరంభ మగును. కాని ఒక్కొక్క స్థలమందు సకాలంలో కావలసినప్పుడు వర్షముకురిస్తేనే వ్యవసాయానికి లాభకరం. కిర్లోస్కర్ ఎన్.డబ్లియు. 2 పంపు సహాయమున మీ అగత్యతనుసారం నీటి సరవరాచేసి రూడిగా పంట సమృద్ధిని పొందండి. ఈ పంపు ఎక్కువ నీటిని పీల్చగలిగినప్పటికిన్ని విద్యుచ్ఛక్తిగాని లేక నూనె గాని ఖర్చు తక్కువ అగును. 5 హెచ్.పి. ఇంజన్ జోడించిగాని లేక బెల్టుపల్ల నడపబడిగాని దీనిని వాడవచ్చును.
ఎన్.డబ్లియు. 2 పంపు
సైజు: 3"× 2½"
మోటార్: 3 హెచ్.పి. లేదా 5 హెచ్.పి.
కిర్లోస్కర్
STUSA KTI 12.53
కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్‌వాడి, జిల్లా: సాంగ్లి.
బ్రాంచి ఆఫీసు: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, 338/2 & 3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. (ఆం. ప్ర.)

తీర్మానం స్ఫూర్తిపాఠం

(2 వ పేజీ తరువాయి)

దలతో ఈ ప్రమాదాలోచనలో పాల్గొన్నారు.

రాజమండ్రి మేనేజిమిల్లు సమస్యపై పార్టీ కమిటీకిగాని, శాసనసభా పక్షానికిగాని తెలియకుండా ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖ సుందరయ్య గారి మాటలకూ, ఆదరణకూ లేదా వ్యక్తం చేస్తుంది. లోగడ పేపరుమిల్ రిపోర్టు విషయంలో సుందరయ్యగారి పాత్ర తెలిసిన విషయమే.

పై విషయాలన్నీ పరిశీలిస్తే మాటల్లో వీరి విధానం విప్లవపదజాలం. చేతల్లో సంస్కరణ వాదం అనేది స్పష్టంగా వ్యక్తంచేస్తాయి. వాస్తవాలు యిలావుంటే పార్టీలో సంస్కరణవాదు. రాజకీయాలను ఎదుర్కొనేందుకు పోటీపార్టీని స్థాపించామని శ్రీసుందరయ్య గారు. ఆయన అనుచరులు చెప్పటం హాస్యాస్పదం. విజయవాడ మహాసభనుండి నేటివరకు జరిగిన సంఘటనలు ఈ విచ్ఛిన్నతల వాదనలు ఆధార రహితమని రుజువు పరుస్తాయి.

వీరు ఇంత తీవ్రమైన నేరాలు చేసినా ఇంతవరకుందు వీరిపైన ప్రదేశ్ సమితిఎలాంటి శిక్షణాదర్శాలు తీసుకోలేదు. పార్టీ ఐక్యతను కాపాడాలని వీరు తమ తప్పులు దిద్దుకోడానికి అవకాశ మివ్వాలనే ఉద్దేశ్యంతో ప్రదేశ్ సమితి చాల ఉదారంగా వ్యవహరించింది.

1963 అక్టోబరులో సమావేశమైన ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి పార్టీ ఐక్యతను కాపాడడానికి ఈ దిగువ ఐక్యతా ప్రతిపాదనలు చేసింది.

1. 1957 లోనూ, తదుపరి 1960 మాస్కో మహాసభలోను అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం రూపొందించిన ప్రకటనలు మన పార్టీకి చుక్కానిగా వుంటాయి. ఈ ప్రకటనలపై ఎవరికి తోచిన వ్యాఖ్యానాలు వారు చేయకూడదు. మనపార్టీ మహాసభలోనూ, జాతీయ సమితిలోనూ ఈప్రకటనలపై చేసిన నిర్ణయాలే మన వ్యాఖ్యానాలకు ఆధారంగా వుండవలెను. ఈ సిద్ధాంత సమస్యలపై అంతరంగిక చర్చలు నిర్మాణయుతంగా జరపాలి. అంతర్గత చర్చల ప్రాధాన్యతను, అవసరాన్ని గుర్తించి అట్టి చర్చలు జరపడానికి జాతీయసమితి నిర్ణయించింది. ఈ సిద్ధాంత విభేదాలపై కామ్రేడ్‌తమ అభిప్రాయాలను లిఖితపూర్వకంగా వ్రాసి ఇచ్చిందే తడవుగా నిర్మాణాత్మకంగానూ క్రమబద్ధంగానూ చర్చలను కొనసాగించడానికి సిద్ధంగావుంది. కేంద్ర కార్యవర్గం అ కృషిని వెనువెంటనే (అనగా డాక్యుమెంట్లు ఇవ్వబడిన తర్వాత) ప్రారంభించాలని మనం కోరుదాం. మనరాష్ట్రానికి సంబంధించినంతవరకు భిన్నాభిప్రాయంగల కామ్రేడ్సు తమ డాక్యుమెంట్లను రాష్ట్రసమితికి అందించిన వెంటనే అంతరంగిక చర్చలు ప్రారంభించి అన్ని స్థాయిలలోను వాటిని కొనసాగించుటకు సత్వర చర్యలు తీసుకొంటుంది. భిన్నాభిప్రాయాలు గల డాక్యుమెంట్సు తమకు చేరిన వెంటనే అంతరంగిక చర్చలను క్రమబద్ధంగా ఏర్పాటు చేయుటకు కార్యక్రమం నిర్వహించ వలసిందిగా రాష్ట్ర సెక్రటేరియట్‌నుయీ సమితి ఆదేశించుతోంది.

పార్టీ జనరల్‌బాడీ సమావేశాల్లో డాక్యుమెంట్ల ప్రాతిపదికగా ప్రదేశ్ కార్యవర్గం సభ్యులుగూడ తమ అభిప్రాయాలను వివరించవచ్చును. పార్టీ కమిటీలు ఇందుకు ఏర్పాట్లు చేయాలి. అయితే, డాక్యుమెంటులలోలేని నిర్మాణ సంబంధమైన, వ్యక్తిగతమైన విషయాలలోకి వెళ్ళగూడదు.

ఈ సిద్ధాంత విభేదాలపై వివిధ దేశాల కమ్యూనిస్టుపార్టీలు, ముఖ్యంగా సోవియట్ చైనా కమ్యూనిస్టుపార్టీల వాదనలకు తగు ప్రాధాన్యతనిచ్చి మన విశాలాంధ్ర ప్రకటించాలని విశాలాంధ్ర ప్రచురణాలయంలో ఎలాంటి మినహాయింపులు లేకుండా సిద్ధాంత భిన్నాభిప్రాయాలను, కరపత్రాలుగా ప్రకటించాలని ఆదేశించుతుంది.

ఈ అంతరంగిక చర్చలకు దోహదం చేయుటకుగాను ఒక 'పోరం' నిర్వహించాలని గూడ సమితి అభిప్రాయ పడుతూంది.

విజయవాడ తీర్మానం

2. విజయవాడలో జరిగిన అఖిలభారత పార్టీ మహా సభలో అందరూ ఏకగ్రీవంగా అంగీకరించిన రాజకీయ తీర్మానం. కామ్రేడ్ అజయ్ ఉపన్యాసం మన కార్యాచరణకు శోధార్యంగా వుండాలి. అయితే, ఈ తీర్మానాన్ని ఎవరికి తోచినరీతిని వారు వ్యాఖ్యానించడం సరిగాదు. ఈ తీర్మానాన్ని ఆ మోదించిన విజయవాడ మహాసభ ఒక సంయుక్త నాయకత్వాన్నికూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. అదే మన జాతీయ సమితి. ఈ జాతీయసమితి ఒక సంయుక్త కేంద్ర నాయకత్వాన్ని కూడా ఎన్నుకున్నది. కొందరి రాజీనామాల ఫలితంగా కేంద్ర సెక్రటేరియట్‌లో మార్పులు వచ్చినప్పటికీ, జాతీయసమితి, కార్యవర్గము సంయుక్తముగానే వున్నాయి. అందుచేత విజయవాడ తీర్మానానికి సరియైన వ్యాఖ్యానం చేయగలిగిన నాయకత్వ సంస్థలు యివే. వీటి నిర్ణయాలే అందరికీ శిరోధార్యం. అందరూ తప్పక అమలు జరుపవలెను. అయితే విజయవాడ పార్టీ మహాసభ తర్వాత దేశ పరిస్థితులలో కొన్ని మార్పులు వచ్చాయి. ఈ పరిస్థితులను అధ్యయనం చేసి తగిన ఎత్తుగడలను కార్యక్రమాన్ని రూపొందించుకోవలసి వున్నది. ఇవి నెరవేర్చడానికి పార్టీ కాంగ్రెసు త్వరగా జరుపుకోవలసి వున్నది. అయినప్పటికీ కొన్నిరాష్ట్రాలలో చాలామంది కామ్రేడ్సుఇప్పటికీ జైళ్ళలో వున్నందున పార్టీ కాంగ్రెసును యీ సమస్యలు రుజువాయి చేయడం జరిగింది. పార్టీ కాంగ్రెసును కొన్ని సూత్రాలమీద పార్టీలో పై రాజకీయ విషయాలు మీద ఆంతరంగిక చర్చ జరుపుకోవచ్చును. ఈ చర్చలను కూడా జాతీయ సమితి అమోదించిన డాక్యుమెంట్లు ప్రాతిపదికగా వుంటాయి. ఆ విధంగానే భిన్నాభిప్రాయం గలవారి డాక్యుమెంట్లుకూడా సమ్యక్‌లేఖ చేయ జరపాలని జాతీయ సమితి నిర్ణయించింది. పార్టీ మహాసభను తగినంత ముందునుండి యీ చర్చలు క్రమబద్ధంగాను, విస్తృతంగానూ జరిగేటట్లుగా 'పోరం' మన రాష్ట్రంలో నిర్వహించుటకు ఏర్పాట్లు చేయబడతాయి.

3. పార్టీ విధానాలకు విరుద్ధమైన వ్యాఖ్యానాలు, సిద్ధాంత, రాజకీయ విధానాలను పోలే మాటలు, పత్రికలు, పత్రికలలో పెడుతున్న 'జనశక్తి' వారపత్రికను ఆపివేయాలి. ఈ రకంగా పార్టీలో ఒకవర్గం పోటీపత్రిక నడపడం పార్టీ నిర్ణీతికి దారి తీస్తుంది. అంటేనాకు పార్టీలో రెండువర్గాలున్నాయని. అందులో ఒకవర్గం పార్టీ పాలసీలకు విరుద్ధమైనదని యీ పత్రికవల్ల శత్రువులకు, ప్రజలకు వ్యక్తమవుతున్నది. అందుచే వేరే పత్రిక పెట్టి వేరే విధానాలను ప్రచారం చేస్తున్నంతకాలం శత్రువులయొక్క ప్రచారానికి అవకాశం వుంటుంది. పార్టీ అంతా ఒక్కటేనని, విభేదాలేవనీ చేసే ప్రకటనలకు విలువ ఉండదు. అందుచేత జనశక్తి వెంటనే ఆపివేయాలి. పార్టీనభ్యులెవ్వరూ దీనిని ప్రోత్సహించరాదని ప్రదేశ్ సమితి ఆదేశిస్తున్నది. జనశక్తి ఆపివేస్తే విశాలాంధ్ర సంపాదకవర్గంలో భిన్నాభిప్రాయం గల వారికి కూడా ప్రాతినిధ్యం ఇవ్వడానికి సమితి అంగీకరిస్తున్నది.

4. పార్టీ విధానాలు వ్యతిరేకంగా డాక్యుమెంటు తయారుచేసి, పంపకం చేయడాన్ని ఆపుచేయాలి.

5. బహిరంగ సభలలో పార్టీ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడటం మానివేయాలి. పార్టీ విధానాలకు కట్టుబడి మాట్లాడాలి. జనరల్‌బాడీ సమావేశాలలో సాధారణంగా పార్టీ పాలసీనే వివరించాలి. చర్చావేదికలో పెట్టిన అంశాల విషయంలో డాక్యుమెంట్ల ప్రాతిపదికగా అభిప్రాయ భేదాలు వివరించవచ్చును, అవసరమైన అవసరమైనచోట్ల ప్రదేశ్ కార్యవర్గ కామ్రేడ్స్‌ను గూడా వివిధ కమిటీలు ఆహ్వానించవచ్చును.

6, పార్టీలో సాధ్యమైనంత వరకు ఏకగ్రీవంగా నిర్ణయాలు తీసుకోవడానికి కృషి చేయాలి. అది సాధ్యం కానప్పుడు మెజారిటీ నిర్ణయాలను మైనారిటీ అమలు పరచవలెను. నేడు పార్టీలో నున్న సిద్ధాంత, రాజకీయ, నిర్మాణ విషయాలపై తీవ్ర విభేదాలను దృష్టిలో వుంచుకొని పార్టీ ఐక్యతను పెంపొందించే పద్ధతిలో నిర్ణయాలు సర్వసాధారణంగా వుండవలెను. ఏదైనా ఒక ప్రత్యేక సమస్యపై తీవ్ర విభేదాలద్వారా వెనువెంటనే నిర్ణయం చేయవలసిన అవసరం లేనట్లయితే, మరికొంత చర్చలకు, తదుపరి నిర్ణయం తీసుకొనుటకు ఆ సమస్యను వాయిదా వేయవచ్చును. అయితే అట్టి వాయిదా మన పార్టీ దైనందిన రాజకీయ నిర్మాణ కర్తవ్యాలను నిర్వహించడంలో ఎలాంటి అవరోధాలుగాని ఉండరాదు. అలాగే పై కమిటీల నిర్ణయాలను క్రింది కమిటీలు అమలుపరచాలి. అసాధారణ పరిస్థితులలో సాధారణనిర్మాణ సూత్రాలు పనికిరావనే వాదన సరికాదు. ఈవాదన పార్టీలో అరాచకాన్ని ప్రవేశపెట్టి బూర్జువా పార్టీల నిర్మాణ స్థాయికి దించివేస్తుంది.

వీరు ఈ ఐక్యతా ప్రతిపాదనలు అంగీకరించి పార్టీని ఐక్యపరచడానికి నిరాకరించినారు. పార్టీని విచ్ఛిన్నపరచే తమ కార్యక్రమాలు యథావిధిగా కొనసాగించారు. ప్రదేశ్ సమితి చూపిన ఉదారతను బలహీనతగా తీసుకుని తమ పార్టీవ్యతిరేక విచ్ఛిన్న కార్యకలాపాలను మరింత ఎక్కువచేశారు.

మొత్తంపైన ఈముఠాయొక్క దర్శనాన్నీ గమనిస్తే అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికతెచ్చి పోటీపార్టీలను ఏర్పాటు చేసే చైనా కమ్యూనిస్టుపార్టీ విచ్ఛిన్న విధానంలో భాగంగానే భారతదేశంలో పోటీపార్టీకి పూనుకున్నారు. జాతీయసమితిలో 32 మంది కలసి పార్టీవిధానాలకు, నాయకత్వానికి వ్యతిరేకంగా పోరాడమని పిలుపు ఇచ్చారు. తామే పార్టీయొక్క 7 వ మహాసభను జరుపుతామని ప్రకటించారు.

ఇటువంటి పరిస్థితులలో కూడా జాతీయ సమితి వీరిని పార్టీనుంచి సస్పెండు మాత్రం చేసి తమ విధానాలను మార్చుకోమని, పోటీ పార్టీ నిర్మాణాన్ని వదలుకోమని కోరింది.

కాని జాతీయసమితి తీర్మానాన్ని, విజ్ఞప్తిని త్రోసిరాజని ఆంధ్రప్రదేశ్‌లో 55 మంది కలిసి పోటీపార్టీని స్థాపించి పోటీ కమిటీని పెట్టారు.

గత మువ్వలు సంవత్సరాలుగా ప్రజలు, పార్టీ సభ్యులు అనేక త్యాగాలుచేసి నిర్మించిన కమ్యూనిస్టుపార్టీని విచ్ఛిన్నంచేసి పోటీపార్టీని నిర్మించిన ఘోరమైన నేరానికి శ్రీసుందరయ్య ఆయన అనుచర వర్గం బాధ్యత వహించాలి. వీరియొక్క ఈ చర్య కార్మికవర్గానికి, పీడిత ప్రజానీకానికి పెద్ద ద్రోహం.

విజయవాడలో ఏప్రిల్ 18 నుంచి 20వరకు సమావేశమైన 32 మంది ప్రదేశ్ సమితి సభ్యులు, వారితో చేరిన మరొక 23 మంది పార్టీ సభ్యులు పోటీ పార్టీ నిర్మాణం చేయడం ద్వారా తమంతటకామే పార్టీనుంచి బయటకు పోయి పార్టీ సభ్యత్వ అర్హతనుకోల్పోయారు.

అందుచే పోటీ పార్టీ కమిటీగా ఏర్పడిన క్రియాకుటు పి. సుందరయ్య, యం. హనుమంతరావు, తరిమెల నాగిరెడ్డి, నందూరి ప్రసాదరావు, గుంటూరు బాపనయ్య, దేవుల పల్లి వెంకటేశ్వరరావు, దెర్కంపూడి రామారావు, చంద్ర పుల్లారెడ్డి, చిర్రావూరి లక్ష్మీనరసయ్య, మానికొండ సుబ్బారావు, కొల్లా వెంకయ్యగార్లను పార్టీనుంచి తొలగించడానికి ప్రదేశ్ సమితి నిర్ణయించింది.

వీరితోచేరి పోటీ కమిటీని పెట్టిన మిగిలిన 42 మంది పార్టీసభ్యులను పార్టీలోని బాధ్యతయుత స్థానాలన్నిటినుంచి తొలగించుచున్నది. పార్టీ సభ్యత్వంనుండి సస్పెండు చేస్తున్నది. వీరు చేసిన తీవ్రమైన నేరం దృష్ట్యా వీరిని పార్టీనుంచి ఎందుకు తొలగించబడారో ఒక నెల రోజులలోగా వీరు సంజాయిషీ ఇవ్వాలని ప్రదేశ్ సమితి కోరుచున్నది.

(పార్టీ సభ్యత్వంనుండి సస్పెండు చేయబడిన 42 మందిపేర్లను తరువాయిచదువుకుంటారు:)

1. దారపు గోవిందరాజులు. 2. వి. రామలింగారావు, 3. జి. యస్. బాలాజీరావు. 4. కానేటి మోహనరావు. 5. ఇనుగంటి నారాయణరావు. 6. అల్లూరి సత్యనారాయణ. 7. అన్నే వెంకటేశ్వరరావు. 8. నసకా బుచ్చిలింగయ్య. 9. గుండి రామారావు. 10. చేదు రామారావు. 11. యస్. వి. గుంగాధరరావు. 12. కొరబాబు సత్యనారాయణ. 13. మూలాల నారాయణస్వామి. 14. వి. యస్. పి. పుణ్యమూర్తి. 15. ఎ. వి. పుణ్యమూర్తి. 16. నీలం రామచంద్రయ్య. 17. భీమిరెడ్డి నరసింహారెడ్డి. 18. దొడ్డా నర్సయ్య. 19. సంధ్యాల శ్రీనివాసరెడ్డి. 20. దల్లా శీతారామరెడ్డి. 21. యం. వెంకటనరసింహారెడ్డి 22. వి. రాఘవరెడ్డి. 23. బోడెపూడి వెంకటేశ్వరరావు. 24. మహమ్మద్ రజబీ. 25. కె. యల్. నరసింహారావు. 26. వరసా సత్యనారాయణ. 27. టి. వి. ఆర్. చంద్రం. 28. రావిళ్ళ సత్యనారాయణ. 29. సుంకర వెంకట్రామయ్య. 30. ఎన్.వి. భాస్కరరావు. 31. కె. వెంకటేశ్వర్లు 32. కె. కృష్ణమూర్తి. 33. చాగంరెడ్డి నరసింహారెడ్డి. 34. జక్కా వెంకయ్య. 35. నిజామ్ అలీ 36. ఓంకార్. 37. ఎన్. సాంబమూర్తి 38. పుంగరేకం. 39. శ్రీనివాసరావు. 40. వానిరెడ్డి వెంకటప్పయ్య. 41. వి. హనుమంతరావు. 42. తోటకూర సత్యనారాయణ. (డి. వి. సుబ్బారావును ఇంతకుముందే ప్రదేశ్ సమితి పార్టీనుంచి తొలగించింది. రవికుమార్‌ను హైద్రాబాద్ పట్టణ సమితి పార్టీనుంచి తొలగించింది.)

పార్టీ సభ్యులకూ ప్రజలకూ విజ్ఞప్తి

అనేకమంది అమరవీరుల ప్రాణ బలిదానంతో, వందలమంది కార్యకర్తలూ, వేలమంది పార్టీసభ్యుల త్యాగాలతో దేశంలో బలమయిన కమ్యూనిస్టుపార్టీని, ప్రజా ఉద్యమాలను నిర్మించుకున్నాం. అనేక రాష్ట్రాలలో పాలకవర్గానికి వ్యతిరేకంగా బలమైన ప్రతిపక్ష స్థానం పొందగలిగాం. దేశంలో పాలకవర్గాన్ని సవాలుచేసే ప్రతిపక్షంగా పీడిత ప్రజలచే గుర్తింపు పొందాము. ఈ ప్రజాపునాదిలో పురోగమించుతున్న తరుణంలో మితవాద అభివృద్ధినిరోధకవర్గాలు పనలను ఈ స్థానాన్నుండి తప్పించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. పార్టీ యితర అభ్యుదయకాముకులను కూడగట్టి ఈదాడిని ప్రతిఘటించి జాతీయప్రజాతంత్రసంఘటనను రూపొందించేందుకు కృషిని తీవ్రతరం చేయవలసిన తరుణంలో పార్టీనే విచ్ఛిన్నం చేయ సమకట్టి, పోటీ పార్టీని ఏర్పరచినవీరు పార్టీకి వెన్నుపోటు పొడిచారు. దేశంలోని అభివృద్ధి నిరోధకులకు ఉత్సాహం, అభ్యుదయ కాముకులకు, పీడిత ప్రజలకు ఆందోళన, నిరుత్సాహం కలిగించే ఈ విచ్ఛిన్న చర్యను సమర్థిస్తారు. ఈవిచ్ఛిన్న ప్రయత్నాలను ప్రతిపార్టీ సభ్యులూ, కార్మిక, ప్రతిఘటించి పార్టీ ప్రజాఉద్యమ ఐక్యతను కాపాడి ప్రజాతంత్ర పురోగమనాన్ని, పోరాటాలను ముందుకు తీసుకుపోయేందుకు తమ కృషిని ఇరుమడింప చేయాలని ప్రదేశ్ సమితి విజ్ఞప్తిచేస్తోంది. కమ్యూనిస్టు సిద్ధాంతాలు ప్రచండ వ్యాప్తితంగా మారవాలి అభివృద్ధిస్తున్న సమయంలో పార్టీ ప్రతిష్ఠను దెబ్బకొట్టే చర్యలను పూనుకున్నారు. ప్రతిపక్ష కార్యకర్తలూ, సభ్యులూ వారధరంగంలోపుంటి పార్టీనిబలోపేతం చేసి క్లిష్టపరిస్థితులలో తమ చారిత్రక కర్తవ్యాన్ని నిర్వహించగలరనివిశ్వసిస్తున్నాం.

పట్టిపు గోదావరిజిల్లా పోలవరం నియోజకవర్గం సంబంధించి హిందీ ప్రచార విద్యాలయానికి అనుబంధ సమితి బి. డి. పి. శ్రీ సదిశెట్టి తదుపరిరాజుగారు ఈనెల 6వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

ప్రపంచ యువజన గోష్ఠికి సన్నాహాలు

ప్రపంచంలోని వివిధ యువజన, విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఏప్రిల్ 17 నుండి 20 వ తేదీవరకు మాస్కోలో సమావేశమయ్యారు. ఈ సమావేశాన్ని 57 జాతీయ యువజన విద్యార్థిసంఘాలు ఏర్పాటు చేశాయి.

ఈ సంఘాలన్నీ ఈ సమావేశాన్ని గురించి ఈ సంవత్సరం మొదట్లో ప్రపంచ యువకు లందరికీ ఒక బహిరంగ లేఖను విడుదల చేశాయి.

జాతీయ స్వాతంత్ర్యం, విముక్తి, శాంతి కోసం జరిగే పోరాటంతో సంబంధాన్ని మరింత దృఢతరం చేసేందుకు ప్రపంచ యువజన, విద్యార్థి గోష్ఠిని ఏర్పాటు చేయాలని ఆ లేఖలో సూచించారు. అటువంటి గోష్ఠిని సెప్టెంబరులో ఏర్పాటుచేసేందుకు వీలుగా సన్నాహక సమావేశం ముందుగా జరగాలని,ఆ సమావేశం మాస్కోలో జరగాలని సూచించారు.

ఆ సూచన ప్రకారం మాస్కోలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి 65 దేశాలలోని 105 సంఘాల తరఫున 290 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచ ప్రజాతంత్ర యువజన సమాఖ్య, అంతర్జాతీయ విద్యార్థి సమాఖ్య, ఆఫ్రికాకు చెందిన 5 ప్రాంతీయ సంఘాల ప్రతినిధులు ఇందులో వున్నారు.

సామ్రాజ్య వాద వ్యతిరేకపోరాటానికిదానికి ద్రోహం చుయ్చే ఈ సమావేశానికి చైనా, కొరియా, వియత్నాం, అల్బేనియా దేశాల నుండి ప్రతినిధులు రాలేదు. అయినా ఈ సమావేశానికి అన్ని ఖండాలనుండి, వివిధ రాజకీయ ధోరణులకు చెందిన ప్రతినిధులు హాజరు కావడాన్నిబట్టిచూస్తే ప్రపంచ గోష్ఠిని జరిపే తాహతు, శక్తి సన్నాహక సమావేశానికి ఉన్నట్లు స్పష్టంగా కన్పించింది.

పైన పేర్కొన్న నాలుగు దేశాలు మినహాయించి, యుగోస్లావియాల తోపాటు మిగతా దేశాలన్నింటిని నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచ యువజన సమాఖ్య విద్యార్థి సమాఖ్య అనుబంధ సంస్థల ప్రతినిధులే గాకుండా, అల్జీరియా, అరబ్ రిపబ్లిక్, ఇండోనేషియా, జపాన్, కాంబోడియా, చిలీ, బ్రెజిల్ ఫ్రాన్స్, ఇంకా అనేక దేశాల నుండి స్వతంత్ర సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

భారతదేశం నుండి అఖిలభారత యువజన సమాఖ్య ఒక్కటే తన ప్రతినిధుల్ని పంపగలిగినప్పటికి యువజన కాంగ్రెస్, అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ సందేశాలు పంపాయి.

సోవియట్ యూత్ కమిటీ అధ్యక్షులు పి. రోష్చిన్ స్వాగతోపన్యాసం అనంతరం నిరాడంబరమైన వాతావరణంలో ప్రతినిధుల సమావేశం ప్రారంభం అయ్యింది. ప్రతినిధుల ముందు మూడు ముసాయిదా డాక్యుమెంట్లు వున్నాయి.

ప్రపంచగోష్ఠి కార్యక్రమం, ఆ గోష్ఠి విబంధనలు. ప్రపంచ యువజనానికి విజ్ఞప్తి తత్ సూచించికి సంబంధించినవే ఆముసాయిదా డాక్యుమెంట్లు.

వివిధ ధోరణుల కలయిక

చర్చలు ప్రారంభం అయినప్పటినుంచీ వివిధ ధోరణులు కన్పించడం ప్రారంభించాయి. అవర్చలు నిర్మాణాత్మకంగానూ, స్వేచ్ఛగానూ జరగడమేగాదు ఒకసారిపరస్పరం తీవ్రవాదోపవాదాలుకూడా జరిగాయి. ప్రతి ప్రతినిధి తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించి, తర్వాత అందరికీ ఆమోదయోగ్యమయిన ఒక నిర్ణయానికి రావడానికిగాను రాత్రిళ్లుకూడా సమావేశం జరపవలసి వచ్చింది.

ముసాయిదా తీర్మానాలకు అనేక సవరణలు తెచ్చారేగాని చివరకువీటిని వ్యతిరేకంగా ఓటు చేయలేదు. 34 ప్రతినిధివర్గాలు తమ జాతీయ సంఘాలతో సంప్రదించిన తర్వాత సంతకాలు చేయడానికి అంగీకరించాయి.

జాతీయ స్వాతంత్ర్య విముక్తికి, శాంతికి జరిగే పోరాటం పట్ల సంఘీభావం ప్రకటించేందుకు సెప్టెంబరు 16 నుంచి 23 వరకు మాస్కోలో ఈసంవత్సరం ప్రపంచయువజన విద్యార్థి గోష్ఠిని జరపాలని సమావేశంనిర్ణయించింది.

ఈసదస్సుకాన్ని భారతదేశప్రజాస్వామిక యువజన విద్యార్థి ఉద్యమం సక్రమంగా వినియోగించుకొంటుంది. ఈ గోష్ఠి లక్ష్యాలను యువకుల్లో విరివిగా ప్రచారం చేస్తుంది.

జాతీయ విముక్తికి, స్వాతంత్ర్యాలకొరకు, శాంతికోసం సాగే పోరాటంవల్ల తన సంఘీభావాన్ని వ్యక్తంచేస్తుంది. ఈ లక్ష్యసాధనకు మన సమాఖ్య చేయవలసిందంతా చేస్తుంది.

(న్యూఏజ్ నుండి)

చైనా నాయకుల విధానం ప్రమాదకరం

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ నాయకుని విమర్శ

లండన్, మే 9

గ్రేట్ బ్రిటన్ కమ్యూనిస్టుపార్టీ వారపత్రిక అయిన "కామెంట్"లో పార్టీ రాజకీయ సంఘం సభ్యుడు జార్జ్ మేట్యూస్ సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ, ఇతర కమ్యూనిస్టు పార్టీలతో చైనా కమ్యూనిస్టుపార్టీకి